Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక : 250 పేజీలు 8 వెల : 5 ఫిబ్రవరి 14 శుక్రవారం 2025

ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక




వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.


## తమిళనాడుకు చేరుకున్న పవన్ కళ్యాణ్




**స్వామిమలై క్షేత్రంలో స్వామినాథన్ దర్శనం**

తంజావూరు: దక్షిణ భారతదేశంలోని పుణ్యక్షేత్రాల పర్యటనలో ఉన్న ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. తన పుణ్య క్షేత్ర యాత్రలో భాగంగా తమిళనాడు రాష్ట్రంలోని

తంజావూరు చేరుకున్నారు. కుంభకోణం సమీపంలోని స్వామిమలై క్షేత్రానికి వెళ్లిన ఆయన.. శ్రీ స్వామినాథ స్వామిని దర్శించుకున్నారు.. స్వామిమలై శ్రీ స్వామినాథ స్వామి వారిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. షష్ట షణ్ముఖ క్షేత్ర యాత్రకు శ్రీకారం చుట్టారు. కంద షష్టి కవచ పారాయణంలో పాల్గొన్నారు.. ఆది ప్రణవనాదం ఓంకార మంత్ర రహస్యాన్ని సృష్టికి అందించిన క్షేత్రం.. షష్ట షణ్ముఖ క్షేత్రాల్లో ఐదవ క్షేత్రం స్వామిమలై.. ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా గురువారం తంజావూరు సమీపంలోని స్వామిమలైని సందర్శించారు పవన్.. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ అర్చకులు కన్నన్ గురుకల్.. సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు.. పంచ హారతులిచ్చారు.. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి ధ్వజస్థంభానికి మొక్కారు పవన్ కల్యాణ్.. ఇక, స్వామినాథ స్వామికి అత్యంత ప్రీతిపాత్రమైన కంద షష్టి కవచ పారాయణంలో పాల్గొన్నారు పవన్.. ఆయన కుమారుడు అకీరా నందన్, తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ ఆనంద్ సాయి ఈ క్షేత్రాన్ని దర్శించుకున్నారు.. స్వామినాథ స్వామి దర్శనానంతరం ఆలయంలో వెలసిన ఆదిదంపతులు సుందరేశ్వరన్ స్వామి, మీనాక్షి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కి డిప్యూటీ కమిషనర్ ఉమా దేవి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు..



## ఒంగోలు గిత్తకు 41 కోట్లు...

### సిఎం చంద్రబాబు హర్షం


అమరావతి: ప్రపంచ వేదికపై ఒంగోలు గిత్త తన సత్తా చాటిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఒంగోలు గిత్త రూ.41కోట్లు పలకడం శుభపరిణామమన్నారు. రాష్ట్ర పశుసంవర్ధక వారసత్వం ప్రపంచానికి చాటిందని పేర్కొన్నారు. ఒంగోలు గిత్తలు ఉన్నత జన్యువులు, బలానికి ప్రసిద్ధి చెందాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ జాతిని పరిరక్షిస్తూ పాడి రైతులను ఆదుకోవడానికి కృషి చేస్తోందని వెల్లడించారు. ఇది తెలుగువారికి గర్వకారణమని సిఎం అన్నారు. ఈ జాతి పరిరోణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మిలమిల మెరిసే తెల్లటి శరీరం.. చలి, వేడిని తట్టుకునే శరీరతత్వం.. చూపరులను ఆకట్టుకునే మూపురం.. రంకెల్లో రాజసం.. ఒంగోలు జాతి పశువుల పేరెత్తగానే జంతు ప్రేమికుల కళ్లెదుట కదలాడే దృశ్యాలివి. అటువంటి వాటికి పుట్టినిల్లు ప్రకాశం జిల్లా. బ్రెజిల్‌లో ఇటీవల నిర్వహించిన వేలంలో ఒంగోలు జాతి గిత్త ఏకంగా రూ.41 కోట్ల ధర పలికింది.

## వల్లభనేని వంశీని అరెస్టు చేసిన పోలీసులు



**అమరావతి:** వైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వల్లభనేని వంశీని ఆంధ్రప్రదేశ్ పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం ఉదయం ఏడు గంటలకు హైదరాబాద్‌లో ఆయన ఇంటికి చేరుకున్న పోలీసులు, నోటీసులు ఇచ్చి అరెస్ట్ చేశారు. హైదరాబాద్ నుంచి విజయవాడకు ఆయనను తరలించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో గన్నవరం టీడీపీ ఆఫీసుపై వైసీపీ నేతలు దాడి చేశారు. ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే వంశీ నిందితుడిగా ఉన్నారు. కొన్ని రోజుల కిందటే వంశీ అనుచరులను పోలీసులు అరెస్ట్ చేశారు. అప్పట్నుంచి వంశీ కోసం గాలి స్తున్నారు. వంశీ ఆచూకీ పోలీసులకే కాదు.. సొంత పార్టీ నేతలకు కూడా తెలియలేదు. 2023, ఫిబ్రవరి 20న గన్నవరం టీడీపీ కార్యాలయంపై అప్పటి ఎమ్మెల్యే వంశీ అనుచరులు దాడికి పాల్పడ్డారు. సుమారు 5 గంటలపాటు టీడీపీ కార్యాలయంలో విధ్వంసం సృష్టించారు. దీనిపై అప్పట్లో టీడీపీ నాయకులు కేసులు పెట్టినా పోలీసులు విచారణను అటకెక్కించారు.

రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రావడంతో మళ్లీ ఈ కేసు ఊపిరిపోసుకుంది. అప్పట్లో విధ్వంసం సృష్టించిన వారిలో 20 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



## ఎన్నాళ్లకెళ్లకు..

### గ్రూప్2 మెయిన్ పరీక్షపై ఏపీపీఎస్సీ కీలక ప్రకటన

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షకు సంబంధించిన కీలక అప్‌డేట్‌ను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) జారీ చేసింది. త్వరలో నిర్వహించనున్న గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్లను గురువారం (ఫిబ్రవరి 13) విడుదల చేసినట్లు ఏపీపీఎస్సీ ప్రకటించింది. అధికారిక వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లను అభ్యర్థులు ముందుగానే డౌన్‌లోడ్ చేసుకుని అందులోని సూచనలను పాటించాలని పేర్కొంది. గతంలో ఇచ్చిన ప్రకటన మేరకు గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష జనవరి 5వ తేదీన నిర్వహించవల్సి ఉంది. కానీ అప్పట్లో మెగా డీఎస్సీ హడావిడిలో ఈ పరీక్ష నిర్వహణ సాధ్యంకాదని కమిషన్ వాయిదా వేసింది. అయితే నాటకీయ పరిణామాల దృష్ట్యా మెగా డీఎస్సీ ప్రకటన వెలువడకపోగా మరింత ఆలస్యమైంది.



2లో..

## సినిమా థియేటర్లలోకి పిల్లల ప్రవేశం

సింగిల్ బెంచ్ తీర్పుపై హైకోర్టులో సవాల్




## అమెరికా చేరుకున్న ప్రధాని మోడీ

రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా తదితరుల స్వాగతం

ద్వైపాక్షిక సంబంధాలపై ట్రంప్‌తో చర్చలు

ఎలన్‌మస్క్‌తోనూ చర్చించే ఛాన్స్

చారిత్రక బ్లెయిర్ హౌజ్‌లో మోడీకి బస



2లో..

## అనుమతి లేని హోర్డింగ్‌లపైనా హైడ్రా కన్ను

కోమటికుంటలో అక్రమ కట్టడాల తొలగింపు

## బిసి జాబితాలో ముస్లింలను చేరిస్తే ఊరుకోం

మతపరమైన రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేకం

బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే

కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్



2లో..

### 19న బిఆర్ఎస్ విస్తృతస్థాయి

## సమావేశం

కెసిఆర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు

ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించే అవకాశం




2లో..




2లో..

## ఫాస్టాగ్‌లో కొత్త నిబంధనలు అమలు



2లో..

## తోల్కట్ట జూదం కేసుతో సంబంధం లేదు

ఆ ఫామ్‌హౌజ్ నా ఆధీనంలో లేదు

ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

# పదో తరగతి పరీక్షల్లో కీలకమార్పు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి వార్షిక పరీక్షల్లో కీలక మార్పు తీసుకురానున్నారు. పబ్లిక్ పరీక్షల్లో ఓఎంఆర్ పత్రంలో వివరాలను నింపడం నుంచి తదితర అంశాలను కొత్తగా చేర్చనున్నారు. దీనిపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షల్లోనే నమూనా ఓఎంఆర్ పత్రాలను అందించాలని పాఠశాల విద్యాశాఖ భావిస్తోంది. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రీ ఫైనల్ పరీక్షలు మార్చి 6 నుంచి మార్చి 15వ తేదీ వరకు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఈ పరీక్షల్లో టెన్త్ విద్యార్థులందరికీ ఓఎంఆర్ పత్రాలను అందించనున్నారు. విద్యార్థులకు అందించే ఈ ఓఎమ్ఆర్ పత్రాల్లో ప్రతి విద్యార్థి తనకు ఇచ్చిన ఆన్సర్ బుక్‌లెట్ సంఖ్యను రాయాల్సి ఉంటుంది. అలాగే దానిపై సంతకం కూడా చేయాలి. విద్యార్థికి సంబంధించిన ఇతర వివరాలు కూడా అందులో ముందుగానే ముద్రించి ఉంటాయి. వాటిని విద్యార్థులు సరిచూసుకోవాలి. వివరాల్లో తప్పులున్నా.. ఆ ఓఎంఆర్ తనది కాకపోయినా.. విద్యార్థులు వెంటనే ఇన్విజిలేటర్‌కు చెప్పాల్సి ఉంటుంది. అలాగే వారిచ్చే ఇతర నామినల్ రోల్ పత్రంలో సరైన వివరాలను రాయాల్సి ఉంటుంది. ఇక ఈ పరీక్షలు ముగిసిన తర్వాత మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల్లో ప్రతిరోజూ ఓఎంఆర్ పత్రాలను విద్యార్థులకు అందిస్తారు. నేరుగా పబ్లిక్ పరీక్షల్లో ఓఎంఆర్ పత్రాలను ఇవ్వడం వల్ల విద్యార్థులు అయోమయానికి గురయ్యే అవకాశం ఉంది. అందువల్ల కొందరు విద్యార్థులు తప్పులు చేసే అవకాశం ఉంది. మరికొందరికి సమయం వృథా అయ్యే ఛాన్స్ ఉంది. దీన్ని నివారించేందుకు ప్రీ ఫైనల్ పరీక్షల్లో నమూనా ఓఎంఆర్ పత్రాలను ఇవ్వాలని పాఠశాల విద్యాశాఖ భావిస్తోంది. దీనివల్ల విద్యార్థులకు కొంత సాధన అవుతుందని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు ఈవీ నరసింహారెడ్డి పేర్కొన్నారు. అలాగే గత ఏడాది వరకు 4 పేజీల మెయిన్ బుక్‌లెట్ తొలుత జారీ చేసి.. అది సరిపోకపోతే అదనపు షీట్లను ఇచ్చేవారు. దీంతో అదనపు షీట్ల సంఖ్యను కూడా ఓఎంఆర్ పత్రంపై రాసేవారు. అయితే ఈసారి మాత్రం ఇంటర్మీడియట్ తరహాలో 24 పేజీల బుక్‌లెట్‌ను పదో తరగతి విద్యార్థులకు కూడా ఇస్తున్నారు. దీనివల్ల బుక్‌లెట్‌పై అదనపు పత్రాల సంఖ్య రాయవల్సిన అవసరం ఉండదు. ఇలాంటి మార్పులన్నింటి దృష్ట్యా ప్రీ ఫైనల్ పరీక్షల్లో నమూనా ఓఎంఆర్ పత్రాలను అందించాలని విద్యాశాఖ భావిస్తుంది.




**విద్యార్థులకు అవగాహన కల్పించాలని విద్యాశాఖ సూచన**

**మార్చి 6 నుంచి మార్చి 15వ తేదీ ప్రీఫైనల్...**

**మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పబ్లిక్ పరీక్షలు**

## సినిమా థియేటర్లలోకి పిల్లల ప్రవేశం

**సింగిల్ బెంచ్ తీర్పుపై హైకోర్టులో సవాల్**

**హైదరాబాద్:** సినిమా థియేటర్లలోకి పిల్లల ప్రవేశంపై తెలంగాణ హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ మల్టీప్లెక్స్ యాజమాన్యాల సంఘం పిటిషన్ దాఖలు చేసింది. పదహారేళ్లలోపు పిల్లల్ని రాత్రి 11గంటల నుంచి ఉదయం 11 గంటల్లోపు థియేటర్లలోకి అనుమతించవద్దని ఇటీవల హైకోర్టు ఆదేశించింది. దీనిపై అన్ని వర్గాలతో చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ మల్టీప్లెక్స్ యాజమాన్యాల సంఘం అప్పీలు దాఖలు చేసింది. ఈ నిర్ణయం వల్ల మల్టీప్లెక్స్ థియేటర్ల యాజమాన్యం తీవ్రంగా నష్టపోతుందని పిటిషనర్ల తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. సింగిల్ బెంచ్ వద్ద పిటిషన్ పెండింగ్‌లో ఉండగా.. అప్పీలుపై జోక్యం చేసుకోలేమని సీజే ధర్మాసనం స్పష్టం చేసింది. సింగిల్ బెంచ్ వద్ద ఉన్న పెండింగ్ పిటిషన్‌లో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయాలని సూచించింది. దీనికి పిటిషనర్లు అంగీకరించడంతో అప్పీల్ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు.

## అనుమతి లేని హోర్డింగ్‌లపైనా హైడ్రా కన్ను

హైదరాబాద్: ఆక్రమణలకు గురైన చెరువులను పునరుద్ధరించేందుకు కీలకంగా వ్యవహరిస్తోన్న హైడ్రా.. అనుమతిలేని హోర్డింగ్‌లపై దృష్టి సారించింది. శివారు మున్సిపాలిటీలైన శంషాబాద్, కొత్వాల్‌గూడ, నార్సింగి, తొండుపల్లి, గొల్లపల్లి రోడ్డు, తెల్లాపూర్ తదితర ప్రాంతాల్లో ఇప్పటి వరకు 53 భారీ హోర్డింగ్‌లను హైడ్రా సిబ్బంది తొలగించారు. మరో వైపు యాడ్ ఏజెన్సీ ప్రతినిధులతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమావేశమయ్యారు. అనుమతిలేని హోర్డింగ్‌లను తొలగిస్తామని హెచ్చరించారు. ఇదిలావుంటే తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవరయాంజల్ గ్రామంలోని కోమటి కుంటలో గురువారం హైడ్రా అక్రమ కట్టడాలను తొలగించింది. కోమటికుంట ఎఫ్‌టీఎల్ లో నిర్మాణాలపై హైడ్రాకు స్థానికులు ఫిర్యాదులు చేశారు. హైడ్రా ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారులతో పూర్తి స్థాయి విచారణ చేపట్టింది. కోమటి కుంట చెరువు పరిధిలో నిర్మించిన ప్రకృతి రిసార్ట్స్, ప్రకృతి కన్వెన్షన్ కు ఎలాంటి నిర్మాణ అనుమతులు లేవని వెల్లడించింది.. అలాగే చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోనే ఈ నిర్మాణాలు జరిగినట్టు విచారణలో తేలడంతో కూల్చివేతలకు ఆదేశించింది. హైడ్రా నోటీసులపై ప్రకృతి రిసార్ట్స్, ప్రకృతి కన్మెన్షన్ ప్రతినిధులు హైకోర్టును ఆశ్రయించారు. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారులు ఇచ్చిన నివేదికల ఆధారంగా చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన వాటిని కూల్చివేయాలంటూ హైకోర్టు తీర్పు ఇచ్చింది.. తామే తొలగిస్తామని.. 30 రోజుల సమయం కావాలని హైకోర్టును ప్రకృతి రిసార్ట్స్ నిర్వాహకులు కోరారు.. 30 రోజులు దాటినా వాటిని తొలగించకపోవడంతో..నేరుగా రంగంలోకి దిగి కూల్చివేతలు చేపట్టారు.

## ఫాస్టాగ్‌లో కొత్త నిబంధనలు అమలు

**న్యూఢిల్లీ:** టోల్ రహదారులపై టోల్ వసూలు కోసం ఉద్దేశించిన ఫాస్టాగ్ లావాదేవీలకు సంబంధించి నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. ముఖ్యంగా బ్లాక్‌లిస్ట్‌లో ఉన్న ఫాస్టాగ్ వినియోగదారులకు కొత్తగా '70 నిమిషాల' వ్యవధిని నిర్దేశించింది. నిర్దేశిత సమయంలో బ్లాక్‌లిస్ట్‌లోంచి వైదొలగడంలో విఫలమైతే డబుల్ ఫీజు ఎదుర్కోవాల్సి ఉంటుంది. కొత్త నిబంధనలు ఫిబ్రవరి 17 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు జనవరి 28నే ఓ సర్క్యులర్ జారీ చేసింది. ఫాస్టాగ్‌లో తగిన బ్యాలెన్స్ లేకపోతే ఆ ఫాస్టాగ్ బ్లాక్‌లిస్ట్‌లోకి వెళుతుంది. టోల్‌ప్లాజా రీడర్ వద్దకు చేరుకునే సమయానికి 60 నిమిషాల కంటే ఎక్కువ సేపు ఫాస్టాగ్ ఇన్‌యాక్టివ్‌లో ఉంటే కోడ్ 176 ఎర్రర్‌ను చూపి లావాదేవీని తిరస్కరిస్తారు. అలాగే, స్కాన్ చేసిన 10 నిమిషాల తర్వాత ఇన్‌యాక్టివ్‌లోకి వెళ్లినా ఇదే కారణంతో లావాదేవీని తిరస్కరిస్తారు. ఇలాంటి సందర్భంలో పెనాల్టీ కింద రెట్టింపు టోల్ ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. ఒక్క బ్యాలెన్స్ మాత్రమే కాదు.. కేవైసీ వెరిఫికేషన్ పూర్తి చేయకపోవడం, ఛాసిస్ నంబర్‌కు, వెహికల్ నంబర్‌కు మధ్య పొంతన లేకపోవడం వంటి కారణాలతో ఫాస్టాగ్ బ్లాక్‌లిస్ట్‌లోకి వెళుతుంది. ఈ నిబంధన గురించి వాహనదారులు తెలుసుకోవడం ముఖ్యం. ఫాస్టాగ్‌ను చివరి నిమిషంలో రీఛార్జి చేసే అలవాటు ఉన్న వారు దీన్ని దృష్టిలో పెట్టుకుని ముందుగానే రీఛార్జి చేసుకోవడం మంచిది.

## తోల్కట్ట జూదం కేసుతో సంబంధం లేదు



హైదరాబాద్: నగరశివారులోని మొయినాబాద్ మండలం తొల్కట్టలో జరిగిన ఘటనతో తనకు సంబంధం లేదని భారాస ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పోలీసుల నోటీసులకు పూర్తి వివరణ ఇస్తానని, విచారణకు సహకరిస్తానని చెప్పారు. జరిగిన ఘటన, పోలీసుల నోటీసుల నేపథ్యంలో ఆయన ప్రకటన జారీ చేశారు. 2018లో కొనుగోలు చేసిన భూమికి సంబంధించిన అన్ని వ్యవహారాలను తన మేనల్లుడు జ్ఞానదేవ్ రెడ్డి చూసుకుంటున్నారు. అక్కడ ఫామ్ హౌస్, గెస్ట్ హౌస్ లేవు. కేవలం మామిడి, కొబ్బరి తోట, పనివారి కోసం రెండు గదులు మాత్రమే ఉన్నాయి. నా ప్రమేయం లేకుండానే తోటను వర్రా రమేష్ కుమార్ రెడ్డి అనే వ్యక్తికి కౌలుకు ఇచ్చినట్లు నిన్నటి ఘటన తర్వాత జ్ఞానదేవ్ రెడ్డి నుంచి తెలిసింది. వర్రా రమేష్ కుమార్ రెడ్డి కూడా ఆ తోటను ఎం.వెంకటపతి రాజుకు కౌలుకు ఇచ్చారని.. నిన్నటి వరకు నా దృష్టికి రాలేదు. సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని నిన్ననే పోలీసులకు ఫిర్యాదు చేశానని అన్నారు. మీడియాలో వస్తున్నట్లు ఆ తోటలో ఏమైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగి ఉంటే వాటికి, నాకు ఎలాంటి సంబంధం లేదు. ఘటన జరిగిన రోజు నేను హైదరాబాద్‌లో లేను. వరంగల్‌లో ఎల్లమ్మ పండుగ కార్యక్రమంలో ఉన్నా. కేవలం రాజకీయంగా నన్ను ఇబ్బంది పెట్టడానికే కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. 20 ఏళ్ల రాజకీయ జీవితంలో ఒక్క చిన్న కేసు కూడా లేకుండా ప్రజా సేవకే అంకితమయ్యా. చట్ట వ్యతిరేక చర్యలు, అసాంఘిక కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోను. భూమి యజమానిగా పోలీసులు నాకు నోటీసు ఇచ్చారు.. దానికి పూర్తి వివరణ ఇస్తా. సామాజిక మాధ్యమాల్లో నాపై దుష్ప్రచారం చేస్తున్న వ్యక్తులకు లీగల్ నోటీసులు పంపిస్తా' అని ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. తొల్కట్ట ఫామ్‌హౌస్‌లో మంగళవారం పొద్దుపోయాక పోలీసులు నిర్వహించిన దాడుల్లో మొత్తం 61 మంది చిక్కిన విషయం తెలిసిందే. వారి వద్ద రూ.30 లక్షల నగదు, జూదక్రీడలో ఉపయోగించే రూ.కోటి విలువైన బెట్టింగ్ కాయిన్లు దొరికాయి. పోలీసులు 50 కార్లు, 80 పందెం కోళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో ఎక్కువ మంది వ్యాపారులే. అందరికీ నోటీసులిచ్చి వదిలేశారు. పోలీసులు వస్తున్న విషయం తెలుసుకుని కొందరు పరారయ్యారు. దాంతో పరారైన వ్యక్తులెవరనే దానిపైనా పోలీసులు ఆరా తీస్తున్నారు.

# అమెరికా చేరుకున్న ప్రధాని మోడీ

వాషింగ్టన్: అమెరికాలో రెండు రోజుల పర్యటన కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వాషింగ్టన్‌కు చేరుకున్నారు. అమెరికాలోని భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా, ఇతర అధికారులు ప్రధాని మోదీని విమానాశ్రయంలో స్వాగతించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన కోసం గురువారం అమెరికాకు చేరుకున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానం మేరకు ఆయన అమెరికా పర్యటన చేపట్టారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'డొనాల్డ్ ట్రంప్‌ను కలవడానికి, భారతదేశం-యుఎస్ఎ సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని నిర్మించడానికి ఎదురుచూస్తున్నాను. మన దేశాలు, మన ప్రజల ప్రయోజనం కోసం మెరుగైన భవిష్యత్తు కోసం కలిసి పనిచేస్తూనే ఉంటాయి' అని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం తెల్లవారు జామున అమెరికాకు చేరుకున్నారు. ఫ్రాన్స్‌లో తన రెండు రోజుల పర్యటనను ముగించిన తర్వాత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలవడానికి.



వారు ప్రతినిధి స్థాయి ఫార్మాట్లలో ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహిస్తారు. గురువారం వాషింగ్టన్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో జరిగే సమావేశానికి ముందు మోడీ అదనపు సుంకాల కోతలకు సిద్ధమవుతున్నారు. ఇది భారతదేశానికి అమెరికన్ ఎగుమతులను పెంచవచ్చు.

అధ్యక్షుడు ట్రంప్, డోజ్ అధిపతి ఎలాన్ మస్క్‌తో భేటీ కానున్నారు. ఈ సందర్భంగా మోదీకి భారత సంతతి వారు ఘనంగా స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ప్రపంచంలోనే అత్యంత ప్రత్యేకమైన అతిథి గృహంలో బస చేస్తున్నారు. 1651 పెన్సిల్వేనియా అవెన్యూలోని బ్లెయిర్ హౌస్ ఆయనకు ఆతిథ్యం ఇస్తోంది. ఈ భవనం శ్వేత సౌధానికి ఎదురుగా ఉండటం దీని విశేషం. అమెరికాలో పర్యటించే అత్యంత ప్రత్యేకమైన అతిథులకు ఇక్కడ బస ఏర్పాటు చేస్తారు. గతంలో చాలా మంది దేశాధ్యక్షులు, రాజకుటుంబ సభ్యులకు దీనిని విడిదిగా వాడారు. దౌత్యపరంగా ప్రాధాన్యమున్న భవనంగా దీనిని భావిస్తారు. ఇది కేవలం విలాసవంతమైన గెస్ట్‌హౌస్ మాత్రమే కాదు. అమెరికా ఆతిథ్యానికి చిహ్నంగా నిలిచింది. దాదాపు 70 వేల చదరపుటడుగుల్లో నాలుగు భవనాలు అనుసంధానమై ఉండటం దీని ప్రత్యేకత. ఇక్కడ మొత్తం 119 గదులు ఉన్నాయి. వీటిలో 14 బెడ్రూమ్‌లు, 35 బాత్ రూమ్‌లు, మూడు డైనింగ్ గదులున్నాయి. అత్యాధునిక బ్యూటీ సెలూన్ కూడా దీనిలో ఉంది. ఇక్కడి వచ్చిన అతిథులకు ఫైవ్‌స్టార్ ఆతిథ్యం ఇస్తారు. అమెరికా చరిత్రను తెలిపే పురాతన వస్తువులు, ఆర్ట్స్‌తో దీనిని అలంకరించారు. 1824లో ఈ భవనాలను నిర్మించారు.

ప్రెస్టోన్ ఫ్రాన్సిస్ బ్లెయిర్ 1837లో కొనుగోలు చేశారు. ఆయన పేరును దీనికి పెట్టారు. రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత శ్వేతసౌధానికి అతిథుల తాకిడి గణనీయంగా పెరిగింది. చాలా దేశాధినేతలు, సైన్యాధినేతలు అక్కడే బస చేసేవారు. ఆ తర్వాత 1942లో అమెరికా ప్రభుత్వం ఈ హౌస్‌ను అద్దెకు తీసుకొంది. ఆ ఏడాది చివరి నాటికి 1.56లక్షల డాలర్లకు కొనుగోలు చేసింది. అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఆ దేశ డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసీ గబ్బర్డ్‌తో భేటీ అయ్యారు. వీరిద్దరూ పలు అంశాలపై చర్చించారు. డీఎన్‌ఐగా ఆమె నేడు పదవీ బాధ్యతలు చేపట్టడం విశేషం.

## సరిహద్దుల్లో స్థిరంగానే పరిస్థితులు
## పూంఛ్ ఘటనపై సైన్యం వివరణ

న్యూఢిల్లీ: భారత్-పాక్ సరిహద్దుల్లో పరిస్థితి నిలకడగానే ఉందని భారత సైన్యం ప్రకటించింది. తాజాగా నేడు పాక్ కవ్వింపులకు గట్టిగా బుద్ధి చెప్పిన నేపథ్యంలో ఆర్మీ స్పందించింది. ఇక్కడ అస్థిర పరిస్థితులు నెలకొన్నట్లు వచ్చిన వార్తలను ఖండించింది. కాల్పుల విరమణ స్థిరంగా కొనసాగుతోందని పేర్కొంది. జమ్మూకశ్మీర్‌లో పూంఛ్ జిల్లా కృష్ణ ఘాటి సెక్టార్‌లో బుధవారం రాత్రి కాల్పుల విరమణ ఉల్లంఘన చోటుచేసుకుంది. నియంత్రణ రేఖ వెంబడి తార్కుండి ప్రాంతంలో ఉన్న ఫార్వర్డ్ పోస్ట్‌పై పాక్ సైన్యం కాల్పులను భారత బలగాలు తిప్పికొట్టాయి. వీటిల్లో శత్రువుల వైపు 'భారీగా ప్రాణనష్టం' జరిగిందని భద్రతా అధికారులు వెల్లడించారు. అయితే, మృతుల సంఖ్య వివరాలను మాత్రం స్పష్టంగా చెప్పలేదు. కాల్పుల విరమణ ఉల్లంఘనకు సంబంధించి ఈ ఏడాదిలో ఇదే తొలి ఘటన. అయితే, గత కొన్ని రోజులుగా వివిధ మార్గాల్లో పాక్ కవ్వింపులకు పాల్పడుతూనే ఉంది. ఫిబ్రవరి 4, 5 తేదీల మధ్య అర్ధరాత్రి కొంతమంది చొరబాటుదారులు భారత భూభాగంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించగా భారత సైన్యం వారిపై కాల్పులు జరిపింది. ఈ ఘటనలో ఏడుగురు హతమయ్యారు. వీరిలో కొందరు పాక్ భద్రతా సిబ్బంది ఉన్నట్లు సమాచారం. ఇక, ఫిబ్రవరి 8న రాజౌరీ సెక్టార్‌లో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఓ సైనికుడికి గాయాలయ్యాయి. జమ్మూ కశ్మీర్‌లోని అఖ్నూర్ సెక్టార్ సమీపంలో నియంత్రణ రేఖ (ఎల్‌వోసీ) వద్ద మంగళవారం జరిగిన బాంబు పేలుడులో ఇద్దరు సైనికులు మరణించారు. మరొకరు గాయపడ్డారు. మృతుల్లో ఒకరు కెప్టెన్. 'భారత్-పాక్ సైన్యాల మధ్య పరస్పర అవగాహనతో కాల్పుల విరమణ ఒప్పందం చెక్కుచెదరకుండా కొనసాగుతోంది. సరిహద్దుల వద్ద కాల్పులు, ఐఈడీ పేలుడు వంటి ఘటనలతో కొంత కలకలం రేగింది. కానీ, ఇప్పటికే ఉద్రిక్తతలు తగ్గించేందుకు

ఏర్పాటుచేసిన వ్యవస్థతో పరిస్థితిని అదుపు చేశాము. ఎటువంటి భారీ క్యాలిబర్ ఆయుధాలతో కాల్పులు జరగలేదని భారత సైన్యం ఓ ప్రకటనలో వెల్లడించింది. చెదురుమదురు ఘటనలు మాత్రమే చోటు చేసుకొన్నాయన్న సైన్యం.. అసాధారణ పరిస్థితి నెలకొందన్న ప్రచారాన్ని తోసిపుచ్చింది. చిన్న ఘటనలు ఇక్కడ అసాధారణమేమీ కాదని తెలిపింది. భారత్ ఆందోళనలను పాక్ దృష్టికి తీసుకెళ్లామని పేర్కొంది. ప్రస్తుతం పరిస్థితి స్థిరంగా ఉందని పేర్కొంది. నియంత్రణ రేఖ వద్ద భారత సైన్యం పూర్తి అప్రమత్తతో ఉన్నట్లు వెల్లడించింది. నియంత్రణ రేఖ వద్ద పాకిస్థాన్ మరోసారి కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. జమ్మూ కాశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలోని నియంత్రణ రేఖ వద్ద బుధవారం సాయంత్రం పాకిస్తాన్ సైన్యం కాల్పుల విరమణను ఉల్లంఘించింది. పాకిస్తాన్ సైన్యం వరసగా అనేక రౌండ్లు కాల్పులు జరుపుతూ కవ్వింపు చర్యలకు పాల్పడటంతో.. భారత బలగాలు కూడా అందుకు ధీటుగా బదులిచ్చాయి. మన దేశ సైన్యం శత్రువుల కాల్పులను సమర్థంగా తిప్పికొట్టంతో దాయాది సైన్యం నుంచి కాల్పులు ఆగిపోయాయి. శత్రుసైన్యం తోకముడుచుకుని పారిపోయింది.భారత సైనికులను లక్ష్యంగా చేసుకోవడానికి ఉగ్రవాదులు ముళ్ల తీగల కంచె దగ్గర ఐఈడీని అమర్చారని వర్గాలు తెలిపాయి. పూంచ్ సెక్టార్‌లోని ఎల్ఓసీ వద్ద జరిగిన ల్యాండ్‌మైన్ పేలుడులో ఒక సైనికుడు గాయపడ్డాడని వర్గాలు తెలిపాయి.

తాజాగా పాక్ బలగాలకు దుశ్చర్యకు ప్రతిగా భారత సైన్యం బదులిచ్చి దాయాది సైన్యానికి భారీ నష్టం కలిగించి చెమటలు పట్టించింది. అంతేకాదు.. శత్రుసైన్యం వైపు పెద్ద సంఖ్యలో ప్రాణాలు కోల్పోనట్లు వార్తలు వస్తున్నాయి.జమ్మూలోని అఖ్నూర్ ఎల్ఓసీ సమీపంలో ఉగ్రవాదులు ఐఈడీని అమర్చి పేల్చారు. ఈ దాడిలో ఒక భారత కెప్టెన్ సహా ఇద్దరు సైనికులు అమరులయ్యారు. ఒక సైనికుడు గాయపడ్డాడు. ఒక పక్క పాకీ ఆర్మీ వరస దాడులు చేస్తుంటే.. మరో పక్క ఉగ్రవాదులు చొరబాటు ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో పాకిస్థాన్ కుట్రలను నిలువరించేందుకు భారతసైనికులు నిఘా కఠినతరం చేశారు.

## పార్లమెంట్ ముందుకు కొత్త ఐటి చట్టం



న్యూఢిల్లీ: ప్రస్తుతం అమలులో ఉన్న దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకురానుంది. దీనిలో భాగంగా ఆదాయపు పన్ను (ఐటీ) నూతన బిల్లు పార్లమెంటు ముందుకు వచ్చింది. విపక్షాల నిరసనల మధ్యే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో ప్రకటించిన మేరకు బిల్లును తీసుకుని వచ్చారు. అయితే విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. బిల్లుకు నిరసనగా వాకౌట్ చేయడం గమనార్హం. అనంతరం కాసేపటికే లోక్‌సభ మార్చి 10కి వాయిదా పడింది. 1961లో రూపొందించిన ఆదాయపు పన్ను చట్టానికి, ఎన్నో సవరణలు జరిగాయి. దీంతో సంక్లిష్టంగా తయారైంది. పన్ను చెల్లింపుదార్లకు వ్యయాలూ పెరిగాయి. దీంతో ఈ చట్టాన్ని సమీక్షించి, సరళతరం చేస్తామని 2024 జులై బడ్జెట్‌లో ప్రభుత్వం పేర్కొంది. ఆ మేరకు ఇప్పుడు బిల్లును రూపొందించారు. ఈ చట్టాన్ని సమీక్షించడానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి ఒక అంతర్గత కమిటీని ఏర్పాటు చేసింది. చట్ట సమీక్షకు 22 ప్రత్యేక సబ్ కమిటీలనూ ఏర్పాటు చేశారు. మొత్తం మీద కొత్త చట్టం సమీక్ష నిమిత్తం 6500 సలహాలను ఆదాయ పన్ను విభాగం అందుకుంది. వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకుని, కొత్త బిల్లు తీసుకొచ్చారు. మొన్నటి బడ్జెట్‌లో కూడా ఆదాయపు పన్న విషయంలో

సరళీకరణ చేపట్టామని అన్నారు. అందుకు అనుగుణంగా కొట్ట ఐటి చట్టానికి ఇటీవలే కేబినేట్ ఆమోదించింది. దానికి చట్టబద్ధత కల్పించేందుకు పార్లమెంటు ముందుకు తీసుకుని వచ్చారు.

## వక్ఫ్ బిల్లుకు రాజ్యసభ ఆమోదం

**న్యూఢిల్లీ:** 'వక్ఫ్ సవరణ బిల్లు-2024'పై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) రూపొందించిన నివేదికను కేంద్ర ప్రభుత్వం గురువారం రాజ్యసభలో ప్రవేశపెట్టింది. జేపీసీకి చైర్మన్‌గా వ్యవహరించిన జగదంబికా పాల్, బిజెపి ఎంపీ సంజరు తదితరులు ఈ ముసాయిదా బిల్లుపై తమ నివేదికను హిందీ, ఇంగ్లీష్ భాషల్లో సభ ముందుకు తీసుకొచ్చారు. ఈ బిల్లుపై నివేదికను రాజ్యసభ ఎంపీ మేధా కులకర్ణి సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సభలో గందరగోళం నెలకొంది. నివేదికపై ప్రతిపక్ష ఎంపీలు నిరసన తెలిపారు. తాము సమర్పించిన డిస్సెంట్ (అసమ్మతి) నోట్‌ను తొలగించారంటూ నిరసనకు దిగారు. సభలో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో సభను చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ 20 నిమిషాల పాటు వాయిదా వేశారు. అనంతరం సభ ప్రారంభమైనప్పటికీ ప్రతిపక్షాలు తమ నిరసనను కొనసాగించాయి. ఈ నిరసనల మధ్యే ఈ నివేదికకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. కాగా, జనవరి 29న ముసాయిదా నివేదికను జెపిసి ఆమోదించిన విషయం తెలిసిందే. బీజేపీ సభ్యులు సూచించిన 14 సవరణలను కమిటీ ఆమోదించింది. అయితే కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ, ఆప్, శివసేన(యూబీటీ), ఏఐఎంఐఎంతోసహా ప్రతిపక్ష సభ్యులు సూచించిన ప్రతి మార్పును కమిటీ తిరస్కరించింది. ఈ సవరణలతో వక్ఫ్‌బోర్డులలో ముస్లిమేతరులు కూడా సభ్యులుగా ఉంటారు. ఈ బిల్లుపై ముస్లింలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టి త్వరితగతిన ఆమోదింపజేసుకుంది.

## బిసి జాబితాలో ముస్లింలను చేరిస్తే ఊరుకోం



హైదరాబాద్: మతపరమైన రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేకమని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. బిసి జాబితాలో ముస్లింలను చేరిస్తే ఆమోదించే ప్రసక్తే లేదని అన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. రిజర్వేషన్ల అంశాన్ని కేంద్రంపై నెట్టాలనుకోవడం మూర్ఖత్వమని విమర్శించారు. బిసి రిజర్వేషన్లు అమలు చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ కు లేదనేది తేట తెల్లమైందన్నారు. బిసిల్లో ముస్లింలను చేర్చడం వల్ల బిసిలకు రిజర్వేషన్లు తగ్గుతాయని చెప్పారు. బిసిలకు కాంగ్రెస్ మరింత అన్యాయం చేస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే బిసి జాబితా నుంచి ముస్లింలను తొలగించాలని సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే ధైర్యం కాంగ్రెస్ కు లేదని దుయ్యబట్టారు. ఎన్నికలు నిర్వహించకపోతే ఆర్థిక సంఘం నిధులు రావని, నిధులు రావని తెలిసినా స్థానిక సంస్థల ఎన్నికలను ఎందుకు జాప్యం చేస్తున్నారని బండి సంజయ్ ప్రశ్నించారు. బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ? 'బీసీ జాబితాలో ముస్లింలను చేరిస్తే ఆమోదించే ప్రసక్తే లేదు. మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం. ఈ విషయం తెలిసి కూడా కేంద్రంపై నెట్టాలనుకోవడం మూర్ఖత్వం. బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు లేదని తేటతెల్లమైంది. బీసీల్లో ముస్లింలను చేర్చడంవల్ల బీసీలకు దక్కాల్సిన రిజర్వేషన్లు దక్కకుండా పోతాయి. కాంగ్రెస్ పార్టీ బీసీలకు మరింత

అన్యాయం చేస్తోంది. ముస్లింలను బీసీల్లో కలిపితే హిందూ సమాజమంతా తిరగబడటం ఖాయం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పడం తథ్యం. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే బీసీ జాబితాలో నుండి ముస్లింలను తొలగించాల్సిందే. ఎన్నికల హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాల్సిందే' అని అన్నారు. 'ఇచ్చిన మాట తప్పుతూ బీసీలను నిండా ముంచుతున్న పార్టీ కాంగ్రెస్. బీసీలంతా కాంగ్రెస్ మోసాలను గుర్తించాలని కోరుతున్నా. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే దమ్ము కాంగ్రెస్‌కు లేదు. మార్చిలోపు స్థానిక ఎన్నికలు నిర్వహించకపోతే తెలంగాణకు నష్టమని తెలీదా?. 15వ గ్రాంట్స్ కమిషన్ నిధులు ఆగిపోతాయని తెలిసి కూడా జాప్యం చేస్తారా?. ఇప్పటికే రెండు దఫాలుగా నిధులు రాలేదు. 73, 74వ రాజ్యాంగ సవరణలను ఉల్లంఘిస్తున్నారు. స్థానిక సంస్థలకు ఐదేళ్లకోసారి తప్పనిసరిగా ఎన్నికలు నిర్వహించాలని రాజ్యాంగం చెబుతోంది. మీరు ఆమోదించిన రాజ్యాంగాన్ని మీరే అవమానిస్తారా. రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని తిరగడం కాదు.. రాజ్యాంగాన్ని అమలయ్యేలా చూడాలి. సర్పంచ్ లేకుంటే గ్రామ సభలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు జరిగేదెలా?. గ్రామాల్లో పూర్తిగా అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడుతున్నా పట్టించుకోరా?. ఓడిపోతామనే భయానికే స్థానిక ఎన్నికలు నిర్వహించడం లేదని బండి సంజయ్ పేర్కొన్నారు.

## 19న బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం



హైదరాబాద్: ఈ నెల 19న భారత రాష్ట్ర సమితి విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరుగనున్నది. తెలంగాణ భవన్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశాశం జరుగనుంది. త్వరలోనే పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుక జరుగనున్నది. ఈ క్రమంలో నే విస్తృత స్థాయి కార్యవర్గాన్ని సమావేశ పరచాలని కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు భేటీ నిర్వాహణకు సంబంధించి పార్టీ కార్యవర్గ నిర్వహణ అధ్యక్షుడు కేటీఆర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈ భేటీలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, పార్టీ నిర్మాణం, నిర్మాణాత్మక అంశాలపై చర్చించనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ వైఫల్యాలలపై చర్చించడంతో పాటు వాటిని ఎండగట్టేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించి.. ప్రజలను చైతన్యం చేసేందుకు అనుసరించాల్సిన విధానాలపై శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. కేసీఆర్ అధ్యక్షతన పార్టీ రాష్ట్ర కార్యవర్గం, జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ, ఎంపీలు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పోరేషన్ ఛైర్మన్లు, జిల్లా పరిషత్ ఛైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు.. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు హాజరవుతారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలమీద ప్రధానంగా చర్చ జరగనుంది. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు అనుగుణంగా పార్టీ శ్రేణులు చేపట్టవలసిన కార్యాచరణపై సమగ్ర చర్చ జరగనుంది. ప్రభుత్వం ఇచ్చిన హామీలను సాధించుకుంటూ, తమ హక్కులను తాము కాపాడుకునే దిశగా రాష్ట్ర ప్రజలను చైతన్యం చేసేందుకు పార్టీ నాయకత్వం అనుసరించాల్సిన వ్యూహాలు విధానాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. సమగ్ర చర్చ జరిపి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే కీలక సమావేశం కాబట్టి ఆహ్వానితులందరూ రావాలని కేటీఆర్ స్పష్టం చేశారు.

## ఢిల్లీలో అత్యాధునికంగా కేశవ్ కుంజ్

**న్యూఢిల్లీ:** దేశ రాజధానిలో అత్యాధునికంగా నిర్మించిన ఆర్ఎస్ఎస్ కార్యాలయం త్వరలోనే అందుబాటులోకి రానుంది. ఎన్నో ఏళ్లుగా దీనిని పూర్త ఇచేసేందుకు శ్రమిస్తున్నారు.

రూ.150 కోట్ల వ్యయంతో నిర్మించిన 'రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్' కార్యాలయ పనులు దాదాపు పూర్తికావడంతో కార్యకలాపాలను తిరిగి అక్కడకు మార్చారు. 3.75 ఎకరాల స్థలంలో ఉన్న పాత రెండంతస్తుల కార్యాలయం 'కేశవ్ కుంజ్' స్థానంలో అయిదు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో దీనిని నిర్మించారు. ఒక్కొక్కటి 13 అంతస్తుల్లో మూడు బ్లాకులు, 300 గదులు, కార్యాలయాలు, అధునాతన సమావేశ మందిరాలు దీనిలో ఉంటాయి.కరోనా అవాంతరాల వల్ల పనులు నిలిచిపోవడంతో ఇది పూర్తయ్యేందుకు ఎనిమిదేళ్ల సమయం పట్టింది. నూతన భవనం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 19న నిర్వహించబోయే కార్యకర్తల సమ్మేళనానికి సంఘ్ అగ్రనేతలు మోహన్ భాగవత్, దత్తాత్రేయ హొళసబలె హాజరవుతారు. గుజరాత్ ఆర్కిటెక్ట్ అనూప్ దేవ్ సారథ్యంలో రూపొందించిన ఈ అద్భుతమైన భవనం పేరు 'కేశవ్‌కుంజ్'. కొత్తగా నిర్మించిన ఈ భవనంలో అత్యాధునిక సదుపాయాలు, ఆకర్షణీయంగా నిర్మించిన మూడు 13 అంతస్తుల భవనంలో ఫిబ్రవరి 19 నుంచి పార్టీ కార్యకలాపాలు మొదలుకానున్నాయి.


రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కొత్త హెడ్ క్వార్టర్స్ పేరు 'కేశవ్ కుంజ్'. మూడు హై రైజ్ టవర్లకు సాధన, ప్రేరణ, అర్చన అని పేరు పెట్టారు. 13 అంతస్థులున్న ఈ బిల్డింగుల్లో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన 300లకు పైగా గదులున్నాయి. దాదాపు 8 ఏళ్ల నిర్మాణం అనంతరం మళ్లీ ఆర్ఎస్ఎస్ ఇందులోకి ప్రవేశించింది. ఆర్ఎస్ఎస్ ఛీఫ్ మోహన్ భగత్ ఆధ్వర్యంలో ఈ నెల 19న కార్య సేవకుల సమావేశం అందులో జరగబోతోంది. ఆఫీస్ కార్యకలాపాలకు సాధన బిల్డింగ్,10 వ అంతస్తులో 8,500 పుస్తకాలతో లైబ్రరీ. ప్రేరణ టవర్ లో మొదటి అంతస్తులో హనుమాన్ టెంపుల్ ఉండగా అర్చన టవర్ కార్యసేవకులకు ఉద్దేశించింది. కొత్త భవనంలో 3 పెద్ద ఆడిటోరియాలు ఏర్పాటుచేశారు. అందులో ఒకటి విశ్వ హిందూ పరిషత్ నాయకుడు అశోక్ శింఘాల్ పేరిట 450 సీట్లతో నెలకొల్పగా.. 650 సీట్లూ, 250 సీట్లతో మరో రెండు ఆడిటోరియం లను నిర్మించారు. ఎకో ఫ్రెండ్లీ బిల్డింగ్‌లో సోలార్ విద్యుత్, వుడ్ బదులు గ్రానైట్ ఫ్రేంస్ ఏర్పాటు చేశారు.

Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

# పద్మశ్రీ కృష్ణ మాదిగ కు అభినందనలు తెలిపిన కదిరి కోట ఆదెన్న





**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు. ఫిబ్రవరి 13 గురువారం

పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ గారిని గురువారం హైదరాబాద్ నగరంలో కృష్ణ మాదిగ నివాసంలో ఎమ్మిగనూరు టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న మర్యాదపూర్వకంగా కలిసారు.పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా కృష్ణ మాదిగను శాలువాతో సన్మానించి కదిరికోట ఆదెన్న రచించిన దళితుల ఆశాజ్యోతి, మాజీ భారత ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ గారి జీవిత చరిత్రతో కూడిన “సమతా యోధుడు” పుస్తకాన్ని అందజేసి అభినందనలు,శుభాకాంక్షలు తెలియజేశారు. డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ కు భారతరత్న బిరుదు ప్రకటించేలా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మందకృష్ణ మాదిగ దృష్టికి కదిరికోట ఆదెన్న తీసుకెళ్లారు. షెడ్యూల్డ్ కులాల ఉమ్మడి రిజర్వేషన్లలో ఏబిసిడి వర్గీకరణను సమర్థిస్తూ... సుప్రీంకోర్టు తీర్పు వెలువరించడం 30 ఏళ్ల మాదిగల పోరాటం ఫలితం అని, ఎస్సీ వర్గీకరణ ద్వారానే మాదిగలకు దాని ఉప కులాలకు న్యాయం జరుగుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో బేడ,బుడగ జంగాలకు అడ్డుగాఉన్న జీవో 144 రద్దుకు కృషి చేయాలని కృష్ణ మాదిగ దృష్టికి తీసుకెళ్లారు.మంద కృష్ణ మాదిగను కలిసిన వారిలో ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గం నేతలు జి. ఆనంద్ చైతన్య మాదిగ,గంజహళ్లి మహదేవ్ మాదిగ, మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు యస్.నాగరాజు తదితరులు ఉన్నారు.

# సంపాదకీయం

## ఉచిత పథకాలపై కనువిప్పు కలిగేనా ?

ఉచిత పథకాలతో ప్రజలు సోమరులుగా మారి, పనిచేయడానికి ముందుకు రారని సుప్రీంకోర్టు చేసిన హెచ్చరిక, ప్రజలకు ముఖ్యంగా రాజకీయ నాయకులకు కనువిప్పు కావాలి. ప్రభుత్వం ద్వారా అన్నీ ఉచితంగా పొందాలనే మనస్తత్వం కారణంగా దేశంలో అభివృద్ధి కుంటుపడిపోతోంది. ఉచిత పథకాలతో ప్రభుత్వాలు అప్పులు చేస్తున్నాయి. లక్షల కోట్లు అప్పులు చేసి, వడ్డీలు కట్టలేక, జీతాలు చెల్లించలేక, కనీసం ఓ రోడ్డు కూడా సక్రమంగా వేయలేక చతికిల పడుతున్నాయి. దీనికితోడు ప్రభుత్వాలు కూడా దుబారా తగ్గించుకోవాలి. ఈ విషయంలో జాతీయస్థాయి చర్చ సాగాలి. ముఖ్యంగా అధికారంలోకి రావడానికి అనేక విధాలుగా ఉచిత పథకాలపై హామీలు గుప్పిస్తున్నారు. దీనిపై సుప్రీం ధర్మాసనం గట్టిగానే హెచ్చరించింది. ఇది పాటిస్తారా లేదా అన్నది చూడాలి. అయితే ఇలా ఎంతకాలం ఇస్తారన్నది ప్రజలు కూడా ఆలోచన చేయాలి. ఉచిత రేషన్, ఉచిత గ్యాస్, ఉచిత ఇల్లు, ఉచిత బియ్యం, ఉచితంగా పెన్షన్ , ఉచితంగా బస్సు ప్రయాణం.. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక రకాలుగా ప్రజలు తమను తాము రాజకీయ నాయకులకు ఓట్లుగా అమ్ముకోబడుతున్నారు. ఇది ప్రజలకు మంచిది కాదు. రాజకీయ నాయకులు ఉచిత పథకాలను నిలదీయగలగాలి. రాజ్యాంగ పరంగా ఇలాంటి వాటిపైనా ఆంక్షలు ఉండాలి. ఎన్నికల సంఘం కూడా దీనిపై దృష్టి సారించాలి. సుప్రీం తీర్పు నేపథ్యంలో ఉచిత పథకాల పందేరాన్ని ఆపాలి. సంక్షేమం పేరుతో ప్రజలను చేష్టలుడిగేలా చేయడం సరికాదు. సంక్షేమం అవసరమే కానీ మోతాదు మించకుండా చూసుకోవాలి. ప్రజలకు స్వీట్ల మాదిరి ఉచితాలను పంచిపెడుతూ పోతే ఆధునిక భారత దేశం అంధకార యుగంలోకి జారిపోతుందని గతంలో ఓమారు ప్రధాని మోడీ సెలవిచ్చారు. ఉచితాలను అమలు చేస్తే ఎక్స్‌ప్రెస్ వేలు, విమానాశ్రయాలు, రక్షణ కారిడార్లను నిర్మించలేం అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2022 జూలై 16న యూపీలో బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ వేను ప్రారంభిస్తూ హెచ్చరించారు. ఆనాడు దీనిని అనేకులు విమర్శించారు. మోడీకి సంక్షేమం పట్ల శ్రద్ధ లేదన్నారు. అయితే మోడీ ఇలా చెప్పినప్పుడు పాటించివుంటే బాగుండేది. కానీ ఆ తర్వాత ఏడాదే మధ్యప్రదేశ్‌లో లాడ్లీ బెహనా పథకం క్రింద మహిళలకు నెలకు రూ.1250 చొప్పున చెల్లిస్తామని, క్రమంగా దాన్ని రూ. 3వేల వరకు పెంచుతామని బీజేపీ ప్రకటించింది. మొన్న మహారాష్ట్రలో కూడా ఇదేవిధంగా ఇలాంటి పథకాన్నే ప్రకటించారు. మధ్యప్రదేశ్‌లోనే కాదు, ఆ తర్వాత ప్రతి రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఉచితాల మీద ఉచితాలను ప్రకటిస్తూ ఎన్నికల్లో ప్రయోజనం పొందింది. దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కనీవినీ ఎరుగని స్థాయిలో ఉచితాల హామీలను ప్రకటించింది. దీన్నిబట్టి చూస్తే మోడీయేనా ఉచితాలను వ్యతిరేకించింది అని ఆశ్చర్యం కలుగక మానదు. ఉచిత పథకాలు వద్దనుకున్నప్పుడు అందుకు కార్యాచరణ చేయాలి. ప్రజలను ఉచిత ఊబిలో పడకుండా చేయాలి. అభివృద్ధితో వారిని ముందుకు తీసుకుని వెళ్లాలి. ఉచిత పథకాల సంస్కృతి కారణంగా దేశ, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఖజానాపై విపరీతంగా భారం పడుతుందని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇది తెలిసినా ఏ రాజకీయ పార్టీ కూడా ఉచితాలను ప్రకటించేందుకు వెనుకాడడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 43 ఏళ్ల క్రితం ప్రారంభం అయిన కిలో రెండు రూపాయాల బియ్యం పథకాన్ని ఇప్పుడు కిలో రూపాయికే ఇవ్వడం వెనక సామాజిక ఉద్ధరణ, పేదరిక నిర్మూలనకన్నా ఓట్ల బేరమే దాగివుంది. కిలో బియ్యం పథకం పెద్ద మాఫియాగా మారినా విజినరీ చంద్రబాబు చర్యలు తీసుకోవడం లేదు. ఉచితాలను సమర్థంగా అమలు చేస్తే అధికారంలోకి తప్పకుండా రాగలం అన్న నమ్మకంతో ఆమ్ ఆద్మీ పార్టీ రాజకీయ మొదలు పెట్టింది. మంచినీరు, విద్యుత్, ఆరోగ్యం, విద్య,
మహిళలకు బస్సు ప్రయాణం, వృద్ధులకు తీర్థ యాత్ర.. ఇలా ప్రతి రంగంలోనూ ఉచితాలను ప్రవేశపెట్టి అమలు చేయడం ద్వారా 2013 నుంచి ఇప్పటి వరకూ ఆప్‌కు ఎన్నికల్లో తిరుగులేకుండా పోయింది. అంతకు మించి బిజెపి హామీలు ఇవ్వడంతో ఇప్పుడు ఢిల్లీలో కొట్టుకు పోయింది. ఎపిలో జగన్ సర్కార్ అన్నీ ఉచితాలే ప్రకటించింది. ప్రతిరోజూ ఏదో రూపంలో బటన్ నొక్కడమే పనిగా పెట్టుకున్నారు. అయినా ప్రజా తీర్పులో కొట్టుకు పోయారు. అయనేమీ నష్టపోలేదు. ఎపిని 7 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారు. తెలంగాణలో కెసిఆర్ కూడా దాదాపు ఇలాగే పథకాలు ప్రకటించి తనకు తిరుగులేదని నిరూపించుకున్నారు. ఆయనా కొట్టుకుపోయారు. ఇప్పుడు కాంగ్రెస్ కూడా ఉచిత బస్సు మొదలు అనేక పథకాలను కొనసాగి స్తోంది. ఆదాయం వడ్డీలకే సరిపోవడం లేదని రేవంత్ ప్రభుత్వం వాపోతోంది. అయినా సమీక్షించుకునే ధైర్యం చేయడం లేదు. నగదు బదిలీల వల్ల ప్రజల వినియోగ సామర్థ్యం పెరిగి ఆర్థిక వ్యవస్థకు ఎంతో కొంత తోడ్పడుతుందనే వాదన ఒకటి ఉన్నది. అయిత నిరుత్పాదక వ్యయం వల్ల జరిగే నష్టాలు అన్నీ ఇన్నీ కావు. ప్రజలకు చేతినిండా పని కల్పించలేని ప్రభుత్వాల అసమర్థత వల్ల ఆర్థిక వ్యవస్థకు ఎంత మేరకు నష్టం జరుగుతుందో, దాని వల్ల సమాజంలో జరిగే నష్టాలు ఎన్నో కూడా ఊహించవచ్చు. కొందరికి లభించే ఉచితాల కోసం జిఎస్టీ లాంటి పన్నుల రూపంలో మరికొందరు చెల్లించాల్సి వస్తుంది. వేలకోట్లు బ్యాంకులకు అప్పులు బాకీపడిన, విదేశాలకు పరారైన, కోట్ల రూపాయలు పన్నులు ఎగ్గొట్టిన, రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చిన సంపన్నులు మాత్రం ఈ ఉచితాలను భరించడం లేదన్నది మాత్రం వాస్తవం. ఉచిత పథకాలతో ప్రజల్లో కష్టపడే తత్వం పోతోందని, వారు పనులకు దూరంగా ఉంటున్నారని, రాజకీయ పార్టీల ఉచిత పథకాలను ఉద్దేశిస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీలు ఉచితాలను ప్రకటించే పద్ధతి మంచి కాదని వ్యాఖ్యానించింది. ఉచిత పథకాలు మంచివి కావు. దురదృష్ట వశాత్తూ.. వీటి కారణంగా ప్రజలు కష్టపడి పని చేసేందుకు ఇష్టపడడం లేదు. ఉచితంగా రేషన్, డబ్బులు అందుతున్నాయి. ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతోనే ఇలా జరుగుతోంది. ప్రజలకు సౌకర్యాలు అందించాలన్న ప్రభుత్వాల ఉద్దేశం మంచిదే. కానీ, వారిని దేశ అభివృద్ధిలో భాగం చేయాలే తప్ప సోమరులను కాదన్న రీతిలో వ్యాఖ్యానించింది. ఎన్నికల్లో ఉచిత పథకాలు ప్రకటించే పద్ధతి సరైనది కాదని జస్టిస్ బీఆర్.గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా అయినా ప్రధాని మోడి ఉచిత పథకాలకు అడ్డుకట్ట వేసేలా ముందుకు రావాలి. ఎక్కడో ఒకచోట్ దీనికి ముగింపు పలికితే మంచిది.

# శ్రీనివాసమంగాపురంలో వేడుకగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, ఫిబ్రవరి 13**

శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం గురువారం వేడుకగా జరిగింది. ఫిబ్రవరి 18 నుండి 26వ తేదీ వరకు ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగనున్న విషయం తెలిసిందే.ఉదయం 6.30 నుండి 10.30 గంటల వరకు ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు.

**2 పరదాలు విరాళం :**

ఈ సందర్భంగా తిరుపతికి చెందిన శ్రీ పరదాల మణి రెండు పరదాలు, రెండు కురాళాలను ఆలయానికి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేకశ్రేణి డెప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మీ, ఏఈవో శ్రీ గోపీనాథ్, ఆలయ అర్చకులు శ్రీ నారాయణ చార్యులు, సూపరింటెండెంట్ శ్రీ రాజ్ కుమార్, ఇతర అధికారులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



**ఫిబ్రవరి 17వ తేదీ అంకురార్పణ**

శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఫిబ్రవరి 17వ తేదీ సాయంత్రం అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. ప్రతి రోజూ వాహన సేవలు ఉదయం 8 – 9 గం.ల మధ్య, రాత్రి 7 – 8 గం.ల మధ్య జరుగనున్నాయి. 23వ తేదీన సాయంత్రం 4 – 5 గం.ల మధ్య స్వర్ణ రథం, 25వ తేదీన ఉదయం 8.40 – 9.40 గం.ల మధ్యన రథోత్సవం, 26వ తేదీన ఉదయం 10 – 10.20 గం.ల మధ్య చక్రస్నానం జరుగనుంది.

**బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు :**

తేదీ

18-02- 2025 ఉదయం – ధ్వజారోహణం (మీనలగ్నం) రాత్రి – పెద్దశేష వాహనం

19-02-2025 ఉదయం – చిన్నశేష వాహనం
రాత్రి – హంస వాహనం

20-02-2025 ఉదయం – సింహ వాహనం
రాత్రి – ముత్యపుపందిరి వాహనం

21-02-2025
ఉదయం – కల్పవృక్ష వాహనం
రాత్రి – సర్వభూపాల వాహనం

22-02-2025
ఉదయం – పల్లకీ ఉత్సవం(మోహినీ అవతారం)
రాత్రి – గరుడ వాహనం

23-02-2025
ఉదయం – హనుమంత వాహనం
సాయంత్రం – స్వర్ణరథం,
రాత్రి – గజ వాహనం

24-02-2025
ఉదయం – సూర్యప్రభ వాహనం
రాత్రి – చంద్రప్రభ వాహనం

25-02-2025
ఉదయం – రథోత్సవం
రాత్రి – అశ్వవాహనం

26-02-2025
ఉదయం – చక్రస్నానం
రాత్రి – ధ్వజావరోహణం

# హత్య కేసులో ముద్దాయికి యావజ్జీవ కారాగార జైలు శిక్ష మరియు రూ.1,500/- లు జరిమాన.

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఆదోని ఫిబ్రవరి 13 గురువారం రెండవ అదనపు జిల్లా కోర్టు తీర్పు వెలువరింపు.గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థ బలోపేతం.కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ గారి పర్యవేక్షణలో పెద్దకడుబూరు పోలీసులు ముద్దాయికి కఠిన శిక్ష పడే విధంగా చర్యలు చేపట్టారు.జరిగిన విషయము...ముద్దాయి పెద్దకడుబూరు మండలము, గంగులపాడు గ్రామానికి చెందిన చెందిన కురువ నాగేశ్.హత్యకు గురి కాబడిన మహిళ కురువ జయలక్ష్మీ, వయస్సు.36 సం,,లు, W/o కురువ నాగేశ్, గంగులపాడు గ్రామము, పెద్దకడుబూరు మండలము.

**ఇద్దరు భార్యభర్తలు.**

ముద్దాయి కురువ నాగేశ్ ఏ పని చేయకుండా మద్యం త్రాగివచ్చి, తరుచూ భార్య కురువ జయలక్ష్మీని కొడుతూ ఉండేవాడు. కురువ జయలక్ష్మీ గంగులపాడు గ్రామములో క్రొత్త ఇల్లు కట్టుకుంటూ ఉండగా,



ముద్దాయి నాగేశ్ ఇంటి పని చేయకుండా, మద్యము త్రాగి వచ్చేవాడు.

20.02.2024 వ తేదీన కురువ జయలక్ష్మీ, తన భర్త నాగేశ్ ను ఇంటి పని చెయ్యమని చెప్పినందున, నాగేశ్ కోపగించుకుని, ఇంట్లో రాత్రి అందరూ నిద్రపోయిన తరువాత, నాగేశ్ గొడ్డలితో తన భార్య కురువ జయలక్ష్మీని నరికి హతమార్చినాడు.

సదరు ఘటనకు సంబందించి కురువ జయలక్ష్మీ తండ్రి అయిన కురువ యల్లప్ప ఫిర్యాదు మేరకు Cr.No. 27/2024 U/Sec 498 (a), 302 IPC క్రింద, ASI శివరాములు కేసు నమోదు చేయగా, అప్పటి కోసిగి CI . G. ప్రసాద్ దర్యాప్తు చేపట్టి సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారు.ప్రస్తుత పెద్దకడుబూరు SI P.నిరంజన్ రెడ్డి గారు కేసుకు సంబందించిన సాక్షులను క్రమం తప్పకుండా వాయిదాలకు కోర్టులో హాజరు అయ్యేలా చూసి, ముద్దాయికి శిక్ష పడేలా చేశారు. అన్ని కోణాల్లో విచారించిన ఆదోని రెండవ అదనపు జిల్లా కోర్టు జడ్జి వారు, ముద్దాయికి యావజ్జీవ కారాగార జైలు శిక్ష మరియు రూ.1500/- లు జరిమాన విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ కేసులో ముద్దాయికి శిక్ష పడేందుకు కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను, పెద్దకడుబూరు పోలీసులను, కోర్టుమానిటరింగ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు అభినందించారు.

# గోనెగండ్ల ఎంపీడీవో కార్యాలయం నందు జిల్లా పంచాయతీ అధికారి జి భాస్కర్ సమావేశం

**కర్నూల్ జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

గోనెగండ్ల ఫిబ్రవరి 13 గురువారం కర్నూల్ జిల్లా పంచాయతీ అధికారి జి భాస్కర్ ఎంపీడీవో కార్యాలయం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 444 గ్రామపంచాయతీలు ఉండగా ప్రతి పంచాయతీలో చెత్త సేకరణ చేపట్టడం ద్వారా ఎంతో ఉపయోగముందన్నారు జిల్లా యంత్రాంగం మండల అధికారులు ప్రతి మూడో శనివారం జిల్లా కలెక్టర్ మండల కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి పంచాయతీలో తీసుకువచ్చిన పొడి చెత్త తడి చెత్త అవగాహన ఏర్పాటు చేస్తారని వీటి గురించి గ్రామాలలో మండల అధికారులు అవగాహన సదస్సులు సమావేశపరుస్తూ ప్రజలను సేకరించి సత్తా ప్రజలు గ్రామాలలో నిర్వహించిన చెత్తను వర్మి పోస్టులకు తరలించి చెత్త నుండి వచ్చే ఎరువును సమర్థవంతంగా తయారు చేస్తున్నారన్నారు ఈరువుతో రైతులకు ఎంత దోహదపడుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో. మనీ మంజీర్ గ్రామ సర్పంచ్ పూజారి హైమావతి అడ్వకేట్ చంద్ర తదితరులు పాల్గొన్నారు





# పరిశ్రమల ప్రతినిధులతో సమీక్షించి వారి పలు సమస్యల పరిష్కార దిశగా సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,ఫిబ్రవరి13:**



మీనాక్షి కంపెనీ (వేదాంత పవర్), సింహపురి జిందాల్ కంపెనీ, నవయుగ కంపెనీ, వారితో జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ సమన్వయ సమావేశం నిర్వహించి సదరు పరిశ్రమలకు సంబంధించిన పలు సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలపై దిశా నిర్దేశం చేశారు.గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ కలెక్టర్ ఛాంబర్ నందు మీనాక్షి కంపెనీ (వేదాంత పవర్), సింహపురి జిందాల్ కంపెనీ వారికి నవయుగ కంపెనీ రహదారి అంశాలు, తదితర అంశాలపై సదరు పరిశ్రమల యాజమాన్యాల ప్రతినిధులతో, జడ్ఎం ఏపీఐఐసీ నెల్లూరు శివకుమార్ తో సమన్వయ సమావేశం నిర్వహించి సంబంధిత మ్యాప్ లను పరిశీలించి, ఎన్హెచ్ఎఐ నెల్లూరు వారితో పలు అంశాలపై చర్చించి పరిశ్రమలకు సంబంధించిన పలు సమస్యల పరిష్కారానికి సూచనలు చేసి దిశా నిర్దేశం చేశారు.

ఉత్తేజిత దినపత్రిక

# అసభ్య ప్రచారం నేరంకాదు ..సీఐ సమాధానం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఫిబ్రవరి 13 గురువారం చంద్రబాబు నాయుడు. లోకేష్. పవన్ కల్యాణ్ తలలను జంతువుల కు అతికించి సోషల్ మీడియాలో ప్రచారం చేసిన సినీ దర్శకుడు రాంగోపాల్ వర్మ పై పోలీస్ కేసు నమోదు అయ్యింది. రాంగోపాల్ వర్మ కోర్టులు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్న సంగతి అందరికీ తెలిసిందే. ఇటువంటి నేరమే ఎమ్మిగనూరు లో ఎమ్మెల్యే నాగేశ్వరర రెడ్డి అనుచరులు యాహి యా, నవాజ్ ఇతరులు కలసి నా ఫోటోను బట్టలు లేని మనిషికి అతికించి సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. అదేవిధంగా మాజీ ఎంపీ రేణుకను నన్ను కలిపి హేళన చేస్తూ ఒక వీడియో ప్రచారం చేశారు. దీనిపై నేను మూడు నెలల క్రితం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాను. పోలీసులు కేసు నమోదు చేయలేదు. ఈ విషయం జిల్లా ఎస్పీ కి కూడా తెలిపాను. కేసు నమోదు విషయంలో స్థానిక సీఐ శ్రీనివాసులు నాకు సమాధానం ఇస్తూ దీనిపై కోర్టులో పరువు నష్టం కేసు వేసుకోండి.. పోలీస్ కేసు నమోదు చెయ్యం అని సమాధానం ఇచ్చాడు. దీన్నిబట్టి చూస్తే సీఐ కేసు నమోదు చేయడానికి రాజకీయ ఒత్తిడి ఉందన్నది స్పష్టం అవుతా ఉంది. సీఐ నిర్ణయాన్ని రాష్ట్రంలో పోలీసులు అనుసరిస్తే రాష్ట్రంలో ఎవ్వరిపైన అయినా అసభ్యకర పోస్టింగులు సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోవచ్చు. సమాజంలో గౌరవంగా బ్రతికే వారిని భ్రష్టు పట్టించవచ్చు. తెలుగుదేశం పార్టీ ఇటువంటి అసభ్యకర ప్రచారాలను ప్రోత్సహించదని చంద్రబాబు నాయుడు చెబుతూనే ఉన్నా స్థానికంగా నాపై ఇటువంటి దుష్ప్రచారం నాగేశ్వర రెడ్డి చేయించడం మన ఎమ్మిగనూరు సభ్య సమాజానికి సిగ్గుచేటు. అవినీతి అక్రమాలపై సమాధానం ఇవ్వలేక ఇటువంటి అసభ్యకర ప్రచారాలతో నా వ్యక్తిత్వ హననం చేయడం జరిగింది. ఇదే విధానాన్ని జగన్ అనుసరించిన సంగతి అందరికీ తెలిసిందే. కానీ జగన్ తరహాలో మన ప్రాంతంలో నాపై చేయడం చూస్తే ఎమ్మిగనూరులో 'జగన్ పాలన' కొనసాగుతూ ఉందని రుజువు చేశారు. ఇటువంటి నేరాలపై జిల్లా ఎస్పీ కల్పించుకొని సీఐ పై చర్యలు తీసుకుని నా ఫిర్యాదు పై కేసు నమోదు చేయాలని కోరుతున్నాను. చంద్రబాబు నాయుడు వెంటనే నాగేశ్వర రెడ్డి పై చర్యలు తీసుకొని ఎమ్మిగనూరు సభ్య సమాజాన్ని కాపాడాలి.కోనేరు నాగేంద్ర ప్రసాద్

# సెయింట్ జాన్స్‌లోని నేషనల్ మేనేజ్మెంట్ మీట్లో -సుప్రీమ్ కోర్ట్ అడ్వకేట్ కాకర్ల

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు ఫిబ్రవరి 13 గురువారం**







ఎమ్మిగనూరు సెయింట్ జాన్స్ ఇంజనీరింగ్ కాలేజీలో గురువారం 'విజ్డం' నేషనల్ మేనేజ్మెంట్ మీట్ చాల ఘనంగా జరిగింది. లిరాయలసీమ జిల్లాల నుంచి వందల సంఖ్యలో ఎం.బి.ఏ విద్యార్థులు పలు ఈవెంట్స్ లో పాల్గొని బహుమతులు గెలుచుకున్నారు. కార్యక్రమానికి లిముఖ్య అతిథిగా సుప్రీమ్ కోర్ట్ అడ్వకేట్ కాకర్ల చంద్ర శేఖర్ లి పాల్గొని ప్రస్తుతం మార్కెట్లో అవసరమైన మార్కెటింగ్ ఆటోమేషన్, క్లౌడ్ స్టాటిస్టిక్స్ మేనేజ్మెంట్, కస్టమర్ రిలేషన్షిప్ మేనేజ్మెంట్ వంటి అధునాతన విషయాలపై ఎం.బి.ఏ విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ఇవ్వడం జరిగింది. లిముఖ్య అతిథిగా పాల్గొన్న సుప్రీమ్ కోర్ట్ అడ్వకేట్ కాకర్ల చంద్ర శేఖర్ గారికి కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.సుధాకర్ మరియు మేనేజ్మెంట్ మీట్ కన్వీనర్ డాక్టర్ అనిల్ మెమోంటోతో న త్క రి ం చ డ ం జరిగింది ప్రిన్సిపాల్ మాట్లాడుతో ఎం.బి.ఏ అనేదే ఒక సర్టిఫికెట్ కోర్స్ కాదని తమ కాలేజీలో కేసు స్టడీ ఓరియెంటెడ్గా ఎన్నో ఈవెంట్స్ జరుపుతూ కార్పొరేట్ ప్రపంచానికి వేల సంఖ్యలో మేనేజర్లను అందిచడం చాల సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు.

# 8.40 లక్షలతో సిసి రోడ్డు పనులకు భూమి పూజ






ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి గారి ప్రత్యేక చొరవతో తుమ్మిగనూరులో అభివృద్ధి పనులకు వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి శ్రీ పి మురళీ మోహన్ రెడ్డి గారు శ్రీకారంకోసిగి మండలం తుమ్మిగనూరు గ్రామంలో దాదాపు 8.40 లక్షల రూపాయల మండల పరిషత్ నిధులతో చేపట్టిన సిసి రోడ్డు పనులకు భూమి పూజ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి శ్రీ పి మురళీ మోహన్ రెడ్డి గారు పాల్గొన్నారు.వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి శ్రీ పి మురళీ రెడ్డి గారు గురువారం ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి గారి ఆదేశాల మేరకు యంపిపి ఈరన్న,ఈఓపీఆర్డీ అరుణ్ రషీద్,పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్ మాలిక్, సర్పంచ్ వారం ఈరన్నతో కలిసి కొబ్బరికాయ కొట్టి, పనులను ప్రారంభించిన అనంతరం పనుల్లో నాణ్యత లోపించకుండా చూడాలని సూచించారు.

# సామాన్యులు, రైతు-కూలీ, కౌలు రైతులకు ప్రయోజనం చేకూరని బడ్జెట్

**ఆంధ్రప్రదేశ్ కు కేంద్ర బడ్జెట్లో తీరని అన్యాయం**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు ఫిబ్రవరి పెద్దోడు గురువారం కేంద్ర బడ్జెట్ పై ఫిబ్రవరి 13న రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్నవికసిక్ భారత్ -2047 లక్ష్యమంటూ కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025 -26 బడ్జెట్ (50,65,345 కోట్లు) సంపన్నులకు, కార్పొరేట్ శక్తులకు మేలు చేసేదే తప్ప, సామాన్యులకు, రైతు కూలీలకు, కౌలు రైతులకు, కార్మికులకు, మహిళలకు ఏం ప్రయోజనం లేదని సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న అన్నారు.గురు వారం నాడు స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలో ఐ. ఎఫ్.టి.యు కార్యాలయం ఎదుట బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో మరోసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆశలను అడియాసలు చేసిందని,విభజన హామీలను పక్కనపెట్టి, రాష్ట్రానికి మొండి చేయి చూపించిందన్నారు. విశాఖ రైల్వే జోన్, కడప స్టీల్ ప్లాంట్, వైజాగ్ స్టీల్ ప్లాంట్, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, రాజధాని నిర్మాణానికి నిధుల ప్రస్తావనే లేదు. నిధులు కేటాయించకుండా ఆంధ్ర రాష్ట్రానికి తీరని అన్యాయం చేసింది. దేశంలో నూటికి 70 శాతం మంది ఆధారపడి జీవిస్తున్న వ్యవసారంగానికి కేవలం 2.51 శాతం (1,71,437 కోట్లు) కేటాయించి చేతులు దులుపుకున్నది. ఎరువుల సబ్సిడీలో 3,412 కోట్లకు కోత విధించింది. వ్యవసాయ కూలీల, కౌలు రైతుల గురించి బడ్జెట్లో కనీస ప్రస్తావనే లేకుండా పోయింది. అంతేకాకుండా పంటలకు గిట్టుబాటు ధరలు, కనీస మద్దతు ధరలు సంబంధించి బడ్జెట్లో జాడే లేదన్నారు. ఆదాయపన్ను పరిమితిని 12 లక్షలకు పెంచడం మినహాయించి, ఈ బడ్జెట్లో సామాన్యులకు ఒరిగిందేమీ లేదు. ఇది అంకెల గారడి బడ్జెట్ మాత్రమే. పోలవరం ప్రాజెక్టుకు ఈ బడ్జెట్లో 5,396 కోట్లు కేటాయిస్తే నిర్వాసితుల పరిహారం, పునరావాసం గురించి కనీస ప్రస్తావనే లేదు. ప్రభుత్వ రంగ సంస్థల్లోని 47 వేల కోట్లు విలువ చేసే వాటాలను ప్రైవేటు, కార్పొరేట్ శక్తులకు విక్రయించాలని నిర్ణయించింది. భారత బీమా రంగంలోకి 100% ఎఫ్డిఐలను అనుమతిస్తున్నది. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను మరింత వేగవంతం చేయడానికి కేంద్రం ముందుకెళ్తున్నది. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తున్నది. పేదలు, యువత, రైతులు , మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యమంటూనే బడ్జెట్లో మాత్రం వారికి మొండి చేయి చూపారు. కార్పొరేట్లకు మాత్రమే ప్రయోజనం చేకూరే బడ్జెట్, ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్. వ్యవసాయ రంగానికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలి . ఆంధ్ర రాష్ట్రానికి ఇచ్చిన విభజన హామీల అమలుకు సంబంధించి, రాజధాని నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐ. ఎఫ్.టి.యు జిల్లా నాయకులు ఎస్.బాలరాజు,బాబు, ఏఐకెఎమ్ఎస్ జిల్లా నాయకులు నాగేంద్ర,పెద్దారెడ్డి,విజయప్ప,పి.వై.ఎల్ నాయకులు మునెప్ప,ప్రభుదాస్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో వేసవిలో నీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి..... ఎమ్మెల్యే గిత్త జయ సూర్య

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఫిబ్రవరి 13 :**




నందికొట్కూరు నియోజకవర్గంలో రానున్న వేసవిలో మంచినీటి ఎద్దడి సమస్య ఏర్పడకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యులు గిత్త జయ సూర్య గ్రామీణ నీతి పారుదల శాఖ అధికారులు, మండల అభివృద్ధి అధికారులను ఆదేశించారు. నందికొట్కూరు పట్టణంలోని స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో స్థానిక ఎంపీడీవో సుబ్రహ్మణ్య శర్మ అధ్యక్షతన గురువారం సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయ సూర్య మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో రానున్న వేసవిలో మంచినీటి కొరత లేకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకొని చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో మంచినీటి సమస్యపై జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియాకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. అయితే ఆర్ డబ్ల్యు ఎస్ శాఖ అధికారులు పట్టణ ఇంజనీరింగ్ అధికారులు ఎక్కడెక్కడ సమస్య ఉందో గుర్తించి అందుకు సంబంధించిన ప్రణాళికలు తయారు చేసి తనకు అందిస్తే కలెక్టర్ సమర్పించడం జరుగుతుందన్నారు. పట్టణానికి మల్యాల పంప్ హౌస్ నుండి నీటిని కాకుండా ,హెచ్ఎన్ఎస్ ద్వారా నీటి సరఫరా చేసుకొనేందుకు ప్రణాళికలు తయారు చేయాలని పురపాలక సంఘం కమిషనర్, పట్టణ ఇంజనీరింగ్ శాఖ అధికారులు సత్వరమే చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ ,డి ఈ నాసిర్, మిడుతూరు మండలం ఎంపీడీవో దశరథ రామయ్య, పాములపాడు ,జూపాడుబంగ్లా, కొత్తపల్లి ,పగిద్యాల, ఎంపీడీవోలు ఆర్ డబ్ల్యు ఎస్ శాఖా ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకార సంఘాల వ్యవస్థ బలోపేతానికి పలు చర్యలు చేపడుతోంది

**ప్రాథమిక సహకార పరపతి సంఘాల కంప్యూటరైజేషన్ ద్వారా రైతులకు త్వరలో విస్తృత సేవలుప్రతి రైతు ప్రాథమిక సహకార పరపతి సంఘాలలో సభ్యులుగా నమోదు కావాలి: కలెక్టర్ మరియు చైర్మన్ జిల్లా సహకార అభివృద్ధి కమిటీ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్**

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,ఫిబ్రవరి13:**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకార సంఘాల వ్యవస్థను బలోపేతం చేయడానికి పలు చర్యలు చేపడుతున్నాయని, ఈ 2025 సం. ను అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించబడిందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశాల మేరకు నెలవారీగా పలు కార్యక్రమాల ప్రణాళిక రూపొందించి వాటి అమలు ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించి పలువురు రైతులు, మహిళలు, యువతను భాగస్వామ్యులను చేయాలని కలెక్టర్ మరియు చైర్మన్ జిల్లా సహకార అభివృద్ధి కమిటీ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చైర్మన్ హోదాలో జెసి శుభం బన్సల్ తో కలిసి జిల్లా సహకార అభివృద్ధి కమిటీ (డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ) ఏర్పాటుతో తొలి సమావేశం సంబంధిత సభ్యులతో నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో మరియు ఈ సంవత్సరం థీమ్ కో ఆపరేటివ్స్ బిల్డ్ ఎ బెటర్ వరల్డ్ అని, సహకార సూత్రాలు మరియు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా నెలవారీ కార్యక్రమాలను సంవత్సరం మొత్తానికి రూపొందించి అమలు పరచడానికి నిర్దేశించిన నేపథ్యంలో పలు కా ర్య క్ర మా ల ను పక్కాగా, విజయవంతంగా నిర్వహించాలని దిశా నిర్దేశం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తోడ్పాటుతో పలు సంవత్సరాలుగా సహకార సంఘాలు ప్రజాదరణ పొంది కొనసాగుతున్న గొప్ప చరిత్ర గల వ్యవస్థ అని పేర్కొన్నారు. ఈ ప్రాథమిక సహకార పరపతి సంఘాలను టెక్నాలజీ వినియోగించి కంప్యూటరైజేషన్ ద్వారా బలోపేతం చేయడం జరుగనున్నదని తెలిపారు. రైతులకు అవసరమైన అన్ని సేవలు పీఏసిఎస్ ల ద్వారా అంచిందించేందుకు అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుంటోందని, ఇప్పుడు అందిస్తున్న సేవలకు తోడు మరిన్ని సేవలు అందించనున్నామని తెలిపారు. ప్రతి రైతు కూడా ప్రాథమిక సహకార పరపతి సంఘాలలో సభ్యులుగా నమోదు కావాలని సూచించారు. సహకార రైతు ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేయాలని, ఉద్యాన వన శాఖ, వ్యవసాయ శాఖ, మత్స్య శాఖ, పశు సంవర్ధక తదితర వ్యవసాయనుబంధ శాఖల సమన్వయంతో సహకార సంఘాల సభ్యులకు ప్రభుత్వ పథకాలను చేరువ చేసి, వారిని చైతన్య పరచి వారి ఆర్థిక సుస్థిరతకు తోడ్పాటు అందించాలని, నాబార్డ్, డిసిసిబి పూర్తి తోడ్పాటు అందించాలని సూచించారు. ఫిబ్రవరి నెలలో 18న జిల్లా స్థాయిలో డిసిసిబి చిత్తూరు, నెల్లూరు జిల్లాల వారిచే వర్క్ షాప్ ప్రాథమిక సహకార పరపతి సంఘాల కంప్యూటరైజేషన్ అంశంపై, వాటి ఉపయోగాలపై నిర్వహించడం జరుగుతుందని, అలాగే ఈ నెల 18 నుండి 28 వరకు నిర్వహించనున్న సహకార ఔట్ రీచ్ క్యాంపెయిన్ ను సంబంధిత అధికారులు, వివిధ వర్గాల వారి భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని ఆదేశించారు.

# వరి పంటలో సుడిదోమ నివారణకు చర్యలు తీసుకోవాలి: ఎ.ఓ మల్లేష్ కుమార్

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ ఫిబ్రవరి 13**



సాధారణంగా రబీ సీజన్లో వరి పంటపై వచ్చే తెగులు నివారణకు చర్యలు చేపట్టవలసిందిగా మండల వ్యవసాయ అధికారి రైతులకు తెలియజేశారు. గురువారం సి.బెళగల్ మండలంలో రబీ సీజన్లో చెరువు కింద సాగు చేసినటువంటి వరి పంటలను మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ పరిశీలించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం రబీ సీజన్లో చెరువు కింద సాగు చేసినటువంటి వరి పంటలకు ఎటువంటి తెగుళ్లు, పురుగులు లేవని తెలిపారు. అలాగే వరి పంటలో సుడిదోమ నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు తెలియజేశారు. అలాగే రైతులు పురుగుల మందులు మరియు ఎరువులు పిచికారి చేసే సమయంలో ముఖమునకు గుడ్డ కట్టుకోవాలని, ఎండ ఎక్కువగా ఉన్న సమయం లో కాకుండా ప్రొద్దున లేదా సాయంత్రం సమయాలలో మాత్రమే పురుగుమందు పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. పిచికారి చేసిన అనంతరం కాళ్లు, చేతులు శుభ్రంగా కడుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్, వ్యవసాయ సిబ్బంది ఆసిఫ్ భాష, వివిఏలు, ఎంపీఈఓ వెంకటేశ్వర్లు, మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఖాబరస్థాన్ లో రాజకీయాలు మాట్లాడడం వైసీపీ నాయకులకే చెల్లింది

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు ఫిబ్రవరి 13 గురువారం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు ఖాబరస్థాన్ లో ఏర్పాట్లు చేశారు

ఖాబరస్థాన్ లో జరిగిన ఏర్పాట్లను పరిశీలించిన టీడీపి మైనార్టీ నాయకులుచాలా పవిత్రమైన ఖాబరస్థాన్ లో వైసీపీ నాయకులు వచ్చి రాజకీయాలు మాట్లాడడం వారికే చెల్లిందని ఇది మంచి పద్ధతి కాదని, మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి గారి నుంచి ఆనవాయితీగా షబ్-ఎ-బరాత్ సందర్భంగా ఖాబరస్థాన్ కు వచ్చే ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు కార్యక్రమాలు జరుగుతున్నాయని టీడీపి మైనార్టీ నాయకులు హుసేన్ సాహెబ్, హాజీ బడేసా, సాబీర్, తురేగల్ నజీర్ అహ్మద్ గుల్లా సలాం, దాదా సాహెబ్, టీడీపి మైనార్టీ కౌన్సిలర్లు ఇషాక్, వహిద్, అమాన్ లు పేర్కొన్నారు. గురువారం షబ్-ఎ-బరాత్ సందర్భంగా ఖాబరస్థాన్ లో ఏర్పాట్లును టీడీపి మైనార్టీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలతో పాటు, తాగునీటి, పరిశుభ్రత ఇతర కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. వైసీపీ నాయకులు ఖాబరస్థాన్ లో రాజకీయం గురించి మాట్లాడడం హాస్యస్పదంగా ఉందన్నారు. అభివృద్ధి చేయడం బీవీ కుటుంబానికే సాధ్యం, వైసీపీ హయాంలో ఖాబరస్థాన్ ను ఏ అభివృద్ధి పనులు చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఖాబరస్థాన్ ఎదురుగా డ్రైనేజీ కాల్వ కోసం గత వైసీపీ ప్రభుత్వం గుంత తవ్వారు దాన్ని పూడ్చలేక ఇలాగే వదిలేశారు. ఆ పని కూడా మేమే పూర్తి చేశామన్నారు. అప్పట్లోనే మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి మైనార్టీ ఖాబరస్థాన్ కు కాంపౌండ్ వాల్ కట్టారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి 8 నెలలోపే ఎంబీ చర్చి నుంచి ఖాబరస్థాన్ వరకు రోడ్డు వేయడం జరిగిందని దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అలాగే పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం ఉద్యోగులకు ఒక గంట ముందే వెళ్లడానికి జీవో విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం

చేశారు. ఇందుకు ఎమ్మిగనూరు టిడిపి మైనార్టీ తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికైనా వైసిపి నాయకులు ఇలాంటి రాజకీయాలు మాట్లాడడం మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ నాయకులు సలీమ్, జహంగీర్ బాషా, ఫరీద్, నాగూర్ బాషా, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# చందమామలా మెరిసిపోతారు..!








పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని మనకు తెలుసు. పండ్లలోని పోషకాలు.. మన ఆరోగ్యాన్ని సంరక్షించడానికే కాదు సౌందర్య పోషణకూ సహాయపడతాయి. మనం ఆరెంజ్, బొప్పాయి వంటి పండ్లను తొక్క తీసి తింటూ ఉంటాం. వారిని వ్యర్థాల్లో భావించి.. డస్ట్‌బిన్‌లో పారేస్తూ ఉంటాం. అయితే మీరు పెద్ద తప్పు చేస్తున్నట్లే. మీరు చెత్త అనుకునే పండ్లలో మీ అందాన్ని రెట్టింపు చేసే అనేక పోషకాలు నిండి ఉన్నాయి. కమల తొక్కల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది చర్మాన్ని కాంతివంతంగా ఉంచుతుంది, నల్ల మచ్చలను తగ్గించడానికి, మీరు యంగ్‌లుక్‌లో మెరిసిపోవడానికి కొల్లాజెన్ సంశ్లేషణను ప్రోత్సహిస్తుంది. కమల తొక్కల్లోని న్యాచురల్ యాసిడ్స్ చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తాయి. మృతకణాలను తొలగిస్తుంది, మూసుకుపోయిన రంధ్రాలను క్లియర్ చేస్తుంది. మీకు ప్రకాశవంతమైన రంగును అందిస్తుంది. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు. కమల తొక్కలను ఎండబెట్టి.. పొడి చేయండి. రెండు స్పూన్ల పొడిలో పెరుగు, తేనె మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి.. 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత చల్లని నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. ఇది చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది, సహజంగా చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తుంది. నిమ్మతొక్కలో ఉండే సిట్రిక్ యాసిడ్ డార్క్ స్పాట్‌లను తేలికపరచడానికి, చర్మపు రంగును సమం చేయడానికి, చర్మంలోని అదనపు నూనెను తొలగించడానికి తోడ్పడుతుంది. సిట్రిక్ యాసిడ్ సహజమైన బ్లీచ్‌లా పని చేస్తుంది. ఇది చర్మం పిగ్మెంటేషన్‌ను తగ్గిస్తుంది.. స్క్రబ్ తయారు చేయండి, నిమ్మతొక్క పొడిలో చక్కెర, ఆలివ్ నూనె మిక్స్ చేయండి. ఈ పొడితో ముఖం మీద సున్నితంగా వృత్తాకారంలో స్క్రబ్ చేయండి. దీన్ని 10 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత చల్లని నీళ్లతో ముఖం శుభ్రం చేసుకుంటే.. మెరిసే, మృదువైన చర్మాన్ని పొందవచ్చు. బొప్పాయి తొక్కలు.. బొప్పాయి తొక్కలో పాపైన్ అనే ఎంజైమ్‌లు ఉంటాయి, ఇవి మృత చర్మ కణాలను తొలగించి చర్మాన్ని మృదువుగా, ప్రకాశవంతంగా ఉంచుతాయి. పాపైన్ క్రియారహిత ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయడం, చనిపోయిన చర్మ కణాలను తొలగిస్తాయి. ఇది చర్మాన్ని కాంతివంతంగా ఉంచుతుంది, రంగును ప్రోత్సహిస్తుంది. బొప్పాయి తొక్కలను పేస్ట్ చేసి.. ముఖానికి అప్లై చేయండి. దీన్ని 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. బొప్పాయి తొక్కలలోని ఎంజైమ్‌లు మీ చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తాయి. వారానికి రెండుసార్లు ఈ ప్యాక్ వేస్తే.. మృదువైన, ప్రకాశవంతమైన చర్మం మీ సొంతం అవుతుంది. అరటిపండు తొక్కలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ చర్మాన్ని తేమగా ఉంచుతాయి, మంటను తగ్గించడానికి, ఆరోగ్యకరమైన షైన్‌ను ప్రోత్సహిస్తాయి. అరటి తొక్కలో ఉండే లుటీన్ అనే పదార్థం చర్మాన్ని తేమగా ఉంచి, పోషణనిచ్చి యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. అరటి తొక్క లోపలి భాగంతో మీ చర్మాన్ని కొన్ని నిమిషాల పాటు రుద్దండి. దీన్ని 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. అరటి తొక్కలోని యాంటీఆక్సిడెంట్లు, పోషకాలు.. యవ్వనమైన చర్మాన్ని ప్రోత్సహిస్తాయి. యాపిల్ తొక్కలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి చర్మాన్ని యాక్టివ్ చేస్తాయి, స్థితిస్థాపకతను మెయింటేన్ చేస్తాయి. ఈ తొక్కలోని యాంటీఆక్సిడెంట్లు.. ఫ్రీ రాడికల్స్ నుంచి చర్మం కణాలను రక్షిస్తాయి. వృద్ధాప్య ఛాయలు త్వరగా రాకుండా రక్షిస్తాయి. మీ ఛాయను ప్రోత్సహిస్తాయి. ఆపిల్ తొక్కలను నీటిలో ఉడకబెట్టి మెత్తగా చేయండి. ఈ నీటిని వడకట్టి, చల్లారనివ్వండి. ఆపై దానిని టోనర్‌గా ఉపయోగించండి. కాటన్ బాల్‌తో దీన్ని ముఖానికి అప్లై చేయండి. ఇది రంధ్రాల బిగుతుగా ఉంచుతుంది, సహజమైన కాంతిని ప్రోత్సహిస్తుంది.

# ఎలుకలు పారిపోతాయ్







ఇంట్లో ఎలుకలుంటే.. పెద్ద తల నొప్పిగా మారతాయ్. దుస్తులు, విలువైన డాక్యుమెంట్లు, బుక్స్, వైర్లను కొరికి నాశనం చేసేస్తుంటాయ్. ఇంట్లో ఉన్న చెక్కలను సైతం కొరికి వేస్తాయి, పండ్లు, కూరగాయలు వేటినీ మిగల్చవు. ఎలుకలు అనారోగ్యాలను వ్యాప్తి చేస్తాయి. అందుకే ఎలుకల బెడదను ఎంత త్వరగా వదిలించుకుంటే.. అంతమంచిది. ఇంటి నుంచి ఎలుకలను తరిమికొట్టడానికి మార్కెట్లో దొరికే కెమికల్స్ వాడుతుంటారు. అయితే వీటి కారణంగా కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఎదురయ్యే అవకాశం ఉంది. అయితే, కొన్ని న్యాచురల్ టిప్స్ ఎలుకలను ఇంటి నుంచి తరిమికొట్టడానికి తోడ్పడతాయి. ఎలుకలకు మింట్ వాసన పడదు. ఆ వాసనకు ఎలుకలు చిరాకు పడతాయి. మీరు ఎలుకలతో ఇబ్బంది పడుతుంటే.. మింట్ ఆయిల్‌లో ముంచి కాటన్ బాల్స్‌ను ఇంట్లోని వివిధ ప్రదేశాల్లో ఉంచండి. ఇలా చేస్తే.. ఎలుకలు ఇంటిని వదిలి పారిపోతాయి. లవంగం నూనె ఎలుకలకు పడదు. దీని ఘాటైన వాసనకి బయటకు వెళ్లిపోతాయి. అందుకోసం కాటన్‌బాల్స్ తీసుకుని వాటిని లవంగం నూనెలో ముంచి ఇంటి మూలల్లో ఉంచాలి. ఇలా చేస్తే ఎలుకల బాధ తప్పుతుంది. ఉల్లిపాయల వాసనంటే ఎలుకలకు పడదు. ఈ వాసనకు ఎలుకలు చిరాకుపడిపోతాయి. ఆ దరిదాపుల్లోకి రావు. ఇంట్లోనే చిన్న చిన్న కన్నాలు ఉన్న చోట ఉల్లిపాయలను ఉంచండి. ప్రతి రెండురోజులకొకసారి వీటిని మారుస్తూ ఉండాలన్న విషయం మరచిపోకండి. ఇలా చేస్తే.. ఎలుకల సమస్య దూరం అవుతుంది. ఎలుకలు అమోనియా వాసనని తట్టుకోలేవు. లీటరు నీళ్లల్లో కొద్దిగా అమోనియా, లిక్విడ్ డిటర్జెంట్‌లు కలపాలి. ఈ మిశ్రమాన్ని స్ప్రే బాటిల్లో వేసి ఎలుకలు తిరిగే చోట చల్లాలి. ఇలా చేస్తే.. మీ ఇంటి నుంచి ఎలుకలు పారిపోతాయ్. బిర్యానీ ఆకులు.. బిర్యానీ ఆకులు ఎలుకలు తిరిగే ప్రదేశంలో పెడితే.. ఆ స్మెల్ కు ఆ చుట్టుపక్కల ప్రదేశానికి ఎలుకలు రావు. ఎలుకలు కలరా ఉండలు ఉంచిన ప్లేస్‌కు రావు. కలరా ఉండల నుంచి వచ్చే ఘాటు స్మెల్‌తో ఎలుకలు అటువైపు దరిచేరవు. చెంచా వెల్లుల్లి రసాన్ని అరలీటరు నీటిలో కలిపి గది మూలల్లో స్ప్రే చేస్తే ఎలుకల బెడదను అరికట్టొచ్చు. వంటగది వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించుకోవాలి. ఇప్పుడు మార్కెట్‌లో ఎలుకల్ని పట్టే ర్యాట్ ప్యాడ్‌లు దొరుకుతున్నాయి. వాటిని ఇంట్లోని మూలలు, అటకలు, చీకటి గదుల్లో పెడితే వాటి జిగురుకి అతుక్కుంటాయి. తర్వాత దూరంగా పడేస్తే సమస్య వదిలిపోతుంది.

# ఎనర్జీ లెవల్స్ పడిపోతాయ్..!






మనం ఏ పని చేయాలన్నా.. శక్తి చాలా అవసరం. మానసికంగా, శారీరకంగా ఎనర్జిటిక్‌గా ఉంటేనే.. మన రోజూ వారీ కార్యక్రమాలు సమర్థవంతంగా చేయవచ్చు. రోజువారీ అలవాట్లు మన శక్తి స్థాయిలను గణనీయంగా ప్రభావితం చేస్తాయి. రెగ్యులర్ వ్యాయామం, సమతుల్య ఆహారం, తగినంత నిద్ర, ఒత్తిడిని కంట్రోల్‌లో ఉంచుకోవడం వంటివి మన శక్తి స్థాయిలను మెరుగుపరుస్తాయి. ఈ ఆలవాట్లు శరీర పనితీరును ప్రోత్సహిస్తాయి, శరీరంలో రక్తప్రసరణను మెరుగుపరుస్తాయి, ఆక్సిజన్ సరఫరాను పెంచుతాయి, శరీర జీవక్రియను ప్రోత్సహిస్తాయి. అయితే, కొన్ని అలవాట్లు శక్తి స్థాయిలను తగ్గిస్తాయి. ఇవి మీ పనితీరును ప్రభావితం చేస్తాయి. ఈ రోజుల్లో డిజిటల్ స్క్రీన్స్ వాడకం ఎక్కువ అవ్వడం, ఒత్తిడి కారణంగా చాలా మంది నిద్రను నిర్లక్ష్యం చేస్తున్నారు. ఆలస్యంగా నిద్రపోవడం, తగినంత నిద్ర లేకపోవడం వల్ల మన శక్తి స్థాయిలు గణనీయంగా తగ్గుతాయి. మీ ఎనర్జీ లెవల్స్ స్థిరంగా ఉంచుకోవడానికి.. ప్రశాంతమైన నిద్ర చాలా అవసరం. ప్రతి రోజూ రాత్రి 7 నుంచి 8 గంటలు ప్రశాంతంగా నిద్రపోండి. బిజీలైఫ్ స్టైల్ కారణంగా కొంతమంది ఫుడ్ స్కిప్ చేస్తూ ఉంటారు. అంతేకాదు, ఆహారం మానేస్తే బరువు తగ్గుతాం అనే అపోహలో ఉంటారు. భోజనం మానేస్తే, ముఖ్యంగా బ్రేక్‌ఫాస్ట్ స్కిప్ చేస్తే రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. అలసట, నిస్సత్తువ, నీరసం ఆవహిస్తాయి. మీ ఎనర్జీ లెవల్స్‌ను మెయింటేన్ చేయడానికి.. రోజూ సమతుల్య ఆహారం తీసుకోండి. మీ డైట్‌లో పోషకాలు అధికంగా తీసుకోండి. నిశ్చల జీవనశైలి.. శారీరక శ్రమ లేకపోవడం, ఎక్కువసేపు కూర్చోవడం వల్ల అలసట, నీరసంగా అనిపించవచ్చు. ఎనర్జీ లెవల్స్ పెంచడానికి రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. డెస్క్ జాబ్ చేసేవాళ్లు.. గంటకు ఒకసారైనా బ్రేక్ తీసుకోండి. కెఫిన్ ఎక్కువగా తీసుకుంటే.. కెఫిన్ శరీరానికి.. తాత్కాలిక శక్తిని అందించగలిగినప్పటికీ, అది ఎక్కువగా తీసుకుంటే డిపెండెన్సీకి దారి తీస్తుంది, మీ శక్తి స్థాయిలను తగ్గిస్తుంది. కాఫీ, కూల్ డ్రింక్స్ వంటి కెఫిన్ డ్రింక్స్‌ను తక్కువగా తీసుకోండి. వీటికి బదులుగా నీళ్లు, హెర్బల్ టీ, పండ్ల రసాలు తీసుకోండి. ఇవి శరీరానికి స్థిరంగా శక్తిని అందిస్తాయి. తగినంత నీరు త్రాగకపోవడం వల్ల డీహైడ్రేషన్‌కు గరువుతారు. ఇది అలసట, శక్తి స్థాయిలు పడిపోవడానికి కారణం అవుతుంది. మీరు రోజూ.. కనీసం 8 గ్లాసుల నీరు కచ్చితంగా తీసుకోవాలి. సూర్యకాంతి తగలకపోతే.. సిర్కాడియన్ రిథమ్‌కు అంతరాయం కలుగుతుంది. ఇది శరీర శక్తి స్థాయిలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. మీరు నిద్ర చక్రాన్ని మెయింటేన్ చేయడానికి.. ఉదయం, సాయంత్రం పూట కొంతసేపు ఎండలో ఉండండి. స్వీట్స్, చక్కెర ఆహారాలు ఎక్కువ తీసుకుంటే.. రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. ఇది ఎనర్జీ క్రాష్‌లకు దారితీస్తుంది. శక్తి స్థాయిలను మెయింటేన్ చేయడానికి.. సమతుల్య ఆహారం తీసుకోండి, చక్కెరను పరిమితంగా తీసుకోండి. ఒత్తిడి స్థాయిలు ఎక్కువగా ఉంటే.. శరీరంలో శక్తిని హరిస్తుంది. ఇది మీ ఆరోగ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. ఒత్తిడి స్థాయిలను తగ్గించడానికి ధ్యానం, లోతైన శ్వాస వ్యాయామాలు వంటి ప్రాక్టిస్ చేయండి.





# ఖాళీ కడుపుతో తాగితే మంచిది











షుగర్.. ఇది ఒకసారి వచ్చిందంటే పూర్తిగా నయం కాదని మనకు తెలుసు. మందులతో, జీవనశైలి మార్పులతో, సమతుల్య ఆహారం తీసుకుంటూ.. దీని కంట్రోల్‌లో ఉంచుకోవటం తప్పించి మరో మార్గం లేదు. డయాబెటిక్ పేషెంట్స్.. దీర్ఘకాలంపాటు రక్తంలో షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచుకోకపోతే చూపు పోవటం, నాడులు దెబ్బతినటం, పాదాల మీద పుండ్లు పడటం, కిడ్నీలు దెబ్బతినడం వంటి దుష్ప్రభావాలకు దారితీస్తుంది. అందుకే షుగర్ పేషెంట్స్ వారి డైట్ విషయంలో ప్రత్యేక కేర్ తీసుకోవాలని నిపుణులు అంటున్నారు. వారి డైట్‌లో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, హెల్తీ ఫ్యాట్ ఫుడ్స్ తీసుకోవాలని సూచిస్తున్నారు. డయాబెటిక్ పేషెంట్స్ ఉదయం పూట కొన్ని హెల్తీ డ్రింక్స్ తీసుకుంటే.. బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయని నిపుణులు అంటున్నారు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

నిమ్మరసం నీళ్లు.. షుగర్ పేషెంట్స్ ఉదయం పూట ఖాళీ కడుపుతో.. నిమ్మరసం నీళ్లు తాగితే ఆరోగ్యానికి మేలు జరగుతుందని నిపుణులు అంటున్నారు. ఒక గ్లాస్ గోరువెచ్చని నీళ్లలో నిమ్మరసం వేసి రోజూ తాగండి. ఇది శరీరాన్ని డిటాక్స్ చేస్తుంది, బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది. దాల్చినచెక్క ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుంది. మీరు రోజూ ఉదయం పూట దాల్చిన చెక్క టీ తీసుకుంటే.. రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి. కాకరకాయలో ఇన్సులిన్ చర్యను అనుకరించే సమ్మేళనాలు ఉన్నాయి, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. షుగర్ పేషెంట్స్ ఉదయం పూట కాకరకాయ జ్యూస్ తాగితే.. షుగర్ కంట్రోల్‌లో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. మెంతుల్లో ఫోలిక్ యాసిడ్, రైబోఫ్లావిన్, రాగి, పొటాషియం, క్యాల్షియం, ఐరన్, మాంగనీసుతో పాటు ఎ, బి6, సి, కె విటమిన్ల వంటి పోషకాలెన్నో ఉంటాయి. షుగర్ పేషెంట్స్‌లో బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచడానికి.. మెంతులు ఉపయోగపడుతున్నట్టు భారతీయ వైద్య పరిశోధన మండలి నివేదిక పేర్కొంటోంది. వీటిల్లో నీటిలో కరిగే పీచు దండిగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను, పిండి పదార్థాలను గ్రహించుకోవటాన్ని నెమ్మదింపజేస్తుంది. ఇలా రక్తంలో గ్లూకోజు నెమ్మదిగా కలిసేలా చేస్తుంది. ఫలితంగా గ్లూకోజు మోతాదులు అదుపులో ఉంటాయి. మెంతి గింజల్లో కరిగే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది, ఇది రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది. మీరు మెంతి గింజలను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం ఆ నీటిని తాగవచ్చు. ఉసిరిలో కరిగే ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది రక్తంలోని చక్కెరను నెమ్మదిగా విడుదల చేస్తుంది, దీంతో బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. ఉసిరిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడానికి, ఇమ్యూనిటీని బూస్ట్ చేయడానికి తోడ్పడుతుంది. కలబంద జ్యూస్.. షుగర్ పేషెంట్స్ ఉదయం ఖాళీ కడుపుతో కలబంద జ్యూస్ తాగితే మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. కలబందలో లెక్టిన్లు, ఆంత్రాక్వినోన్స్ ఉంటాయి. వీటిలో సహజంగా రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను తగ్గించే యాంటీ డయాబెటిక్ లక్షణాలు ఉంటాయి. రక్తంలో చక్కెర శాతాన్ని తగ్గించడమేకాక డయాబెటిస్ అదుపులో ఉంచుతుంది. తులసి ఆకుల్లో యాంటీ-డయాబెటిక్ లక్షణాలు ఉంటాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతుంది. షుగర్ పేషెంట్స్ రోజూ ఉదయం పూట.. తులసి టీ తీసుకుంటే మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

# సయాటికా నొప్పి దూరం అవుతుంది..!

శారీరక అనారోగ్యాన్నైనా, మానసిక సమస్యనైనా దూరం చేసే శక్తి యోగాకు ఉందనడం అతిశయోక్తి కాదు. అందుకే చాలామంది వారి డైలీ వర్క్‌అవుట్ రొటీన్‌లో యోగాను చేర్చుకుంటారు. యోగా మనసుకి, శరీరానికి, మెదడుకి హాయిని ఇస్తుంది. ఒక్కొక్క యోగాసనం ఒక్కో ప్రయోజనాన్ని అందిస్తుంది. వాటిలో వృక్షాసనం ఒకటి. వృక్షం అంటే చెట్టు అని అర్థం. ఈ భంగిమ చెట్టుని పోలి ఉంటుంది. అందుకే దీన్ని వృక్షాసనం అని పిలుస్తారు. వృక్షాసనం రోజూ ప్రాక్టిస్ చేస్తే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. వృక్షాసనం వేయడానికి ముందుగా.. రెండు కాళ్లూ దగ్గర పెట్టుకుని నిలబడాలి. మెల్లగా కుడికాలును పైకి లేపి కుడి పాదాన్ని ఎడమ తొడ మీద ఆనించి అరికాలితో కొద్దిగా నొక్కుతున్నట్లుగా ఉంచి ఒక్క కాలిమీద నిలబడాలి. మెల్లగా శ్వాస తీసుకుంటూ రెండు చేతులనూ భుజాల మీదుగా తల పైకి తిన్నగా తీసికెళ్లి నమస్కార ముద్రలో ఉంచాలి. చూపును ముక్కు అంచు మీద కేంద్రీకరించాలి. ఈ ఆసనంలో ఉండగలిగినంత సేపు ఉండాలి. మెల్లగా చేతులను, కాలును కిందికి దింపి రిలాక్స్ అవ్వాలి. ఇలాగే రెండో కాలితో చేయాలి. రెండు కాళ్లతో కలిపి రోజూ ఐదు నిమిషాలు చేస్తే మంచి రిజల్ట్స్ ఉంటాయి. మైదా, వరి పిండి బదులు ఈ పిండ్లు వాడితే.. ఆరోగ్యంగా ఉంటారు..! కాళ్ల కండరాలను టోన్ చేస్తుంది.. కాళ్ల కండరాలను టోన్ చేస్తుంది.. వృక్షాసనం రోజూ ప్రాక్టిస్ చేస్తే.. కాళ్ల కండరాలు టోన్ అవుతాయి.

రోజూ ఈ ఆసనం ప్రాక్టిస్ చేస్తే.. తొడల నుంచి పాదాల వరకు కండరాలు టోన్ అవ్వడం మీరే గమనిస్తారు. ఒక కాలుపై నిలబడటం వల్ల.. కండరాలు టోన్ అవుతాయి. వృక్షసనం శరీర ఫ్లెక్సిబిలిటీని కూడా మెరుగు పరుస్తుంది. పిరుదుల్లోని కండరాలు దృఢంగా, ఫ్లెక్సిబుల్‌గా మారతాయి. జుంబా డాన్స్ చేస్తూ.. హ్యాపీగా, సులభంగా బరువు తగ్గేయండి..! ఈ ఆసనం రోజూ ప్రాక్టిస్ చేస్తే.. శరీరం, మనస్సును బ్యాలెన్స్ చేస్తుంది. ఇది బ్యాలెన్సింగ్ ఆసనం కనుక మనల్ని మనం నియంత్రించు కోగలుగుతాం. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. పని మీద ధ్యాస నిలిపి అనుకున్నది సాధించ గలుగుతారు. ఈ ఆసనం రోజూ చేస్తే.. మన శరీరం చాలా ప్రశాంతంగా, మరింత స్థిరంగా మారుతున్నట్లు మీరు భావిస్తారు. కటి ఎముకలను బలపరుస్తుంది.. ఈ ఆసనంలో శరీర బరువు అంతా ఒక కాలుపై ఉంటుంది. ఇది మీ కటి, తుంటి ఎముకలను బలపరుస్తుంది. తుంటి ప్రాంత ఫ్లెక్సిబిలిటీని మెరుగుపరుస్తుంది.

వృక్షాసనం గర్భాశయం, అండాశయ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. వృక్షాసనం వల్ల వెన్నెముక బలపడుతుంది. ఛాతీ విశాలం అవుతుంది. భుజాల సత్తువ పెరుగుతుంది. కటి వలయం ఎముకలు ఓపెన్ అవుతాయి. పిక్కల కండరాలు దృఢమవుతాయి.

సయాటికా నుంచి ఉపశమనం ఇస్తుంది..
సయాటికా నుంచి ఉపశమనం ఇస్తుంది..
వృక్షాసనం రోజూ ప్రాక్టిస్ చేస్తే.. సయాటికా నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. సరైన భంగిమలో కూర్చోకపోవడం, జీవనశైలి సమస్యలు, స్లిప్డ్ డిస్క్‌లు వంటి కారణాల వల్ల సయాటికా నొప్పి వస్తుంది. వృక్షాసనం రోజూ వేస్తే.. శరీర భంగిమ మెరుగుపడుతుంది. ఇది సయాటికా నొప్పిని తగ్గిస్తుంది.
వృక్షాసనం రోజూ ప్రాక్టిస్ చేస్తే.. ఏకాగ్రత పెరుగుతుంది. ఇది మీ శరీరాన్ని, మనస్సను బ్యాలెన్స్ చేస్తుంది. ఈ ఆసనం రోజూ ప్రాక్టిస్ చేస్తే.. ఏకాగ్రత పెరుగుతుంది. ఏకాగ్రతలో ఇబ్బందిగా ఉన్న అటెన్షన్ డెఫిసిట్ హైపర్యాక్టివిటీ డిజార్డర్ ఉన్న వ్యక్తులలో ఏకాగ్రతను పెంపొందించడానికి వృక్షాసన ప్రయోజనకరంగా ఉంటుందని ఓ అధ్యయనం స్పష్టం చేసింది. వృక్షాసనం అనేక ప్రయోజనాలు అందిస్తున్నప్పటికీ కొన్ని సమస్యలు ఉన్న వాళ్ళు దీన్ని వేయకపోవడమే మంచిది. హైపర్‌టెన్షన్, మైగ్రేన్, నిద్రలేమి, తలనొప్పి, కాళ్లు, చేతులు, వీపుపై గాయాలు ఉన్న వ్యక్తులు నిపుణులను సంప్రదించి ఈ ఆసనం వేయాలి.

## ఇప్పుడు 1 షేరుకు 1 షేరు ఉచితం..

ఫైనాన్స్ సెక్టార్ కి చెందిన స్మాల్ క్యాప్ కేటగిరి స్టాక్ అయిన క్యాపిటల్ ట్రేడ్ లింక్స్ లిమిటెడ్ కి చెందిన బోర్డు అఫ్ డైరెక్టర్స్ తమ షేర్ హెూల్డర్స్ కి 1:1 రేషియోలో



బోనస్ షేర్ల జారీకి ఆమోదం తెలుపడం జరిగింది.

స్మాల్ క్యాప్ కేటగిరి ఫైనాన్స్ సెక్టార్ కంపెనీ క్యాపిటల్ ట్రేడ్ లింక్స్ లిమిటెడ్ తమ షేర్ హెూల్డర్లకి ఆఫర్ ప్రకటించింది. ఇటీవలే సమావేశమైన కంపెనీ బోర్డు అఫ్ డైరెక్టర్లు బోనస్ షేర్ల జారీ చేసేందుకు ఆమోదం తెలుపారు. ఒక షేరు కలిగి ఉన్న వారికి మరో షేరు ఉచితంగా అందిస్తామని తెలిపారు. మరోవైపు ఈ కంపెనీ స్టాక్ గత ఐదేళ్లలోనే హైరిటర్న్లు అందించింది. ఏకంగా 1000 శాతానికిపైగా పెరిగింది. ఒక్కసారి లక్ష రూపాయలు పెట్టిన వారికి ఏకంగా రూ.10 లక్షలకుపైగా అందించింది.

కంపెనీ ఎక్స్చేంజ్ ఫైలింగ్ ప్రకారం 1:1 రేషియోలో బోనస్ షేర్లు అందించేందుకు కంపెనీ బోర్డు సిఫార్స్ చేసింది. దీని అర్థం రికార్డు తేదీ నాటికి రూ. 1 ఫేస్ వ్యాల్యూ గల ఒక ఈక్విటీ షేరు తమ డీమ్యాట్ ఖాతాలో కలిగి ఉన్నవారికి రూ. 1 ఫేస్ వ్యాల్యూ గల మరో ఈక్విటీ షేరును బోనస్ రూపంలో ఉచితంగా జారీ చేయనున్నారు. ఇక ఈ బోనస్ షేర్ల జారీకి అర్హులైన షేర్ హెూల్డర్లను నిర్ణయించేందుకు అవసరమైన రికార్డు తేదీని త్వరలోనే ప్రకటిస్తామని కంపెనీ తమ ఎక్స్చేంజ్ ఫైలింగ్ తెలిపింది. స్టాక్ మార్కెట్ చివరి ట్రేడింగ్ సెషన్‌లో క్యాపిటల్ ట్రేడ్ లింక్స్ షేరు ధర 1.98 శాతం లాభంతో రూ. 40.64 వద్ద స్థిరపడింది. ఈ షేరు 52 వారాల గరిష్ఠ ధర రూ. 65.65 వద్ద ఉండగా.. కనిష్ఠ ధర రూ. 32.51 వద్ద ఉంది. గత వారం రోజుల్లో ఈ షేరు 9 శాతం నష్టపోయింది. గత నెల రోజుల్లో ఈ షేరు 15 శాతం నష్టపోయింది. గత ఆరు నెలల్లో 6 శాతం నష్టపోయింది. గత ఏడాది కాలంలో ఈ షేరు 15 శాతం నష్టాన్ని మిగిల్చిం ది. అయితే గత ఐదేళ్లలో 1061 శాతం లాభా న్ని తమ వాటాదారులకు అందించింది. దీంతో లక్ష రూపాయల పెట్టుబడి రూ.11.61 లక్షలకు పైగా అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 261.64 కోట్లుగా ఉంది.

## నెల జీతం ఫ్రీగా పొందొచ్చు.. ఫిబ్రవరి 15 వరకే గడువు!

ఉద్యోగులకు ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఈపీఎఫ్ఓ మరోసారి అవకాశం కల్పించింది. ఈఎల్ఐ స్కీమ్ ద్వారా నెల జీతం ఉచితంగా పొందవచ్చు. ఇందుకు యూఏఎన్ యాక్టివేషన్ గడువును మరోసారి పొడిగించింది. ఫిబ్రవరి 15వ తేదీ వరకే అవకాశం ఉంటుంది. మరి వెంటనే మీ యూఏఎన్ యాక్టివేట్ చేసుకోండి. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ మరోసారి కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తోన్న ప్రోత్సాహకాలను అర్హులైన వారికి చేర్చేందుకు మరోసారి అవకాశం కల్పించింది. యూఏఎన్ యాక్టివేషన్, బ్యాంక్ ఖాతాతో ఆధార్ లింక్ సంబంధించిన గడువును మరోసారి పొడిగించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి కేంద్ర ప్రభుత్వం ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ (%జూ×%) ద్వారా కల్పిస్తోన్న ప్రోత్సాహల కోసం సదరు అర్హులైన ఉద్యోగులు తమ యూఏఎన్ యాక్టివ్‌లో ఉంచుకోవాలని కోరింది. యూఏఎన్ యాక్టివేషన్ కోసం మరో అవకాశం ఇచ్చింది. యూఏఎన్ యాక్టివేషన్ గడువును ఫిబ్రవరి 15, 2025 వరకు పొడిగించింది. యూఏఎన్ యాక్టివేషన్, బ్యాంక్ అకౌంట్ ఆధార్ సీడింగ్ గడువు ఇప్పుడు ఫిబ్రవరి 15 వరకు ఉంటుంది. ఆలోపు యాక్టివేట్ చేసుకున్న వారికి ఈపీఎఫ్ఓ ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ ద్వారా ఆర్థిక సాయం లభిస్తుంది. ఈ స్కీమ్ ద్వారా కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి ఒక నెల జీతం ప్రోత్సాహకంగా అందిస్తోంది. ఈ మేరకు గడువు పొడిగిస్తున్నట్లు ఫిబ్రవరి 2, 2025 రోజునే కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన మంత్రిత్వ శాఖ ఓ సర్క్యులర్ జారీ చేసింది. కంపెనీల యాజమాన్యాలు ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరింది. అర్హులైన వారికి ఈఎల్ఐ బెనిఫిట్స్ లభించేలా యూఏఎన్ యాక్టివేట్ చేసేందుకు కృషి




చేయాలని కోరింది.

ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకాన్ని బడ్జెట్ 2024లోనే ప్రకటించింది కేంద్ర ప్రభుత్వం. ఇందులో రెండు కేటగిరీలో ఉంటుంది. స్కీమ్ ఏ ద్వారా కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి ఒక నెల శాలరీ ఆర్థిక సాయం అందిస్తారు. స్కీమ్ బీ ద్వారా తయారీ రంగంలోని కంపెనీలు కొత్తగా ఉద్యోగాలు కల్పిస్తే వాటికి ప్రోత్సాహకాలు ఇస్తారు. స్కీమ్ సీ ద్వారా అదనపు ఉద్యోగాలు కల్పించిన కంపెనీలకు ప్రోత్సాహకాలు కల్పిస్తారు.

అవర్ సర్వీసెస్ సెలెక్ట్ చేయాలి. ఆ తర్వాత ఫర్ ఎంప్లాయీస్ ఆప్షన్ ఎంచుకోవాలి. తర్వాత మెంబర్ యూఏఎన్ లేదా ఆన్‌లైన్ సర్వీసెస్ పై క్లిక్ చేయాలి. కొత్త పేజీ వస్తుంది. అందులోని ఇంపార్టెంట్ లింక్స్‌లో యాక్టివేట్ యువర్ యూఏఎన్ పై క్లిక్ చేయాలి. మీ యూఏఎన్, పేరు, పుట్టిన తేదీ, మొబైల్ నంబర్ వంటి వివరాలు ఎంటర్ చేసి క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి గెట్ ఆథరైజేషన్ పిన్ పై క్లిక్ చేయాలి. మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కి ఓటీపీ వస్తుంది. ఓటీపీ ఎంటర్ చేయాలి. ఐ అగ్రీపై క్లిక్ చేసి వాలిడేట్ ఓటీపీ అండ్ యాక్టివేట్ యూఏఎన్ పై క్లిక్ చేస్తే సరిపోతుంది.



## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్.. ఎయిర్‌టెల్‌లకు లబ్ధి..

గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బ్లూచిప్ కంపెనీల్లో టాప్ ఆరు సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,18,151.75 కోట్లు పెరిగింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ భారీగా పుంజుకోగా, టీసీఎస్, ఎస్బీఐ నష్టాలతో ముగిశాయి.




గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్‌లో బ్లూచిప్ కంపెనీల్లో ఆరు కార్పొరేట్ సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,18,151.75 కోట్లు పెరిగింది. వాటిల్లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ భారీగా లబ్ధి పొందాయి. గత వారం బీఎస్ఈ బెంచ్‌మార్క్ సెన్సెక్స్ 354.23 పాయింట్లు (0.45శాతం), ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 77.8 పాయింట్లు (0.33 శాతం పెరిగాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ భారీగా లబ్ధి పొందాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), ఐటీసీ నష్టాలతో ముగిశాయి. టీసీఎస్, ఎస్బీఐ, హెచ్‌యూఎల్, ఐటీసీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1.15 లక్షల కోట్లు కోల్పోయాయి.

హెచ్‌డీఎఫ్సీ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 32,639.98 కోట్ల వృద్ధితో రూ.13,25,090.58 కోట్లకు చేరుకుంది. భారతీ ఎయిర్‌టెల్ ఎం-క్యాప్ రూ.31,003.44 కోట్లు పుంజుకుని రూ.9,56,205.34 కోట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్ ఎం-క్యాప్ రూ.29,032.08 కోట్లు పెరిగి రూ.5,24,312.82 కోట్ల వద్ద ముగిసింది.

ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.21,114.32 కోట్ల వృద్ధితో రూ.7,90,074.08 కోట్ల వద్ద స్థిర పడింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎం-క్యాప్ రూ.2,977.12 కోట్లు పెరిగి రూ.17,14,348.66 కోట్ల వద్ద నిలిచింది. ఐసీఐసీఐ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.1,384.81 కోట్లు పుంజుకుని రూ.8,87,632.56 కోట్ల వద్ద ముగిసింది.

ఐటీసీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.39,474.45 కోట్ల పతనంతో రూ.5,39,129.60 కోట్లతో సరిపెట్టు కుంది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఎం-క్యాప్ రూ.33,704.89 కోట్లు నష్టపోయి రూ.5,55,361.14 కోట్లకు పరిమితమైంది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) ఎం-క్యాప్ రూ.25,926.02 కోట్లు కోల్పోయి రూ.6,57,789.12 కోట్ల వద్ద నిలిచింది. టీసీఎస్ ఎం-క్యాప్ రూ.16,064.31 కోట్లు నష్టపోయి రూ.14,57,854.09 కోట్ల వద్ద ముగిసింది.

గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ-30లో టాప్-10 సంస్థల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ మొదటి స్థానంలో నిలిచింది. తర్వాతి స్థానాల్లో టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), ఐటీసీ, బజాజ్ ఫైనాన్స్ నిలిచాయి.

## ఖాతాల్లో దొంగసొమ్ము మార్పిడి ఇకపై కష్టమే

కృత్రిమ మేధ (ఏఐ)ని ఉత్పత్తి, టెక్నాలజీ రంగాల్లోనే కాకుండా బ్యాంకింగ్ కార్యకలాపాల్లోనూ విస్తృతంగా అమలు చేసేందుకు అడుగులు పడుతున్నాయి. దీనికి తాజా ఉదాహరణే 'మ్యూల్‌హంటర్.ఏఐ' అనే టెక్నాలజీ సాధనం. మనీ మ్యూల్ ఖాతాలను పసిగట్టడం, ఆ ఖాతాల్లోని సొమ్మును జప్తు చేయడం ప్రధాన లక్ష్యంగా దీన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఆవిష్కరిం చింది. ఈ ప్రాజెక్టులో కెనరా బ్యాంకు, బెంగళూరులోని రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌బీఐహెచ్) క్రియాశీలక పాత్ర పోషించాయి. దీనికి సంబంధించిన ప్రయోగాత్మక ప్రాజెక్టును కెనరా బ్యాంకులో నిర్వహించా రు. మెరుగైన ఫలితాలు రావడంతో, దీన్ని ఇప్పుడు దాదాపు అన్ని బ్యాంకులు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాయి. ఇప్పటి వరకు దాదాపు 5 లక్షలకు పైగా మనీ మ్యూల్ ఖాతాలను గుర్తించి, వాటిల్లో లావా దేవీలను నిలిపివేశారు. ఎస్‌బీఐ, పంజాబ్ నేషనల్ బ్యాంకు, కెనరా బ్యాంకు, ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకుల్లో ఈ తరహా ఖాతాలను అధికంగా గుర్తించారు. ఈ ఖాతాల్లోని రూ.116 కోట్ల సొమ్మును 'ఫ్రీజ్' చేసినట్లు తెలిపారు. 'మ్యూల్‌హంటర్' తో తక్కువ సమయంలోనే మంచి ఫలితాలు కనిపిస్తున్నాయని వివరించారు. దొంగతనాలు, మోసాలు చేసి సంపాదించిన సొమ్మును (క్రైమ్ మనీ), వేరొకరి బ్యాంకు ఖాతాల ద్వారా అధికారిక సొమ్ముగా మార్చేందుకు ప్రయత్నించడాన్నే 'మనీ మ్యూల్'గా వ్యవహరిస్తున్నారు. ఎంతోకొంత నగదు తీసుకుని, తమ బ్యాంక్ ఖాతా నిర్వహించేందుకు అపరిచిత వ్యక్తులకు అనుమతి ఇచ్చేవారినే మ్యూల్‌గా పేర్కొంటున్నారు. తమ వలకు చిక్కే ఇలాంటి బ్యాంకు ఖాతాదార్ల కోసం నేరగాళ్లు ప్రయత్నాలు చేస్తుంటారు. ఎంతో కొంత సొమ్ము వస్తుందనే ఆశతో, బ్యాంకింగ్ కార్యకలాపాలపై అవగాహన లేని వ్యక్తులు, తమ బ్యాంకు ఖాతా వివరాలను ఈ నేరగాళ్లకు అప్పగిస్తారు. ఈ ఖాతాల్లో ఇష్టారాజ్యంగా లావాదేవీలు నిర్వహించి, ఆ తర్వాత అడ్రసు లేకుండా పోవడం నేరస్తుల నైజం. తదుపరి పోలీసుల దర్యాప్తులో సదరు బ్యాంకు ఖాతాదార్లే, తమ ఖాతాల్లో జరిగిన లావాదేవీలకు సమాధానం చెప్పుకోవాల్సి వస్తుంది. ఇటువంటి ఖాతాలను గుర్తించడం, అందులోని సొమ్మును జప్తు చేయడం ప్రధాన లక్ష్యంగా 'మ్యూల్‌హం టర్.ఏఐ' ని రూపొందించారు. దీని కోసం కృత్రిమ మేధ, మెషీన్ లెర్నింగ్, క్లౌడ్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. ఈ ఏఐ సాధనం, ప్రత్యేక ఆల్గోరిథమ్ ఉపయోగించి బ్యాంకు ఖాతాలను జల్లెడ పడుతుంది. ఆయా ఖాతాల్లోని లావాదేవీలను విశ్లేషిస్తుంది. అనుమానా స్పద లావాదేవీలు కనిపించిన వెంటనే, ఆ ఖాతాకు 'రెడ్ ఫ్లాగ్' సూచిస్తుంది. ఖాతా 'సీజ్' అవుతుంది. తదుపరి నేరగాళ్లతో పాటు సంబంధిత ఖాతాదార్లకూ ఇబ్బందులు తప్పవు. ఈ కృత్రిమ మేధను అన్ని బ్యాంకుల్లో వినియోగి ంచాలని ఆర్‌బీఐ ఇటీవల సూచించింది. ఆ మేరకు బ్యాంకులు అప్రమత్తం అయ్యాయి. అందువల్ల ముందు బ్యాంకు ఖాతాల ద్వారా 'క్రైమ్ మనీ' ని తరలించడం, వివిధ బ్యాంకులకు బదిలీ చేయడం, దాన్ని అధికారిక సొమ్ముగా మార్చడం కుదరకపోవచ్చు. దీంతోనే ఆగకుండా కృత్రిమ మేధ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇతర అవసరాలకు సైతం వినియోగించడానికి ఆర్‌బీఐ, బ్యాంకులు సన్నాహాలు చేస్తున్నాయి. సైబర్ నేరగాళ్ల వలకు బ్యాంకు ఖాతాదార్లు చిక్కి నష్టపోకుండా నివారించడానికి ఫ్రీ-ఏఐ (ఫ్రేమ్‌వర్క్ ఫర్ రెస్పాన్సిబుల్ అండ్ ఎథికల్ ఎనేబుల్‌మెంట్ ఆఫ్ ఏఐ) అనే కొత్త ప్రాజెక్టును చేపట్టింది. దీని కోసం ప్రత్యేకంగా ఒక బృందాన్ని ఏర్పాటు చేయడానికి ఆర్‌బీఐ చర్యలు తీసుకుంటోంది.

## ముస్లింల అడ్డాలో ఆప్‌ను దెబ్బకొట్టి బీజేపీ గెలుపు

ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీని మజ్లిస్ పార్టీ దెబ్బకొట్టింది. ముస్లింల అడ్డాలో ఓట్లు చీల్చడంతో అక్కడ బీజేపీ విజయం సాధించింది. ఢిల్లీ ఎన్నికల్లో రెండు స్థానాల్లో పోటీ చేసిన మజ్లిస్.. ఏం ప్రభావం చూపకపోయినా ఓట్ల శాతాన్ని మాత్రం చీల్చింది. ముస్తాఫాబాద్, ఓక్లా నియోజకవర్గాల్లో ఎంఐఎం అభ్యర్థులు పోటీ చేయగా.. ఆ స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. ఇందులో మరీ ముఖ్యంగా ముస్లిం ఓటర్లు బాగా ఉండే ముస్తాఫాబాద్ స్థానంలో ఓట్లు చీలిపోవడంతో కాషాయపార్టీ గెలుపొందింది. దేశంలోని వివిధ ఎన్నికల్లో ఆల్ ఇండియా మజ్లిస్ ఎ ఇత్తెహాదుల్ ముస్లిమీన్-ఏఐఎంఐఎం పోటీ చేసిన ప్రాంతాల్లో బీజేపీ గెలుస్తుంది అనే వాదన ఉంది.



ఇప్పుడు ఇదే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి రుజువు అయింది. ఢిల్లీ ఎన్నికల్లో ముస్తాఫాబాద్, ఓక్లా నియోజకవర్గాల్లో ఎంఐఎం పార్టీ తమ అభ్యర్థులను రంగంలోకి దింపింది. అయితే ఈ రెండు చోట్లా ఆ పార్టీ ఓటమి పాలైంది. అయితే కీలకంగా ఉన్న ముస్తాఫాబాద్ స్థానంలో ఆ పార్టీ ఆప్‌కు పడే ఓట్లను చీల్చిందని.. ఫలితంగా ఆ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి విజయం సాధించారనే వాదన బలంగా తెరపైకి వచ్చింది. అయితే ముస్తాఫాబాద్ నియోజకవర్గంలో ఎంఐఎం పార్టీ తరఫున తాహిర్ హుస్సేన్ పోటీ చేశారు. అయితే 2020 ఢిల్లీ అల్లర్ల కేసులో నిందితుడిగా తాహిర్ హుస్సేన్ ఉన్నారు. ఈ కేసులో జైలుకు వెళ్లిన ఆయన.. ఎన్నికల వేళ.. బెయిల్‌పై బయటికి వచ్చి ప్రచారం చేశారు. ఈ నియోజకవర్గంలో ముస్తఫాబాద్ బీజేపీ అభ్యర్థి మోహన్ సింగ్ బిస్త్ ఘన విజయం సాధించారు. ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి ఆదిల్ అహ్మద్ ఖాన్‌పై 17,578 ఓట్ల తేడాతో మోహన్ సింగ్ బిస్త్ గెలిచారు. ఇక మూడో స్థానంలో నిలిచిన తాహిర్ హుస్సేన్‌కు 33,474 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. ఇక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అలీ మెహందీకి కేవలం 11,763 ఓట్లు మాత్రమే పడ్డాయి.

ఓట్ల శాతం పరంగా చూస్తే బీజేపీ అభ్యర్థి మోహన్ సింగ్ బిస్త్‌కు 42.36 శాతం.. ఆప్ అభ్యర్థి ఆదిల్ అహ్మద్ ఖాన్‌కు 33.62 శాతం.. ఎంఐఎం అభ్యర్థి తాహిర్ హుస్సేన్‌కు 16.64 శాతం వచ్చాయి. అయితే ఈ ఎన్నికల్లో తాహిర్ హుస్సేనే గెలవకపోయినప్పటికీ ఆయనకు మంచి ఓట్లే పడ్డాయి. ఈ నియోజకవర్గంలో ఆప్‌కు పడే ముస్లిం ఓట్లు కాస్తా.. ఎంఐఎం అభ్యర్థికి పడటంతో ఈ స్థానంలో బీజేపీ అభ్యర్థి మోహన్ సింగ్ బిస్త్ గెలిచారనే వాదనలు వినిపిస్తున్నాయి.

ఢిల్లీ అల్లర్ల కేసులో నిందితుడిగా ఉన్న తాహిర్ హుస్సేన్ బెయిల్‌పై బయటికి వచ్చి ముస్తాఫాబాద్ ఎన్నికల్లో ముమ్మరంగా ప్రచారం చేశారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కూడా ఈ ఎన్నికల్లో తాహిర్ హుస్సేన్ కోసం ప్రచారం చేశారు. ఇక ముస్తాఫాబాద్‌లో 2.6 లక్షల మంది ఓటర్లు ఉండగా.. అందులో 40 శాతం ముస్లింలు, 60 శాతం హిందువులు ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఎంఐఎం తరఫున తాహిర్ హుస్సేన్ బరిలోకి దిగడంతో ముస్లిం ఓట్లను చీల్చి బీజేపీకి లబ్ధి చేకూర్చారని కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు ఎన్నికల ప్రచారంలోనే ఆరోపించాయి. 2020 ఫిబ్రవరి 23వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ఈశాన్య ఢిల్లీలో అల్లర్లు చెలరేగాయి. ఈ అల్లర్లలో మొత్తం 53 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. వారిలో 40 మంది ముస్లింలు ఉండగా..

మరో 13 మంది హిందువులు ఉన్నట్లు ఢిల్లీ పోలీసులు వెల్లడించారు. ఆ సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున కౌన్సిలర్‌గా ఉన్న తాహిర్ హుస్సేన్‌పై.. అల్లర్లలో అతని పేరు తెరపైకి రావడంతో ఆప్ ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఇక ఐబీ ఉద్యోగి అంకిత్ శర్మ హత్యతో పాటు పలు కేసులు కూడా తాహిర్ హుస్సేన్‌పై నమోదయ్యాయి. ఎన్నికల అఫిడవిట్ ప్రకారం తాహిర్ హుస్సేన్‌పై 10 ఎఫ్ఐఆర్లు, ఒక ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసు ఉన్నాయి. అతడికి సుమారు రూ.42 లక్షల చరాస్తులు. ఆయన భార్య పేరుతో రూ.43 లక్షల విలువైన చరాస్తులు ఉన్నాయి. స్థిరాస్తుల విషయానికొస్తే ఆయనకు రూ.8.85 కోట్లు.. ఆయన భార్యకు రూ.9 కోట్లకు పైగా ఆస్తులు ఉన్నాయి.

## యూఎస్ఎయిడ్‌పై ట్రంప్‌నకు ఎదురుదెబ్బ

సహాయ సంస్థ 'యూఎస్ఎయిడ్'ను నిర్వీర్యం చేసేందుకు అధ్యక్షుడు ట్రంప్, ఆయన స్నేహితుడు ఎలాన్ మస్క్‌లు చేపట్టిన చర్యలకు బ్రేక్ పడింది. ఈ సంస్థలో పనిచేస్తున్న వేలమంది సిబ్బందిని ఉద్యోగం నుంచి తొలగించే ప్రణాళికలను తాత్కాలికంగా నిలిపివేయాలని ఫెడరల్ న్యాయమూర్తి ఒకరు ఆదేశించారు.



సహాయ సంస్థ యూఎస్ఎయిడ్'ను నిర్వీర్యం చేసేందుకు అధ్యక్షుడు ట్రంప్, ఆయన స్నేహితుడు ఎలాన్ మస్క్‌లు చేపట్టిన చర్యలకు బ్రేక్ పడింది. ఈ సంస్థలో పనిచేస్తున్న వేలమంది సిబ్బందిని ఉద్యోగం నుంచి తొలగించే ప్రణాళికలను తాత్కాలికంగా నిలిపివేయాలని ఫెడరల్ న్యాయమూర్తి ఒకరు ఆదేశించారు. విదేశాల్లో పనిచేస్తున్న యూఎస్ఎయిడ్ సంస్థ సిబ్బంది, వారి కుటుంబాలను ప్రభుత్వ ఖర్చుతో అమెరికాకు తీసుకువచ్చేందుకు 30 రోజుల పరిపాలనా పరమైన సెలవులో ఉంచడానికి సంబంధించిన ఆదేశాలనూ అడ్డుకునేందుకు యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి కార్ల్ నికోల్స్ అంగీకరించారు. అధ్యక్షుడి ఆదేశాలు అమెరికా సిబ్బంది, వారి భార్యాపిల్లలను అనవసరమైన ప్రమాదంలో పడేస్తాయని, ఆర్థికంగా నష్టం చేకూరుస్తాయని ఈ సందర్భంగా న్యాయమూర్తి పేర్కొన్నారు. మాజీ అధ్యక్షుడు బైడెన్ ప్రభుత్వ రహస్య సమాచారాన్ని పొందే వీలును ట్రంప్ రద్దు చేశారు. బైడెన్ రహస్య సమాచారం తెలుసుకోవాల్సిన అవసరం లేదని, ఆయనకు రోజువారీ ప్రాతిపదికన సమాచారం నివేదించే సదుపాయాన్ని రద్దు చేస్తున్నామని ప్రకటించారు. "2021లో బైడెన్ అప్పటికి దేశ మాజీ అధ్యక్షుడినైన నాకు జాతీయ భద్రత గురించి సమాచారం అందించకుండా దేశ గూఢచార విభాగానికి ఆదేశాలు జారీ చేశారు. నేను అదే సంప్రదాయాన్ని అనుసరిస్తున్నా" అని ట్రంప్ 'ఎక్స్'లో పేర్కొన్నారు.

## ఢిల్లీ సీఎం పదవికి ఆతిశీ రాజీనామా..

ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు పంపించారు. ఢిల్లీలో ఇప్పటివరకు అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ ఈ ఎన్నికల్లో ఓడిపోయి.. బీజేపీ గెలిచింది. ఈ నేపథ్యంలోనే బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు వీలుగా ఆతిశీ రాజీనామా చేశారు. మరోవైపు..



ఆప్ అగ్రనేతల్లో కేజ్రీవాల్, మనీష్ సిసోడియా ఓడిపోయినా.. ఆతిశీ మాత్రం తన నియోజకవర్గం లో విజయం సాధించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. మొత్తం 70 స్థానాలు ఉన్న ఢిల్లీ అసెంబ్లీలో ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు శనివారం వెల్లడయ్యాయి. ఈ ఫలితాల్లో అధికార ఆప్ కేవలం 22 స్థానాలకే పరిమితం కాగా.. ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ 48 స్థానాల్లో గెలిచి.. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ గద్దపై కాషాయ జెండాను ఎగురవేసింది. ఈ నేపథ్యంలోనే ఢిల్లీలో అధికార మార్పు జరగనుంది. ఇందుకోసం ఇప్పటివరకు ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్న ఆతిశీ.. ఆదివారం రాజీనామా చేశారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనాకు తన రాజీనామా లేఖను.. ఆతిశీ సమర్పించారు.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సహా అగ్రనేతలు ఓటమి పాలయ్యారు. ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్, సౌరభ్ భరద్వాజ్ ఘోర ఓటమిని చవిచూశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ మాత్రం కల్కాజీ నియోజకవర్గం నుంచి స్వల్ప తేడాతో గెలుపొందారు. ఒకానొక దశలో వెనుకంజలో ఉన్న ఆతిశీ.. చివర్లో పుంజుకుని బీజేపీ అభ్యర్థి రమేష్ బిధూరిపై 3521 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. అయితే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత మాట్లాడిన ఆతిశీ.. ఈ ఎన్నికల్లో ఓటమి ఆప్‌కు పెద్ద ఎదురుదెబ్బ అని పేర్కొన్నారు. ఇక తనపై నమ్మకం ఉంచి.. తనను గెలిపించినందుకు తన నియోజకవర్గం కల్కాజీ ఓటర్లకు ఆతిశీ ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ చేస్తున్న అక్రమాలు, అవినీతికి వ్యతిరేకంగా తమ పార్టీ పోరాటం కొనసాగిస్తూనే ఉంటుందని ఆతిశీ స్పష్టం చేశారు.

## బస్సును ఢీకొట్టిన ట్రక్కు.. మంటలు చెలరేగి 41 మంది సజీవ దహనం

మెక్సికో దేశంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. అతి వేగంగా వచ్చిన ఓ ట్రక్కు.. బస్సును ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా మంట లు చెలరేగి.. బస్సు తగలబడిపోయింది. ఈ ఘటనతో ఆ బస్సులోని 41 మంది కాలిబూడి దయ్యారు. వెంటనే సమాచారం అందుకున్న అధికారులు, రెస్క్యూ సిబ్బంది.. సంఘటనా స్థలానికి చేరుకుని.. సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలు కాలిపోవ డంతో వాటిని గుర్తించడం కష్టంగా మారింది. మెక్సికోలో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వెళ్తున్న ఓ బస్సును.. ట్రక్కు ఢీకొట్టడంతో ప్రమాదం చోటు చేసుకుంది. ట్రక్కు ఢీకొట్టడంతో బస్సులో మంటలు అంటు కున్నాయి. చూస్తుండగానే క్షణాల్లో మంటలు బస్సు మొత్తం వ్యాపించాయి. దీంతో ఆ బస్సులో ఉన్న ప్రయాణికులు బయటకు రావడ ం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలోనే వారికి మంటలు అంటుకోవడంతో ఏకంగా 41 మంది ప్రయాణికులు ఆ బస్సులోనే మంటలు అంటుకుని.. సజీవ దహనం అయ్యారు. మరికొందరు గాయాలతో బయటపడి ప్రాణాలు దక్కించుకున్నా రు. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 48 ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో ట్రక్కు డ్రైవర్ కూడా ప్రాణాలు కోల్పో యినట్లు అధికారులు వెల్లడిం చారు. దక్షిణ మెక్సికోలోని కాన్కున్ నుంచి టబాస్కోకు బస్సు వెళ్తుండగా.. ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మొత్తం బస్సులో 48 మంది ప్రయాణికులు ప్రయాణిస్తుండగా.. అందులో 38 మంది ప్రయాణికులు, ఇద్దరు డ్రైవర్లు ప్రాణాలు కోల్పోయారు. ఇక ఈ ప్రమాదానికి కారణం అయిన ట్రక్కు డ్రైవర్ కూడా ఈ ప్రమాదంలో చనిపోయినట్లు అధికారులు గుర్తించారు. ట్రక్కు ఢీకొన్న వెంటనే బస్సులో మంటలు చెలరేగడంతో ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుందని ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. ఇప్పటివరకు దాదాపు



అన్ని మృతదేహాలను వెలికితీశామని చెప్పిన అధికారు లు.. మరికొన్ని అందులోనే ఉండిపోయినట్లు వెల్లడించారు. ప్రమాదం ధాటికి బస్సు పూర్తిగా దగ్ధమైనట్లు అధికారులు చెప్పారు. ప్రమాదంలో మరణించిన వారి వివరాలను సేకరించి.. వారి కుటుంబ సభ్యులకు అప్పగించనున్నట్లు అధికారులు తెలిపారు. సంఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని.. ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. అయితే మృతదేహాలు మంటల్లో పూర్తిగా కాలిపోవడంతో.. వారిని గుర్తించడం కష్టంగా మారిందని చెబుతున్నారు. ఈ ఘోర ప్రమాదం పై టబాస్కో రాష్ట్రంలోని కోమల్‌కాల్కో నగర మేయర్ ఓవిడియో పెరాల్టా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాన్కున్ నుంచి టబాస్కోకు వెళ్లే బస్సు ప్రమా దానికి గురి కావడం పట్ల తీవ్రం గా చింతి స్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుం బాలకు సంతాపం తెలియజేశారు. మృతుల కుటుం బాలకు అన్ని విధాలుగా ఆదుకుంటా మని హామీ ఇచ్చారు. ఇక గాయపడిన వారిని హుటాహుటిన సమీపంలో ఉన్న ఆస్పత్రికి తర లించి అత్యవసర చికిత్స అందిస్తున్నట్లు వెల్లడిం చారు. ఈ బస్సు ప్రమాద ఘటనపై సదరు బస్సు ఏజెన్సీ స్పందించింది. ప్రమాద సమ యంలో బస్సు పరిమిత వేగంలోనే ప్రయాణి స్తోందని.. ప్రమాదానికి గల కారణం ఏంటి అనే దానిపై ఆరా తీస్తున్నామని వివరించింది. ఈ కేసు దర్యాప్తులో అధికారులకు పూర్తిగా సహకరిస్తామని బస్సు కంపెనీ స్పష్టం చేసింది.

## పేద మహిళకు స్వయంగా ఆపరేషన్..!



చాలామంది ఎమ్మెల్యేలు రాజకీయ నాయకులే కాదు.. అటు వృత్తిపరంగా రకరకాల రంగాలకు చెందినవారు కూడా. అందులోనూ కొంత మంది డాక్టర్ వృత్తి నుంచి వచ్చిన వారు కూడా ఉంటారు. అలాంటి డాక్టర్లు ఎమ్మెల్యేలుగా తెలంగాణలో చాలా మందే ఉన్నారు. కాగా.. వాళ్లు ఫక్తు రాజకీయాలే కాకుండా.. అప్పుడప్పుడు తమ వృత్తి ద్వారా కూడా ప్రజాసేవ చేసుకుంటూ.. జనాల చేత నీరాజనాలు అందుకుంటూ ఉంటారు. ఆ కోవకే చెందుతారు అచ్చంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ. వృత్తిపరంగా డాక్టర్ అయిన వంశీకృష్ణ.. మరోసారి వైద్యునిగా మారారు. ఒంటిపై ఆప్రాన్ వేసుకుని.. చేతిలో కత్తెర పట్టుకుని స్వయంగా ఓ అరుదైన ఆపరేషన్ చేసి.. ఓ పేద మహిళకు ప్రాణదానం చేశారు.

అయితే.. చారకొండ మండలానికి చెందిన గోరేటి లక్ష్మమ్మ.. గత కొంతకాలంగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతోంది. ఆస్పత్రిలో చూపించుకోగా.. కడుపులో కణతి ఉందని, ఆపరేషన్ చేసి తీసేయ్యాలని సూచించారు. అందుకు బాగానే ఖర్చవుతుందని చెప్పటంతో.. నిరుపేద అయిన లక్ష్మమ్మ ప్రైవేటు హాస్పిటల్‌లో ఆపరేషన్ చే చేయించుకోలేకపోయింది. అటు రాజకీయ మార్గంలోనే కాకుండా తన వృత్తిపరంగానూ ప్రజలకు సేవ చేసే ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.. తన ఆధ్వర్యంలో అచ్చంపేట ఏరియా ఆస్పత్రిలో రెండోసారి నిర్వహించిన సర్జికల్ క్యాంపు గురించి తెలుసుకున్న లక్ష్మమ్మ అక్కడికి వచ్చింది. తన అనారోగ్య పరిస్థితిని ఎమ్మెల్యేకు విన్నవించింది. మహిళ ఆర్థిక, ఆరోగ్య పరిస్థితులను అర్థం చేసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.. ఏరియా ఆస్పత్రి వైద్యులతో కలిసి మంగళవారం (ఫిబ్రవరి 11వ తేదీన) లక్ష్మమ్మకు ఆపరేషన్ చేసి కడుపులో ఉన్న కణితిని తొలగించారు. ప్రస్తుతం లక్ష్మమ్మ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

ప్రైవేటు ఆస్పత్రికి వెళితే ఈ అరుదైన ఆపరేషన్‌కు లక్షలు ఖర్చయ్యేవని.. కానీ ఎమ్మెల్యే వంశీకృష్ణ పైసా ఖర్చు లేకుండా స్వయంగా శస్త్రచికిత్స చేసి కణితిని తొలిగించారని తెలిపిన లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు.. ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే చేసిన ఈ ఆపరేషన్ గురించి తెలిసి.. నియోజకవర్గ ప్రజల నుంచి ఎమ్మెల్యేను కొనియాడుతున్నారు. అటు సోషల్ మీడియాలోనూ ఎమ్మెల్యేపై నెటిజన్ల నుంచి ప్రశంసల వర్షం కురుస్తోంది. ఇదిలా ఉంటే.. సీబీఎం ట్రస్ట్ ఛైర్ పర్సన్ డాక్టర్ అనురాధ ఆధ్వర్యంలో అచ్చంపేట ఏరియా ఆస్పత్రిలో రోగులు కూర్చునేందుకు కుర్చీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో 'నోటా'..

తెలంగాణలో మరికొన్ని రోజుల్లో స్థానిక సంస్థలు ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో.. రాష్ట్ర ఎన్నికల సంఘం సరికొత్త విధానం తీసుకొచ్చేందుకు సిద్ధమవుతోంది. ఈ మేరకు.. రాష్ట్రంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో భేటీ అయ్యింది. ఎన్నికల్లో నోటాను ఓ కల్పిత అభ్యర్థిగా పరిగణించాలా వద్దా అనే అంశాన్ని రాజకీయ పార్టీలతో చర్చించింది. ఈమేరకు కొన్ని ప్రతిపాదనలు తెలపగా.. రాజకీయ పార్టీల నుంచి భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. మరి ఎవరెవరూ ఏమన్నారో చూడండి.

తెలంగాణలో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఈ మేరకు ఎన్నికల సంస్థ ఇప్పటి నుంచి గ్రౌండ్ వర్క్ మొదలుపెట్టేసింది. ఇందులో భాగంగానే.. రాష్ట్రంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో కీలక విషయంపై చర్చించింది. ట్రయల్ ప్రాతిపదికన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నోటాను కూడా ఒక కల్పిత అభ్యర్థిగా పెట్టాలా వద్దా అనే అంశంపై రాజకీయ పార్టీల అభిప్రాయం తీసుకుంది. రాజకీయ పార్టీల ముందు రాష్ట్ర ఎన్నికల కమిషన్ కొన్ని ప్రతిపాదనలు పెట్టగా.. ఈ అంశంపై పార్టీల నుంచి మిశ్రమ స్పందన వచ్చింది. ఈ పద్దతిని అధికార కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించగా.. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ మాత్రం స్వాగతించింది. బీజేపీ మాత్రం రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఆ అధికారం లేదని.. రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాలని సూచించింది. ఇక.. సీపీఎం కూడా నోటా ఉండాలని చెప్పింది కానీ.. అభ్యర్థిగా మాత్రం గుర్తించొద్దని స్పష్టం చేసింది.

నోటాపై ఎన్నికల సంఘం ప్రతిపాదనలు

ఎన్నికల ఫలితాలను ప్రకటించేటప్పుడు నోటాను ఒక "కల్పిత ఎన్నికల అభ్యర్థి"గా పరిగణిస్తారు. ఈ క్రమంలో పోటీ చేస్తున్న అభ్యర్థి.. నోటా (కల్పిత ఎన్నికల అభ్యర్థి) తో అత్యధిక సంఖ్యలో సమాన ఓట్లను పొందినట్లయితే.. పోటీ చేస్తున్న అభ్యర్థినే ఎన్నికైనట్టు ప్రకటిస్తారు. ఒకవేళ.. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ వ్యక్తిగతంగా నోటా (కల్పిత ఎన్నికల అభ్యర్థి) కంటే తక్కువ ఓట్లు పొందితే మాత్రం.. పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో ఏ ఒక్కరూ ఎన్నికైనట్టు ప్రకటించరు. అలాంటి సందర్భంలో.. ఆ స్థానానికి తిరిగి ఎన్నిక నిర్వహిస్తారు. అందులోనూ.. నోటా కంటే తక్కువ ఓట్లు పొందిన పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ తిరిగి ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హులు కారు. ఆ ఎన్నికల్లోనూ.. నోటాకు మళ్లీ అత్యధిక ఓట్లు వస్తే.. ఆ తర్వాత మరోసారి ఎన్నికలు నిర్వహించబడవు. రెండోసారి నిర్వహించిన ఎన్నికల్లో నోటాను మినహాయించి.. పోటీ చేసిన అభ్యర్థుల్లో ఎవరికి ఎక్కువ ఓట్లు వస్తాయో వారినే ఎన్నికైనట్టుగా ప్రకటిస్తారు.


నోటాపై రాజకీయ పార్టీల అభిప్రాయాలు

అయితే.. ఎన్నికల సంఘం పెట్టిన ఈ ప్రతిపాదనలుపై రాజకీయ పార్టీలు భిన్న అభిప్రాయాలను వెలిబుచ్చాయి. నోటాను కల్పిత అభ్యర్థిగా పరిగణించడాన్ని అధికార కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది. ఒకవేళ నోటాకు ఎక్కువ ఓట్లు వచ్చి ఎన్నికలు మళ్లీ నిర్వహించాల్సి వస్తే.. అటు ప్రభుత్వానికి, ఇటు అభ్యర్థులకు ఖర్చు పెరిగిపోతుందని.. హస్తం పార్టీ నేతలు చెప్పుకొచ్చారు. మొత్తానికి నోటాకు హస్తం పార్టీ 'నో' చెప్పింది.

ఇక.. నోటాను కల్పిత అభ్యర్థిగా పరిగణించడాన్ని ప్రతిపక్ష బీఆర్ఎస్ మాత్రం పూర్తిగా స్వాగతించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవానికి బెదిరింపులు, బలప్రదర్శన చేసే అవకాశం ఉందని గులాబీ పార్టీ పేర్కొంది. ఈ క్రమంలో.. నోటా ఉండాలని అభిప్రాయపడుతూ.. ఎన్నికల సంఘం ప్రతిపాదనలకు కారు పార్టీ 'ఎస్' చెప్పింది. ఇదిలా ఉంటే.. సుప్రీంకోర్టులో కేసు ఉందని గుర్తుచేసిన బీజేపీ.. తమ అభిప్రాయం ఇప్పుడే చెప్పలేమని తెలిపారు. అయినప్పటికీ.. ఈ విషయంపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి నిర్ణయం తీసుకునే అవకాశం లేదని.. పంచాయతీ ఎన్నికలు ఎలా నిర్వహించాలనే నిర్ణయం ప్రభుత్వమే తీసుకోవాలని కమలం పార్టీ స్పష్టం చేసింది. మరోవైపు.. నోటాతో ఎన్నిక ఉండాలని సుప్రీంకోర్టు ఇప్పటికే చెప్పిందని గుర్తు చేసిన సీపీఎం.. నోట ఉండాలని అయితే అభ్యర్థి కంటే నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే మాత్రం మళ్లీ ఎన్నికలు నిర్వహించటం కరెక్ట్ కాదని అభిప్రాయపడింది. కాగా.. ఈ అంశంపై తమ అభిప్రాయాన్ని రెండు రోజుల్లో చెప్తామని తెలంగాణ తెలుగుదేశం పార్టీ చెప్పగా.. బరిలో ఒక్క అభ్యర్థి ఉన్నా సరే.. నోటా ఉండాలని జనసేన పార్టీ తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చింది.

# ఆ విషయంలో రేవంత్ సర్కార్ వైఫల్యం చెందింది..

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశిర రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో రానున్న ఎన్నికలపై మాట్లాడిన కూనంనేని.. కాంగ్రెస్ పార్టీని కలుపుకుని పోతామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా.. రేవంత్ రెడ్డి సర్కారుపై కూడా కూనంనేని సాంబశివరావు కీలక వ్యాఖ్యలు చేయటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. కమ్యూనిస్టు పార్టీల కలయికతోనే అధికారంలోకి వచ్చిందన్న విషయాన్ని కాంగ్రెస్ మర్చిపోతుందని కూనంనేని సున్నితంగా చురకలంటించారు.





కాంగ్రెస్ పార్టీపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు షాకింగ్ కామెంట్స్ చేశారు. తెలంగాణలో రానున్న ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ గురించి మాట్లాడుతూ.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బలంగా ఉన్న చోట పోటీ చేస్తామని.. మిగతా చోట్ల కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీతో కలుపుకుపోతామని కూనంనేని సాంబశివరావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కలిసి వస్తే ముందుకు వెళ్తామన్నారు. ఇక పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇస్తున్నామని.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీల అభ్యర్థుల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలనే దానిపై చర్చిస్తున్నట్టు తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన చేయడాన్ని తాను స్వాగతిస్తున్నామని తెలిపిన కూనంనేని.. రాష్ట్ర ప్రభుత్వం మొండి పోకడకు వెళ్లకుండా ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులను ఎన్ కౌంటర్ పేరుతో అత్యంత దారుణంగా చంపేస్తున్నారని.. దీనిపై న్యాయ విచారణ జరిపించాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు.

ఈ క్రమంలోనే.. కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టులను కలుపుకోవడంలో వైఫల్యం చెందిందని కూనంనేని చెప్పుకొచ్చారు. సమన్వయం చేసుకోవడంలో ఫెయిలైందని సాంబశివరావు అభిప్రాయపడ్డారు. కమ్యూనిస్టు పార్టీల కలయికతోనే విజయం సాధించిందన్న విషయాన్ని హస్తం పార్టీ మర్చిపోతుందంటూ సున్నితంగానే చురకలంటించారు. దేశవ్యాప్తంగా అనేక పరిణామాలు చూస్తున్నారు కానీ.. కలుపుకోవడం తెలియడం లేదన్నారు.

కులగణన సర్వే రిపోర్టును రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంగా ప్రకటించిందని.. అందుకు సంతోషం వ్యక్తం చేశారు కూనంనేని. అయితే.. అందులో బీసీలు తగ్గారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని.. గ్రామ సభల్లో ఈ అంశంపై చర్చ పెట్టాలన్నారు. ఎస్సీ కులగణనలో చిన్న చిన్న లోపాలున్నాయని తెలిపిన కూనంనేని.. వాటిని రీ వెరిఫై చేయాలన్నారు. ఆర్టీసీ కార్మికులు సమ్మె దిశగా ఆలోచనలు చేస్తున్నారని.. వాళ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బలం ఉన్నచోట పోటీ చేస్తామన్న కూనంనేని.. కుదిరిన చోట కాంగ్రెస్ పార్టీతో కలుపుకుపోతామని స్పష్టం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇస్తున్నామని తెలిపుతున్నామని తెలిపారు. టీచర్ ఎమ్మెల్సీలకు ఇంకా చర్చలు సాగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చేసినవి చెప్పుకోవడం చేత కావడం లేదని కూనంనేని చెప్పుకొచ్చారు. రూ.22 వేల కోట్ల రుణమాఫీ చేసినా కూడా చెప్పుకోవడం లేదన్నారు. అయితే.. 2 లక్షల మేర రుణమాఫీ విషయంలో ప్రభుత్వం కొంత వైఫల్యం చెందిందని కూనంనేని అభిప్రాయపడ్డారు.

కొన్ని అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మంచి చేస్తుందని తెలిపారు. అన్నదాతల అకౌంట్లలో రైతు భరోసా కూడా వేస్తున్నారని చెప్పుకొచ్చారు. మోడల్ విలేజీల్లో ఇల్లు కూడా కట్టిస్తున్నారని.. కానీ చేసినవి చెప్పుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అయింది. ప్రభుత్వంలో ఎవ్వరు ఫోన్ కాల్స్ అటెండ్ చెయ్యడం లేదని.. ప్రభుత్వం దీన్ని గమనించాలంటటూ కూనంనేని సాంబశివ రావు షాకింగ్ కామెంట్స్ చేశారు.

మరోవైపు.. మావోయిస్టులను అంతం చేసేందుకు మార్చి నెలలో ముహూర్తం పెట్టారన్న విషయాన్ని గుర్తు చేసిన కూనంనేని.. ముహూర్తాలు ఎవరు పెడతారు.. ఎందుకు పెడుతారంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాజ్యాంగాన్ని కాలరాసే విధంగా మావోయిస్టులను మట్టుపెట్టడానికి ముహూర్తాలు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. సంఘవిద్రోహులేమో అసెంబ్లీలో, పార్లమెంట్లో ఉంటారు.. ప్రజలకోసం పనిచేసే మావోయిస్టులను చంపేస్తారా అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. అమిత్ షా హత్యలు చేస్తున్నట్టేనని.. అతనిపై విచారణ చేయాలని కూనంనేని సాంబశివ రావు పేర్కొన్నారు.

## 16 నుంచి మరోసారి కులగణన సర్వే..



తెలంగాణలో మరోసారి కులగణన సర్వే నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయించింది. తెలంగాణ సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే పేరుతో రేవంత్ రెడ్డి సర్కార్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కులగణన సర్వేలో చాలా మంది పాల్గొనకపోవటంతో.. వారికి మరో అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం కులగణన సర్వే. అయితే.. తెలంగాణ సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే పేరుతో నిర్వహించిన ఈ సర్వేలో.. వివిధ కారణాల వల్ల రాష్ట్రంలోని 3.1 శాతం మంది పాల్గొనలేదని ప్రభుత్వం చెప్తోంది. మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లాంటి ప్రముఖులు కూడా సర్వేలో పాల్గొనలేదని చెప్తున్న ప్రభుత్వం.. మరో కీలక ప్రకటన చేసింది. తొలిసారి నిర్వహించిన సర్వేలో పాల్గొనని వారికోసం రాష్ట్రంలో మరోసారి కులగణన సర్వే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. సర్వేలో పాల్గొనని వారి కోసం.. ఫిబ్రవరి 16 నుంచి 18వ తేదీ మధ్య మరోసారి కులగణన సర్వే నిర్వహించనున్నట్టు భట్టి ప్రకటించారు. రిపోర్టులోని గణంకాలపై పలు అనుమానాలు వ్యక్తమవుతుండగా.. చాలా మంది ఈ సర్వేలో పాల్గొనలేదని చెప్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో అసలు సర్వే జరగనే లేదని చెప్తున్నారు. మరోవైపు.. మరోసారి సర్వే చేపడితే.. తాము పాల్గొంటామని ప్రభుత్వానికి పలు విజ్ఞప్తులు వస్తున్న నేపథ్యంలో.. మరోసారి కులగణన సర్వే నిర్వహిస్తున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి ప్రకటించారు.

ఈ మేరకు మీడియా సమావేశంలో మాట్లాడిన భట్టి విక్రమార్క కీలక విషయాలు వెల్లడించారు. తెలంగాణలో మరోసారి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే చేపట్టనున్నట్టు స్పష్టం చేశారు. తొలిసారి చేపట్టిన కులగణన సర్వేలో ఎవరైతే పాల్గొనలేదో వారికి మరోసారి అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 16 నుంచి 18వ తేదీ మధ్య మరోసారి కులగణన సర్వే నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సర్వేలో పాల్గొనే వారు టోల్ ఫ్రీ, మండల కేంద్రాలు, ఆన్‌లైన్ ద్వారా సర్వేలో పాల్గొనవచ్చని భట్టి విక్రమార్క వివరించారు. కేసీఆర్, కేటీఆర్ లాంటి వాళ్లకు మరో అవకాశం ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. రాష్ట్ర జనాభాలో వీళ్లు కూడా చేరాలని విజ్ఞప్తి చేస్తున్నామని భట్టి తెలిపారు. మార్చి మొదటి వారంలో కేబినెట్ ఆమోదం తెలుపుతామన్న భట్టి.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పుకొచ్చారు. రాబోయే అసెంబ్లీలో బిల్లు పెట్టి.. చట్టం చేస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. అసెంబ్లీలో బిల్లుకు ఆమోదం తెలిపి.. ఆ తర్వాత కేంద్రానికి పంపుతామని భట్టి చెప్పుకొచ్చారు. త్వరలోనే.. తెలంగాణ నుంచి బృందంగా వెళ్లి ప్రధాన మంత్రి, కేంద్ర మంత్రులు, పార్లమెంట్ పెద్దలను కలుస్తామన్నారు. కేంద్రం వద్దకు వెళ్లినప్పుడు తమతో కలిసివచ్చే రాజకీయ పార్టీలను తీసుకెళ్తామన్నారు. దశాబ్దాల బీసీ కల త్వరలోనే నెరవేర్చబోతున్నామని భట్టి చెప్పుకొచ్చారు. ఓబీసీల లక్ష్యాలను సాధించడానికి సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

బీసీ రిజర్వేషన్లు ప్రకటన తర్వాతే పంచాయతీ ఎన్నికలు ఉంటాయని భట్టి స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లు కల్పించడానికి కేంద్రం చట్టబద్ధత కల్పిస్తుందని ఆశిస్తున్నామని ఆకాంక్షించారు. ఈ విషయంలో అన్ని పార్టీల ఎంపీలను కలుపుకోని వెళ్తామని భట్టి విక్రమార్క తెలిపారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టు ప్రయాణికులకు గుడ్‌న్యూస్..





రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు వెళ్లే ప్రయాణికులకు గుడ్‌న్యూస్. హైదరాబాద్ నుంచి మరిన్ని పుష్పక్ బస్సులు అందుబాటులోకి వచ్చాయి. సికింద్రాబాద్ జేబీఎస్ నుంచి ఈ బస్సులు నడవనున్నాయి. మొత్తం ఆరు బస్సులను నడుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. బస్సు టైమింగ్ వివరాలు వెల్లడించారు.

శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు వెళ్లే ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ గుడ్‌న్యూస్ చెప్పింది. మరిన్ని పుష్పక్ సర్వీసులను నడపనున్నట్లు గ్రేటర్ ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. ఇప్పటికే కొన్ని బస్సులు సర్వీసులందిస్తుండగా.. నేటి నుంచి మరో 6 సర్వీసులు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ బస్సులు సికింద్రాబాద్ జేబీఎస్ నుంచి రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు మీదుగా రాకపోకలు సాగిస్తాయని తెలిపారు. మొత్తం ఆ బస్సులు 24 ట్రిప్పులు నడుపుతున్నట్లు వెల్లడించారు.

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, రాణిగంజ్, సెక్రటేరియట్, రవీంద్రభారతి, హజ్‌హౌజ్, నాంపల్లి, గాంధీభవన్, ఎంజే మార్కెట్, అఫ్జల్‌గంజ్, బహదూర్‌పుర, ఆరాంఘర్ మీదుగా శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు రాకపోకలు సాగిస్తాయని తెలిపారు. సికింద్రాబాద్ నుంచి మధ్యాహ్నం 12.55 గంటలకు మొదటి బస్సు, రాత్రి 11.55 గంటలకు చివరి బస్సు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎయిర్‌పోర్టు నుంచి మధ్యాహ్నం 12.50 గంటలకు మొదటి బస్సు, రాత్రి 11.50 గంటలకు చివరి బస్సు బయల్దేరుతుందని అన్నారు. ప్రయాణికులు ఈ విషయాలను గమనించాలన్నారు. కాగా, పుష్పక్ బస్సుల నడుపుతుండటంతో ప్రయాణికులకు టెన్షన్ తీరనుంది. ప్రస్తుతం పలువురు ఎక్కువ డబ్బులు చెల్లించి క్యాబ్‌లు బుక్ చేసుకొని వెళ్తుండగా.. ఇప్పుడు ఆ తిప్పలు తప్పనున్నాయి.

అధికారుల తనిఖీలతో నిలిచిన బస్సులుఇక హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో రవాణాశాఖ అధికారుల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలకు భయపడి ఏపీ నుంచి హైదరాబాద్ వచ్చే కొన్ని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను డ్రైవర్లు వనస్థలిపురంలోనే నిలిపివేశారు. రవాణాశాఖ అధికారుల తనిఖీలు పూర్తయ్యే వరకు బస్సులను సిటీలోకి తీసుకెళ్లబోమని డ్రైవర్లు ప్రయాణికులకు తెగేసి చెప్పారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆయా ట్రావెల్స్ కాల్ సెంటర్లకి కాల్ చేసి మాట్లాడితే వారు నిర్లక్ష్యపు సమాధానాలు చెబుతున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరైనా పత్రాలు లేకుండా రోడ్లపై బస్సులు ఎలా నడుపుతున్నారని డ్రైవర్లను నిలదీశారు. బస్సుల్లో వృద్ధులు, చంటి పిల్లలు ఉన్నారని.. తాము వెళ్లాల్సిన చోటుకు తీసుకెళ్లకుండా ఇక్కడే గంటలకొద్ది నిలిపేయటం ఏంటని మండిపడ్డారు. డ్రైవర్, కాల్ సెంటర్ల నుంచి సరైన స్పందన రాకపోవటంతో కొందరు క్యాబ్‌లు బుక్ చేసుకొని వెళ్లిపోయారు.

## జీహెచ్‌ఎంసీ ఎన్నికలకు కూడా బీఆర్ఎస్ దూరమా..?



తెలంగాణ రాజకీయాలు రోజు రోజుకు ఊహించని మలుపులు తిరుగుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ సాధిస్తామని రంగంలోకి దిగిన బీఆర్ఎస్ పార్టీ.. అనూహ్యంగా ఓటమి పాలైంది. ఏమాత్రం అంచనాలు లేకుండా కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆ తర్వాత వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అదే జోరు కంటిన్యూ చేయగా.. బీఆర్ఎస్ పార్టీ కనీసం ఒక్క సీటు కూడా గెలవకుండా ఘోరాతి ఘోరమైన పరాజయాన్ని మూటగట్టుకుంది. కాగా.. ఇప్పుడు పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతుండగా.. వాటికి దూరంగా ఉంటోంది. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల మీద ప్రత్యేక దృష్టి పెట్టిన బీఆర్ఎస్.. మరి త్వరలో జరగనున్న జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లోనూ పోటీ చేస్తుందా లేదా అన్నది ఆసక్తిరంగా మారింది. ఈ అంశంపై మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈనెల 25న జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల నేపథ్యంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఈరోజు (ఫిబ్రవరి 12న) ఉదయం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ కార్పొరేటర్ల సమావేశం జరిగింది. సమావేశం అనంతరం తలసాని శ్రీనివాస్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. ఈ నెల 17లోపు జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలపై నిర్ణయం తీసుకుంటామని తలసాని స్పష్టం చేశారు. పోటీ చేయాలా, వద్దా అప్పుడు చెబుతామని తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. త్వరలోనే.. గులాబీ బాస్ కేసీఆర్‌తో బీఆర్ఎస్ కార్పొరేటర్లు సమావేశమవుతారని తెలిపారు. త్వరలో మాజీ సీఎం కేసీఆర్‌తో కార్పొరేటర్లు సమావేశం అవుతారు. రాష్ట్రంలో బీసీ మూమెంట్ చాలా ఎక్కువగా ఉందని తలసాని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన లెక్కల ప్రకారం బీసీ జనాభా చాలా తక్కువగా ఉందని.. ఒరిజినల్ బీసీలు 57 శాతం కంటే ఎక్కువగా ఉన్నారని.. కానీ ప్రభుత్వం మాత్రం బీసీ జనాభాను తగ్గించి చూపించిందన్నారు. జనాభా తక్కువ చూపించడం ద్వారా బడ్జెట్ కేటాయింపులు కూడా తక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు. బీసీలకు సీట్లు కూడా తక్కువగా వస్తాయన్నారు. రీసర్వే చేస్తే కేసీఆర్, కేటీఆర్ కూడా పాల్గొంటారని తలసాని ఆసక్తికర కామెంట్లు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రమంతా ఎలాంటి ఫలితం వచ్చినా.. హైదరాబాద్‌లో మాత్రం బీఆర్ఎస్ తన హవా గట్టిగానే చూపించింది. కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు రాకపోగా.. మొత్తం సీట్లు గులాబీ పార్టీనే కైవసం చేసుకుంది. అయితే.. తర్వాత చోటుచేసుకున్న పరిణామాలతో కొందరు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు.. గులాబీ కండువా తీసేసి హస్తంతో దోస్తీ కట్టారు. అందులో.. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవటంతో.. హైదరాబాద్‌లో కూడా బీఆర్ఎస్ బలం తగ్గినట్టయింది. ఈ క్రమంలో జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో గులాబీ పార్టీ పోటీ చేస్తుందా లేదా అన్నది ఆసక్తికర చర్చ నడుస్తోంది.

## ఈసారి వాళ్లందరి ఖాతాల్లో డబ్బులు జమ..

తెలంగాణ రైతులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ వినిపించింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్నదాతలకు రైతుభరోసా పేరుతో పెట్టుబడి సాయం అందిస్తోంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. జనవరి 26వ తేదీన పథకాన్ని ప్రారంభించిన సర్కార్.. ఎకరం, రెండెకరాలు ఇలా వరుసగా సాగు భూమి ఉన్న రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేస్తోంది. ఈ క్రమంలోనే.. తాజాగా మూడెకరాలున్న రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయాన్ని జమ చేసింది ప్రభుత్వం.

తెలంగాణ రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ మరో భారీ శుభవార్త వినిపించింది. జనవరి 26వ తేదీ నుంచి రైతు భరోసా పథకం కింద అన్నదాతలకు పెట్టుబడి సాయం అందిస్తోన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. తొలుదు పైలెట్ ప్రాజెక్టు కింద జనవరి 27న 563 గ్రామాల్లోని రైతుల ఖాతాల్లో ఎకరానికి రూ.6 వేల చొప్పున పెట్టుబడి సాయం జమ చేయగా.. ఆ తర్వాత ఒక్క ఎకరా ఉన్న రైతులకు, రెండు ఎకరాలున్న అన్నదాల అకౌంట్లలో డబ్బు జమ చేసింది. కాగా.. ఇప్పుడు మూడు ఎకరాలు సాగు చేస్తున్న రైతులకు రైతు భరోసా డబ్బులు జమ చేసినట్టు వ్యవసాయ శాఖ ప్రకటించింది.

కాగా.. రైతు భరోసా పథకం కింద అన్నదాతలకు పెట్టుబడి సాయం అందించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్.. రూ.2223.46 కోట్లు విడుదల చేసిన విషయం తెలిసిందే. కాగా.. సాగు చేస్తున్న భూమిని (ఎకరాల్లో) బట్టి వరుసగా పెట్టుబడి సాయం అందిస్తోంది ప్రభుత్వం. మార్చిలోపు ఈ ప్రక్రియ పూర్తి చేయనున్నట్టు ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేశారు.

అయితే.. రైతు భరోసా పథకం ప్రారంభించిన వెంటనే జనవరి 27వ తేదీన 563 గ్రామాల్లోని 4,41,911 రైతులకు సంబంధించి 9,48,332.35 ఎకరాలకు పెట్టుబడి సాయం కింద రూ.5,68,99,97,265 నిధులు విడుదల చేసింది ప్రబుత్వం. అనంతరం.. ఫిబ్రవరి 5వ తేదీ నుంచి ఎకరం సాగు భూమి ఉన్న 17,03,419 మంది రైతులకు చెందిన 9,29,234.20 ఎకరాలకు రూ.5,57,54,07,019 నిధులు విడుదల చేసింది సర్కార్.

ఇక ఫిబ్రవరి 10వ తేదీన రెండెకరాల సాగు భూమి ఉన్న 8,65,999 మంది రైతులకు చెందిన 11,79,247.17 ఎకరాలకు గానూ రూ.7,07,54, 84,664 జమ చేసింది రేవంత్ రెడ్డి సర్కార్. కాగా.. మొన్నటి వరకు మొత్తంగా 30,11,329 రైతులకు చెందిన 30,56,814.32 ఎకరాలకు రూ.1834,08,88,948 పెట్టుబడి సాయాన్ని లబ్దిదారుల ఖాతాల్లో జమచేసినట్లు ప్రభుత్వం పేర్కొంది. తాజాగా.. మూడు ఎకరాల సాగు భూమి ఉన్న రైతులకు కూడా పెట్టుబడి సాయాన్ని అన్నదాతల ఖాతాల్లో జమ చేసినట్టు పేర్కొనటంతో.. రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# మనవడు కావాలి...

ఇళ్లంతా అమ్మాయిలతో నిండి పోవడంతో లేడీస్ హాస్టల్‌లో ఉన్నట్లుందని మెగాస్టార్ చిరంజీవి సరదాగా వ్యాఖ్యలు చేశారు. రాజా గౌతమ్, బ్రహ్మానందం ముఖ్య పాత్రల్లో నటించిన 'బ్రహ్మ ఆనందం' సినిమా ఫిబ్రవరి 14న థియేటర్స్‌లో విడుదల కాబోతుంది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా.. సోమవారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్‌ని ఏర్పాటు చేయగా.. ఈ ఈవెంట్‌కి ముఖ్యఅతిథిగా హాజరైన మెగాస్టార్ చిరంజీవి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఆయన స్పీచ్‌లో పొలిటికల్ ఎంట్రీపై క్లారిటీ ఇస్తూ.. రాజకీయాల్లోకి రానని తేల్చేసిన విషయం తెలిసిందే.

మెగాస్టార్ చిరంజీవి తన మనసులోని కోరికను బయట పెట్టారు. తన ఇద్దరు కూతుర్లకు ఇద్దరు చొప్పున నలుగురు కుమార్తెలు, తనయుడు రామ్ చరణ్‌కి ఒక్కగానొక్క కూతురు క్లింకార. దాంతో చిరంజీవి ఫ్యామిలీలో మొత్తం అమ్మాయిలే ఉన్నారు. రామ్ చరణ్ తర్వాత కొణిదెల వారసత్వంను, చిరంజీవి లెగస్సీని కొనసాగించే వారసుడు ప్రస్తుతానికి లేడు. మెగా ఫ్యాన్స్ అదే విషయమై ఆవేదన వ్యక్తం చేస్తూ ఉంటారు. కానీ ఇప్పటి వరకు చిరంజీవి లేదా రామ్ చరణ్ ఎప్పుడూ తమ ఫ్యామిలీలో వారసుడు లేడు అనే మాటలు మాట్లాడలేదు. కానీ మొదటి సారి మెగాస్టార్ చిరంజీవి తనకు మనవడు ఉంటే బాగుండు అన్నారు. ఇంట్లో మొత్తం అమ్మాయిలే ఉన్నారు, ఒక అబ్బాయి కావాలని కోరుకుంటున్నట్లు చిరంజీవి మనసులో మాట బయట పెట్టారు.

చిరంజీవి మాత్రమే కాకుండా మెగా ఫ్యాన్స్‌కి అదే కోరిక. స్టార్ హీరోల్లో దాదాపు అందరికీ వారసులు ఉన్నారు. రామ్ చరణ్‌కి మాత్రమే వారసుడు లేక పోవడంతో ఆయన వారసుడు ఎప్పుడు వస్తాడా అని మెగా ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. క్లింకార చిన్న పాపే కనుక చరణ్, ఉపాసన దంపతులు తదుపరి సంతానంకి కాస్త గ్యాప్ తీసుకునే అవకాశాలు ఉన్నాయి. చిరంజీవికి సైతం మనవడు కావాలని కోరిక బలంగా ఉంది కనుక ఫ్యాన్స్ సైతం అదే కోరికను వ్యక్తం చేస్తున్నారు.





# ఏం జరుగుతోంది

మెగా - అల్లు కుటుంబాల మధ్య దూరం పెరుగుతోందని చాలా కాలంగా వార్తలు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల వేళ రెండు ఫ్యామిలీల మధ్య విభేదాలు బయటపడ్డాయి. అప్పటి నుంచి అభిమానులు రెండు వర్గాలుగా విడిపోయి, సోషల్ మీడియాలో ఫ్యాన్ వార్స్ చేసుకుంటున్నారు. అల్లు అర్జున్ అరెస్ట్ అయినప్పుడు పవన్ కళ్యాణ్, రామ్ చరణ్ పరామర్శించకపోవడంపై అనేక కథనాలు వచ్చాయి. అయినప్పటికీ ఏదొక సందర్భంలో ఇరు వర్గాల కుటుంబ సభ్యులు కలుస్తుండటంతో, వివాదాలు సమిసిపోయాయని అందరూ అనుకున్నారు. అయితే ఇప్పుడు చెర్రీ ఇన్స్టాగ్రామ్ లో బన్నీని అన్ ఫాలో చేయడంతో మరోసారి మెగా-అల్లు క్యాంప్ లో ఏం జరుగుతోందనే చర్చలు మొదలయ్యాయి. నిన్న మొన్నటి వరకూ రామ్ చరణ్ తన ఇన్స్టాగ్రామ్ లో అల్లు అర్జున్ ని ఫాలో అవుతూ వచ్చారు. అయితే ఉన్నట్టుండి చెర్రీ తాజాగా బన్నీని అన్‌ఫాలో చేశారు. ఇప్పుడు సోషల్ మీడియాలో ఇదే హాట్ టాపిక్ గా మారింది. అయితే అల్లు అర్జున్ ను చరణ్ అన్‌ఫాలో చేసినప్పటికీ, ఆయన తమ్ముడు అల్లు శిరీష్ ని మాత్రం ఫాలో అవుతుండటం గమనార్హం. మరోవైపు మెగా కోడలు ఉపాసన కొణిదెల తన ఇన్స్టాలో బన్నీని ఫాలో అవుతోంది. దీంతో చెర్రీ - బన్నీ మధ్యే ఏదో సమస్య ఉండి ఉండొచ్చని నెటిజన్లు అభిప్రాయ పడుతున్నారు. అల్లు అర్జున్ పై చరణ్ కు అంత కోపం ఎందుకు? ఇద్దరి మధ్య ఎక్కడ తేడా వచ్చింది? అసలేం జరుగుతోంది? అనే డిస్కషన్ జరుగుతోంది.

రీసెంట్ గా 'గేమ్ ఛేంజర్' సినిమా ఫ్లాప్ అనే అర్థం వచ్చేలా అల్లు అరవింద్ సైగ చేయడంపై మెగా అభిమానులు విమర్శలు చేసారు. అంతకముందు ఓ ఇంటర్వ్యూలో 'చిరుత' సినిమా యావరేజ్ గా ఆడిందని.. తన మేనల్లుడి మీద ప్రేమతో 'మగధీర' సినిమాపై భారీ బడ్జెట్ ఖర్చు చేసినట్లుగా చెప్పడంపైనా ట్రోల్ చేసారు. దీంతో అల్లు అరవింద్ తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. చరణ్ తనకు కొడుకులాంటోడని అన్నారు. చరణ్ నాకు ఏకైక మేనల్లుడు, నేను అతడికి ఏకైక మేనమామను. ఎమోషనల్‌గా చెబుతున్నా.. దయచేసి మమ్మల్ని వదిలేయండి. చరణ్ తో నాకు మంచి రిలేషన్ షిప్ ఉంది. ఏదో పొరపాటున నేను అలా సైగ చేశాను. అలా చేసి ఉండకూడదు" అన్నారు. ఎన్నికల టైంలో అల్లు అర్జున్ నేరుగా నంద్యాల వెళ్లి తన స్నేహితుడైన వైసీపీ అభ్యర్థి శిల్పా రవికి మద్దతు ప్రకటించారు. అప్పుడే మెగా బ్రదర్ నాగబాబు పరోక్షంగా బన్నీని ఉద్దేశిస్తూ ఓ ట్వీట్ పెట్టారు. ఆ తర్వాత సాయి ధరమ్ తేజ్ సోషల్ మీడియాలో అల్లు అర్జున్ ని అన్ ఫాలో చేసారు. ఇప్పుడు రామ్ చరణ్ కూడా బన్నీని అన్ ఫాలో చేసినట్లు తెలుస్తోంది. పొరపాటున ఇలా జరిగిందా? లేదా కావాలనే అన్ ఫాలో చేసారా? అని అందరూ ఆలోచిస్తున్నారు.

# రాజకీయాల్లోకి రావడం కరెక్ట్ కాదు



మెగా ఫ్యామిలీ సినిమాల్లోనే కాదు, రాజకీయాల్లోనూ భాగమైందనే సంగతి తెలిసిందే. మెగాస్టార్ చిరంజీవి గతంలో ప్రజారాజ్యం అనే పొలిటికల్ పార్టీ పెట్టి, ఆ తర్వాత దాన్ని కాంగ్రెస్ లో విలీనం చేసారు. కొన్నాళ్లపాటు కేంద్ర మంత్రిగా పని చేసారు. అప్పట్లో యువరాజ్యం అధ్యక్షుడిగా ఉన్న పవన్ కల్యాణ్.. అనంతరం జనసేన పార్టీ స్థాపించి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన్ను అనుసరిస్తూ పాలిటిక్స్ లోకి వచ్చే అవకాశం ఉందా? అంటే.. ప్రస్తుతానికైతే లేదని అంటున్నాడు సుప్రీం హీరో సాయి ధరమ్ తేజ్.సాయి దుర్గ తేజ్ మంగళవారం నంద్యాల జిల్లాలోని అహోబిల నరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఎగువ, దిగువ అహోబిలంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. స్వామి వారిని దర్శించుకున్నప్పుడు అహో అనే విధంగా ఆశ్చర్యానికి గురయ్యానన్నారు. అందరి హీరోల అభిమానులు దయచేసి హెల్మెట్ పెట్టుకునే బైక్ డ్రైవ్ చేయాలని, హెల్మెట్ ధరించడం వల్లనే బ్రతికి బయటపడి ఇవాళ మీ ముందు ఉన్నానని అన్నారు. తన పెద్ద మేనమామ చిరంజీవితో కలిసి నటించడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నానని తేజ్ అన్నారు. ఇప్పుడు 'సంబరాల ఏటిగట్టు' సినిమా షూటింగ్ జరుగుతుందనే తెలిపారు. ఈ సందర్భంగా 'పవన్ కల్యాణ్ బాటలో రాజకీయాల్లోకి వచ్చే అవకాశం ఉందా?' అని ప్రశ్నించగా.. "నేను ఈ క్షణంలో బ్రతికే మనిషిని. రేపు పొద్దున్న ఏం జరుగుతుందనేది నాకు అవసరం లేదు. ఇప్పుడు నేను భోజనం చేశామా లేదా అనేదే ఆలోచిస్తాను. రేపు ఎల్లుండి ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు. చూద్దాం.. ప్రస్తుతానికైతే ఈ పూటకి భోంచేశానా లేదా.. నలుగురి సాయం చేయాలని మాత్రమే ఆలోచిస్తాను. రాజకీయం అనేది చాలా పెద్దది. చాలా నేర్చుకోవాలి. అంత ఈజీ కాదు. నాకేదో సినిమాల్లో ఫాలోయింగ్ ఉందని పాలిటిక్స్ లోకి రావడం కరెక్ట్ కాదు. చాలా చదువుకోవాలి. జనాల సమస్యలేంటో తెలుసుకోవాలి. చాలా ఉంది. దయచేసి నన్ను సినిమాల నుంచి దూరం చేయకండి. హ్యాపీగా మిమ్మల్ని ఎంటర్టైన్ చేయడానికే నేనున్నాను. నా పని చేసుకుంటాను" అని సాయి తేజ్ చెప్పారు.

# మిడిల్ ఫింగర్ చూపిస్తూ పోస్ట్



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటించిన 'లైలా' సినిమా రిలీజ్ కు రెడీ అయింది. రామ్ నారాయణ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అయితే వాలెంటైన్స్ డేకి థియేటర్లలో సందడి చేస్తుందన్న ఈ సినిమా ఓ వివాదంలో చిక్కుకుంది. సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ లో పృథ్వీ చేసిన కామెంట్స్ ఓ వర్గం వారికి బాధ కలిగించడంతో.. ఈ చిత్రాన్ని బాయ్ కాట్ చేయాలంటూ సోషల్ మీడియాలో ట్రెండ్ మొదలుపెట్టారు. దీనిపై విశ్వక్ తాజాగా స్పందించారు.

టాలీవుడ్ హీరో విశ్వక్ సేన్ నటించిన 'లైలా' సినిమా చుట్టూ వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ప్రీరిలీజ్ ఈవెంట్ లో 30 ఇయర్స్ పృథ్వీరాజ్ చేసిన పొలిటికల్ కామెంట్స్ కారణంగా ఈ చిత్రం కాంట్రవర్సీలో చిక్కుకుంది. 150 మేకల్లో చివరకు 11 మాత్రమే మిగిలాయంటూ నటుడు చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారం రేపాయి. ఈ చిత్రాన్ని బాయ్‌కాట్ చేయాలంటూ సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు. దీనిపై విశ్వక్ ఇప్పటికే క్షమాపణలు చెప్పారు. అయినా సరే బాయ్‌కాట్ పోస్టులను బ్రేక్ పడలేదు. ఇలాంటి టైం లో విశ్వక్ పెట్టిన ఓ పోస్ట్ హాట్ టాపిక్‌గా మారింది.

'ఐ డోంట్ గివ్ అంటూ విశ్వక్ సేన్ తన ఇన్స్టాగ్రామ్ లో ఓ ఫోటో షేర్ చేసారు. అయితే ఇందులో రెడ్ కలర్ షూట్ లో మిడిల్ ఫింగర్ చూపిస్తూ కనిపించడం చర్చనీయాంశంగా మారింది. విశ్వక్ ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పడాలని కోరుకోవడం లేదంటూ నెటిజన్లు ట్రోల్ చేసారు. ఏదొక విధంగా తన సినిమాకి ప్రచారం లభిస్తోందని అనుకుంటున్నదేమో అని విమర్శలు చేసారు. ఈ నేపథ్యంలో విశ్వక్ ట్విట్టర్ వేదికగా తన ఫోటోపై వివరణ ఇచ్చారు. బాయ్ కాట్ ట్రెండ్ ని బాయ్ కాట్ చేయాలని పేర్కొన్నారు. "నా సినిమాకి సంబంధించిన ప్రతి పోస్టర్, నా సినిమాకి సంబంధించింది మాత్రమే. ఇది నెల క్రితం విడుదలైన సోను మోడల్ ఫస్ట్ లుక్ పోస్టర్. ఇప్పుడు రెడ్ సూట్ లో ఉన్న ఫోటో కూడా అప్పటిదే. ప్రేమను పంచండి.. శాంతిని కోరుకోండి. నా సినిమా గురించి నేను వేసే ప్రతి పోస్టర్ లేదా పోస్ట్ ముందు నేను రెండుసార్లు ఆలోచించలేను. అతను సోనుమోడల్, ఫిబ్రవరి 14న అతన్ని థియేటర్లలో కలవండి" అని విశ్వక్ సేన్ రాసుకొచ్చారు. అతిగా ఆలోచించడం మానేసి, ప్రశాంతంగా ఉండటం ప్రారంభించండి. మళ్ళీ చెబుతున్నా.. నేను నటుడిని మాత్రమే, నన్ను నా సినిమాని రాజకీయాల్లోకి లాగకండి" అంటూ 'బాయ్‌కాట్ లైలా' ట్రెండ్ పై పరోక్షంగా మాట్లాడారు. రామ్ నారాయణ్ దర్శకత్వం వహించిన 'లైలా' మూవీలో ఆకాంక్ష శర్మ హీరోయిన్ గా నటించింది. షైన్ స్క్రీన్స్ బ్యానర్ లో సాహు ఈ చిత్రాన్ని నిర్మించారు. విశ్వక్ సేన్ సారీ చెప్పినా.. ప్రతీసారి తగ్గనని చెప్పినా.. సోషల్ మీడియాలో ఈ సినిమాకు వ్యతిరేకంగా పోస్ట్‌లు మాత్రం ఆగడం లేదు. ప్రస్తుతం ట్విట్టర్ ఎక్స్ లో ఈ హ్యాష్‌ట్యాగ్ మీద లక్షల్లో పోస్టులు కనిపిస్తున్నాయి. మరి దీన్ని తట్టుకొని ఈ సినిమా ఎలాంటి విజయాన్ని సాధిస్తుందో చూడాలి.

# ఈసారైనా ఆ కోరిక తీరేనా?



టాలీవుడ్ హీరోలు పాన్ ఇండియా మార్కెట్ పై ఎక్కువ దృష్టి పెడుతున్నారు. తాము నటించే సినిమాలను పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల చేస్తున్నారు. రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ సైతం పాన్ ఇండియా గుర్తింపు దక్కించుకోవడం కోసం ట్రై చేస్తున్నారు. కానీ ఆయన ప్రయత్నాలు విఫలం అయ్యాయి. ముందుగా 'డియర్ కామ్రేడ్' మూవీని ఇతర భాషల్లో రిలీజ్ చేశారు కానీ.. వర్కౌట్ కాలేదు. చివరగా 'లైగర్' సినిమాతో పాన్ ఇండియాకి వెళ్లి డిజాస్టర్ చవిచూశారు. గౌతమ్ తిన్ననూరి సినిమాతో ఈసారి బ్లాక్ బస్టర్ హిట్టు కొట్టాలని ఫిక్స్ అయ్యారు.

టాలీవుడ్ స్టార్ హీరోల్లో ఒకరు ఇద్దరు మినహా దాదాపు అందరూ పాన్ ఇండియా సినిమాలు చేశారు. హిందీతో పాటు తమిళ్, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఆకట్టుకున్న తెలుగు హీరోలు ఉన్నారు. కొందరు హీరోలు మాత్రం పాన్ ఇండియా సక్సెస్ కోసం వెయిట్ చేస్తున్నారు. అందులో విజయ్ దేవరకొండ కూడా ఉన్నారు. పూరి జగన్నాథ్ దర్శకత్వంలో నటించిన 'లైగర్' చిత్రంపై విజయ్ చాలా ఆశలు పెట్టుకున్నారు. తెలుగులో కంటే హిందీలో ఎక్కువగా ఈ సినిమాను ప్రమోట్ చేశారు. అనన్య పాండే హీరోయిన్‌గా నటించడంతో పాటు కరణ్ జోహార్ ఒక నిర్మాతగా వ్యవహరించడం, పలువురు బాలీవుడ్ స్టార్స్ నటించడంతో హిందీ ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. కానీ సినిమా డిజాస్టర్‌గా నిలిచింది. ఆ తర్వాత వచ్చిన 'ఖుషీ' కూడా ఫ్లాప్ అయింది.

'లైగర్' తీవ్ర నిరాశ పరచినా విజయ్ దేవరకొండకి బాలీవుడ్ లో మంచి గుర్తింపే దక్కింది. బీటౌన్ జనాలు అతని గురించి మాట్లాడుకుంటూనే ఉన్నారు. 'ది ఫ్యామిలీ స్టార్' సినిమాలను తెలుగులోనే విడుదల చేసిన విజయ్.. ప్రస్తుతం చేస్తున్న గౌతమ్ తిన్ననూరి సినిమాను మాత్రం పాన్ ఇండియా రేంజ్‌లో రిలీజ్ చేయబోతున్నారు. ఈ చిత్రానికి 'సామ్రాజ్యం' అనే టైటిల్ ఖరారు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. తెలుగుతో పాటు హిందీ, తమిళ్‌లో ఈ సినిమాను భారీ ఎత్తున విడుదల చేయడం కోసం ప్లాన్ చేస్తున్నారు. నేడు సినిమా టీజర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు.

# చనిపోయేవరకూ మర్చిపోను..



బ్రహ్మానందం తన కుమారుడు రాజా గౌతమ్‌తో కలిసి నటించిన బ్రహ్మ ఆనందం చిత్రం ఫిబ్రవరి 14న రిలీజ్ కానుంది. నిన్న ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఈవెంట్‌కి మెగాస్టార్ చిరంజీవి గెస్టుగా వచ్చారు. ఈ సందర్భంగా చిరంజీవి గురించి నటుడు రఘుబాబు మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తన కెరీర్ బూస్ట్ అవ్వడానికి చిరంజీవి అప్పట్లో చెప్పిన ఒక్క మాటే కారణం అంటూ రఘుబాబు అన్నారు.

టాలీవుడ్‌లో ప్రస్తుతం ఉన్న ఎంతోమంది నటీనటులకి మెగాస్టార్ చిరంజీవి రోల్‌మోడల్. ఎలాంటి సపోర్ట్ లేకుండా, ఫ్యామిలీ బ్యాక్ గ్రౌండ్ లేకుండా సినీ ఇండస్ట్రీకి రావాలనుకునే వారికి చిరంజీవి అలుపెరగని ఓ స్ఫూర్తి. అందుకో ప్రత్యక్షంగా పరోక్షంగా చిరంజీవి వల్ల ఎంతోమందిని ఇండస్ట్రీకి వచ్చారు. ఇక బ్రహ్మానందం లాంటి హాస్య బ్రహ్మను మనకి దొరకడంలో కూడా చిరంజీవి పాత్రే ఎక్కువ. అలాంటి బ్రహ్మానందం తన కుమారుడితో కలిసి నటించిన 'బ్రహ్మ ఆనందం' చిత్రాన్ని సపోర్ట్ చేసేందుకు చిరంజీవి ముందుకొచ్చారు. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి చిరు గెస్టుగా వచ్చారు.

ఈ సందర్భంగా చిరంజీవి గురించి బ్రహ్మ ఆనందం టీమ్ ఎంతో గొప్పగా మాట్లాడింది. అయితే నటుడు రఘుబాబు చిరంజీవి గురించి చెప్పిన నాలుగు మాటలు మాత్రం బాగా వైరల్ అవుతున్నాయి. తాను ఇన్ని సినిమాలు చేయడానికి చిరంజీవి ఇచ్చిన బూస్ట్ ఓ కారణమంటూ రఘుబాబు అన్నారు.

మెగాస్టార్ ఒక్కరే మాట్లాడారు

"నేను బన్నీ అనే సినిమా చేశాను. చాలా మంచి హిట్ అయింది ఆ చిత్రం. ఆ సినిమా 100 రోజుల ఫంక్షన్‌లో చాలా మంది స్టేజ్ మీదకి వెళ్లి చాలా చాలా మాట్లాడారు. అందరి గురించి మాట్లాడారు. నా ఒక్కడి గురించి తప్ప.. ఏదో మాములుగా మాట్లాడారు.. వీవీ వినాయక్ గారు కూడా అన్నారు.. ఏంటయ్యా నీ గురించి ఎవరూ మాట్లాడట్లేదు. నీకు మంచి పేరు వచ్చిందిగా ఈ సినిమాలో అని.

అయితే చివరిలో మెగాస్టార్ వచ్చి మైక్ తీసుకొని లైవ్‌లో హే రఘు ఇటురా అని దగ్గరికి పిలిచి భుజం మీద చేయి వేసి చాలా బాగా చేశావయ్యా సినిమాలో అన్నారు.మా సురేఖ నేను మొన్న అనుకున్నాం.. ఇంకోసారి సినిమా చూడాలనుకుంటే నీ కోసం చూడాలనుకున్నాం మళ్లీ అని చిరు చెప్పారు. అది లైవ్‌లో వెళ్లింది. అప్పుడు రఘుబాబుకి అంటే నాకు వచ్చిన పుష్‌కి 400 సినిమాలు పూర్తి చేశాను నేను. ఇప్పటికీ ఆ ఆశీర్వాదం నేను మర్చిపోను. నేను చనిపోయేవరకూ మర్చిపోను. అంత గొప్ప బ్లెస్సింగ్ నాకు." అంటూ రఘుబాబు అన్నారు.

ఈ వీడియోని చిరు ఫ్యాన్స్ సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. రఘుబాబుతో పాటు ఎంతోమంది నటీనటులకి చిరు ఎంతో సాయం చేశారని.. ఇప్పటికీ యంగ్ హీరోలకి సపోర్ట్ ఇస్తున్నారంటూ గుర్తుచేస్తున్నారు. ఇటీవల విశ్వక్ సేన్ నటించిన లైలా సినిమా ఈవెంట్‌కి కూడా చిరంజీవి గెస్టుగా వెళ్లారు. ఆ సినిమా సూపర్ హిట్ కావాలని కోరుకున్నారు.

# త్రిష ట్విట్టర్ ఖాతా హ్యాక్..



సౌత్ స్టార్ హీరోయిన్ త్రిష కృష్ణన్ కు సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. ఇంస్టాగ్రామ్, ట్విట్టర్ ఎక్స్, ఫేస్ బుక్ వంటి ప్లాట్ ఫామ్స్ లో ఆమెను ఫాలో అయ్యేవారి సంఖ్య మిలియన్లలో ఉంటుంది. త్రిష సైతం రెగ్యులర్ గా పోస్టులు పెడుతూ అభిమానులతో టచ్ లో ఉంటుంది. తన ఫోటో షూట్ కు సంబంధించిన విషయాలతో పాటుగా తన సినిమా సంగతులను పంచుకుంటూ ఉంటుంది. ఇటీవల కాలంలో ఎక్కువగా 'విదాముయార్చి' 'ఐడెంటిటీ' సినిమాల గురించే ఎక్కువగా పోస్టులు పెడుతూ వస్తోంది. అయితే లేటెస్టుగా ఆమె ఎక్స్ ఖాతా నుంచి వచ్చిన ఓ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది.

త్రిష తన సొంత క్రిప్టోకరెన్సీని ప్రారంభిస్తున్నట్లు ప్రకటిస్తూ ఆమె ట్విట్టర్ అకౌంట్ నుంచి ఓ పోస్ట్ షేర్ చేయబడింది. "నా కొత్త క్రిప్టోకరెన్సీ ఇప్పుడు లైవ్ లోకి వచ్చింది" అని క్యాప్షన్ పెట్టబడింది. దీనికి త్రిష తన పెట్ డాగ్ తో కలిసి ఉన్న ఫోటో జోడించబడింది. అయితే త్రిష నుంచి ఇలాంటి ట్వీట్ రావడంతో అభిమానులందరూ షాక్ అయ్యారు. ఆమె ఎక్స్ ఖాతాను ఎవరైనా హ్యాక్ చేశారేమో అనే సందేహాలు వ్యక్తం చేసారు. అందరూ అనుకున్నట్లుగానే క్రిప్టోకరెన్సీ స్కామర్లు ఆమె ఎక్స్ హ్యాండిల్‌ను హ్యాక్ చేశారు. కాకపోతే అప్పటికే ఆ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది.

ఈ విషయం త్రిష వరకూ చేరడంతో, ఇన్స్టాగ్రామ్ వేదికగా తన ఫాలోవర్స్ ను అప్రమత్తం చేసింది. "నా ట్విట్టర్ హ్యాక్ అయింది గైస్. సరిదిద్దే వరకు నా నుండి పోస్టులు ఏవీ రావు.. థ్యాంక్స్" అని త్రిష తన ఇన్స్టా స్టోరీలో పోస్ట్ పెట్టింది. త్రిష ఈ పోస్ట్ పెట్టిన కొంతసేపటికే, క్రిప్టోకరెన్సీ స్కామర్లు ఎక్స్ లో పెట్టిన పోస్టులు డిలీట్ చేయబడ్డాయి. త్రిషకు ట్విట్టర్ లో 6 మిలియన్స్ ఫాలోవర్స్ ఉన్నారు. ఆమె పెట్టే పోస్టులు క్షణాల్లో వైరల్ అవుతుంటాయి. హ్యాకర్స్ ఆమె అకౌంట్ ను హ్యాక్ చేయడం ఇదీమీ మొదటిసారి కాదు. గతంలోనూ ఓసారి త్రిష సోషల్ మీడియా ఖాతా హ్యాక్ చేయబడింది. ఇక సినీ కెరీర్ విషయానికొస్తే.. త్రిష కొన్నేళ్లపాటు టాలీవుడ్ లో టాప్ హీరోయిన్ గా రాణించింది. అయితే క్రేజ్ తగ్గిపోవడంతో తెలుగులో ఆఫర్స్ తగ్గిపోయాయి. దీంతో తమిళం మీద ఎక్కువగా దృష్టి పెట్టింది. డబ్బింగ్ చిత్రాలతో తెలుగు ఆడియన్స్ ను పలకరిస్తూ వచ్చింది. దాదాపు తొమ్మిదేళ్ల తర్వాత మళ్ళీ తెలుగులోకి రీఎంట్రీ ఇస్తోంది త్రిష. మెగాస్టార్ చిరంజీవి సరసన 'విశ్వంభర' చిత్రంలో నటిస్తోంది. 'స్టాలిన్' తర్వాత వీరిద్దరూ కలిసి నటిస్తున్న చిత్రమిది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,